ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

పీచుమిఠాయిలో కేన్సర్ కారక రసాయనాలు 5లో

బాణా సంచా ఫ్యాక్టరీలో పేలుడు: 9మంది మృతి

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Kadapa, Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

18-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 18 పేజీలు: 12 వెల: 8.00

## పెరిగాం..ఇంకా ఎదుగుతాం

### 12 రాష్ట్రాలలో బిజెపికి అధికారం
### ఎన్డీయే నేతృత్వంలో 17 రాష్ట్రాలు
### బిజెపి జాతీయ సమావేశాల్లో అధ్యక్షుడు జెపి నడ్డా



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17:** ప్రధాని నరేంద్రమోడీ పాలనపగ్గాలుచేపట్టినప్పటి నుంచి భారతీయ జనతాపార్టీ శరవేగంగా విస్తరించిందని, గడచిన దశాబ్దకాలంలో మోడీ నాయకత్వంలోనే దేశం శరవేగంగా అభివృద్ధిలోకి వచ్చిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న బిజెపి ఎన్నికల సన్నాహక సమావేశానికి నడ్డా అధ్యక్షత వహించి ప్రసంగించారు. సంస్థాగతంగా కూడా అనేక మార్పులు సంస్కరణలు తీసుకురాగలిగామన్నారు. మోడీప్రభుత్వం ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తుందని,మూడోసారి వరుసగా గెలిచి తీరుతుందన్న ధీమా వ్యక్తంచేసారు. 11,500 మంది పార్టీ ప్రతినిధులు హాజరయిన ఈ సమావేశంలో నడ్డా మాట్లాడుతూ ఈసారి ఎన్డీయేకు 400 స్థానాలు ఖాయం అని పేర్కొన్నారు. పార్టీపరంగానే 370 స్థానాలు అధిగమిస్తామని, ఎన్డీయేకు 400 స్థానాలు రావడం ఖాయమని అన్నారు. ఈ లక్ష్యసాధనకోసం కార్యకర్తలు సైనికుల్లా శ్రమించాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, అయోధ్యలో రామ్‌మందిర నిర్మాణం వంటి చరిత్రాత్మక ప్రాజెక్టులు మోడీ హయాంలోనే జరిగాయన్న నడ్డా ప్రసంగానికి సభికులనుంచి భారీ స్పందన లభించింది.

2014కు ముందు బిజెపి కేవలం ఐదు రాష్ట్రాల్లో మాత్రమే పాలనలో ఉందని, మోడీ అధికారంలోకి వచ్చాక ఇపుడు 12 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే మొత్తం 17 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని గుర్తుచేసారు. ఉత్తరప్రదేశ్‌లో రెండోసారి పాలన చేపట్టిందని, 2022 ఎన్నికల్లో భారీఎత్తున స్థానాలు దక్కించుకుందని, అలాగే ఉత్తరాఖండ్, ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కూడా బిజెపి సొంతంగా అధికారంలోకి వచ్చిందన్నారు. ఇకపశ్చిమబెంగాల్‌లో బిజెపికి పదిశాతం ఓట్లుపెరిగాయని, మూడుసీట్లు సాధించి 38.5శాతంఓట్లు సాధించిందని, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 77స్థానాలుసాధించిందని 38.5శాతంఓట్లు వచ్చాయని గుర్తుచేసారు. వచ్చే ఎన్నికల్లో పార్టీఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని, అనేక ఈశాన్య రాష్ట్రాల్లో కూడా బిజెపి అధికారం చేపట్టిందన్నారు అస్సోంలో మొట్టమొద టిసారి బిజెపి అధికారంలోకి వస్తే, ఇక తెలంగాణలో తన స్థానాలను రెట్టింపు చేసుకోగలిగిందన్నారు.ఇపుడు బిజెపి గుర్తు కమలం ప్రతిచోటా కనిపిస్తోందని, బిజెపి జాతీయ పార్టీ అనిగుర్తుచేసారు. దక్షిణాదిలో పార్టీ ఉనికి నామమాత్రమేనన్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. దక్షిణాదిలో 29 లోక్‌సభ స్థానాలు, ఎనిమిది మంది రాజ్యసభ సభ్యులను గెలిపించుకున్నామని ఆయన గుర్తుచేసారు. సమావేశంలోప్రధానిమోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, ఇతర కేంద్రమంత్రులు అందరూ పాల్గొన్నారు.

# ఆక్వా అభివృద్ధికి చర్యలు

### 70 ఆక్వాహబ్‌లు, 14వేల స్టోర్స్ ఏర్పాటు
### 61వేల ఆక్వారైతులకు విద్యుత్ రాయితీ
### లక్షమందికి ఉపాధి అవకాశాలు: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆక్వారంగ అభివృద్ధికి అత్యధికం నిధులు వ్యయం చేస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆక్వా రంగాన్ని తమ ప్రభుత్వకాలంలో పూర్తి స్థాయిలో సంక్షోభం నుంచి బయటకు తీసుకుని వచ్చామన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానం ఉందన్నారు. మత్స్య,పశుసంవర్ధక శాఖాధికారులతో సీఎం జగన్ పలు అంశాలపై చర్చించారు. సీఎంవో కార్యాలయాల వివరాలను అనుసరించి ఈ రంగంలో అమలు చేస్తున్న పలు అంశాలకు సంబంధించి కీలకాదేశాలు జారీ చేసారు. ఆక్వారంగాభివృద్ధికి మనం తీసుకున్న చర్యలపట్ల దేశమంతా ఆసక్తిగా చూస్తోం దన్నారు. ఆక్వారంగంలో మనం రైతులతో పాటుగా మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఆక్వా సాగులో సీడ్, ఫీడ్ అత్యంత ప్రాధాన్యత అంశాలన్నారు.ఈ విషయంలో ఎక్కడా కల్తీ లేకుండా ఉండాలి. ఆక్వా రంగానికి సంబంధించి క్వాలిటీ చెకింగ్స్ ఎలా చేయించుకోవాలన్న దానిపై అందరికీ సమా చారం తెలియాలి.ఆక్వా ఉత్పత్తుల మార్కెటింగ్ విష యంలోనే మనం వెనుకంజ వేయడంలేదన్నారు. మత్స్య కారుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటున్నామన్నారు. వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం. 20వేల ఫిషింగ్ బోట్ల కు డీజిల్ సబ్సిడీ కింద రూ.128 కోట్లు. 61 వేల మంది ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీ రాయితీ ఇచ్చామన్నారు. రూ. 3186కోట్లు.2.12లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్. రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆక్వా హబ్ ఆఫ్ ఇండియా ఉందన్నారు. ప్రభుత్వం రూ.20వేల కోట్ల వ్యయంతో నాలుగు పర్యావరణహిత ఓడరేవులను, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట,కాకినాడలో నిర్మించడం జరిగిందన్నారు.వీటి ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి 110 ఎంటీపీఏ అదనపు సామర్థ్యం సృష్టించడం ద్వారా 75వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తమ ప్రభుత్వం రూ.3800 కోట్లు వ్యయంతో 10 ఫిషింగ్ హార్బర్‌లను జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్టణం, ఉప్పాడ, బుడగట్లపాలెం, కొత్తపట్నం,ఓడరేవు. బియ్యపుతిప్ప,మచిలీపట్టణంలో నిర్మిస్తోందన్నారు.వీటి ద్వారా రూ.9వేల కోట్లు స్థూల విలువ రూ.4.50లక్షల టన్నుల చేపలు,రొయ్యల వేట ద్వారా లక్షమందికి ఉపాధి అవకాశాలు కల్పించడ్డాయి. ఆక్వారంగంలో మనం అనేక రాయితీలు ఇస్తున్నామన్నారు. తద్వారా రైతులకు అదనపు ఆదాయాలు లభించాలన్నారు. ఆక్వారంగానికి సాయం చేస్తుందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వాల్యాబ్స్‌మీద బాగా ప్రచారం చేయాలి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి, ఆక్వారం గంలో గణనీయంగా ప్రాసెసింగ్ యూనిట్లును మనం అభివృద్ధి చేస్తున్నామన్నారు.స్థానికంగా మార్కెట్ అవకాశాలు ఎక్కువగా కల్పించేందుకు కృషి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 10 ఫిషింగ్ హార్బర్లు, 5 ఫిష్ ల్యాండ్ సెంటర్లలో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఫిషింగ్ హార్బర్లు, 1 ఫిష్ ల్యాండ్ సెంటర్‌లో పనులు ప్రారంభమయ్యాయన్న అధికారులు మిగిలిన చోట్ల కూడా పనులు ప్రారంభించాలని సిఎం ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ >>2



## ఎన్నికలకు సిద్ధంకండి

### ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ,లోక్‌సభలకు రాబోయే ఎన్నికలకు క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికార యంత్రాంగం సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది జాబితా తయారు చేయాలని ,ప్రతి జిల్లాలో సిబ్బంది సంఖ్య ప్రాథమిక అంచనా కంటే20శాతం అదనంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఎన్నికల సన్నద్ధతపై ఆయన రాష్ట్రంలోని జిల్లాకలెక్టర్లు,ఇతర ఎన్నికల యంత్రాంగానికి పలుమార్గద ర్శకాలుజారీచేసారు. ఎన్నికల సిబ్బంది >>2



నింగికి దూసుకుపోతున్న జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్

## జిఎస్ఎల్‌వి ఎఫ్ 14 ప్రయోగం సక్సెస్

### అంతరిక్షంలోకి దూసుకుపోయిన రాకెట్
### కక్ష్యలోకి ప్రవేశించిన ఇన్‌శాట్ 3డిఎస్
### వాతావరణ పరిశోధనకుగాను శాస్త్రవేత్తల చేతికి మరో అస్త్రం
### ఈ విజయంతో మరెన్నో ప్రతిష్టాత్మక రాకెట్లు: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులు రెడ్డి / శ్రీహరికోట**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలకు కొరకరాని కొయ్యగా మారిన జిఎస్ఎల్‌వి సిరీస్ రాకెట్లు వరుసగా విజయాలు సాధించి పెడుతున్నాయి. ఒకప్పుడు నాటీబాయ్‌గా శాస్త్రవేత్తల పరిశోధనలకు అడ్డంకిగామారిన ఈతరహా రాకెట్లు ప్రస్తుతంస్మార్టీబాయ్‌గా మారిపోయాయి. >>2



ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

## 'ఫైబర్‌నెట్'లో చంద్రబాబు ఎ-1

**విజయవాడ.ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబుపై ఏపీ ఫైబర్‌నెట్ కేసులో ప్రధాన నిందితుడుగా పేర్కొంటూ ఏసీబీ కోర్టులో సీఐడీ చార్జిషీటు దాఖలు చేసింది.ఈ చార్జిషీట్‌లో చంద్రబాబును ఏ1గా చంద్రబాబును,వేమూరి హరికృష్ణను ఏ2గా, కోగంటి సాంబశివరావును ఏ3గా పేర్కొంది.మొత్తం 2వూల కోట్లు మేరకకు ఫైబర్‌నెట్ కేసులో మొదటి దశలో రూ.333 కోట్లు విలువైన పనుల్లో అక్రమాలను గుర్తించినట్లు సీఐడీ బృందం వెల్లడించింది.నిబంధనలకు విరుద్ధంగా వేమూరి హరికృష్ణకు చెందిన టెరా స్టాఫ్ కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని ఆరోపించింది.

కేంద్ర ప్రభుత్వనిధులతో చేపట్టి నటు వంటి ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్‌లో అప్పటి అధి కారపార్టీ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. టెండర్లు కేటాయింపు నుంచి ప్రాజెక్ట్ పూర్తయే వరకు అనేక అవతవకలు జరిగినట్లు సీఐడీ ఛార్జిషీట్‌లో పెర్కొంది. ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం ఏర్పడినట్లు గుర్తించింది. నాణ్యతలేని మెటీరియల్‌ను వినియోగించినట్లుగా తేల్చింది. అంతేకాదు షరతులను ఉల్లంఘిం చినట్లుగా సీఐడీ చార్జిషీట్‌లో స్పష్టం చేసింది.

## వైఎస్సార్సీ ఏడో జాబితా

### అసెంబ్లీ ఇన్‌చార్జీల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో ఆల్ అసెంబ్లీ,పార్లమెంటు సీట్లు దక్కించుకుంటామనే దీమాతో ఉన్న వైకాంగ్రెస్ పార్టీ.ఆయా నియోజవర్గాల్లో సమర్ధులైన అభ్యర్ధులను ఇన్‌చార్జీలుగా నియమిస్తోంది. ఇప్పటికి 61కిపైగా ఎంఎల్‌ఏ,ఎంపీల అభ్యర్ధుల స్థానే కొత్త సమన్వయకర్తలను నియమిస్తూ ఆరు జాబితాలను విడుదల చేసింది. తాజాగా 7వ జాబితాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలను ఇంచార్జిలుగా నియమించారు. >>2

# ఇక సిఎం ఇంటిదారి పట్టాల్సిందే

### అవినీతి కేసులో జైలుకెళ్లివచ్చినా జగన్ మారలేదు..
### చిల్లర రాజకీయాలు చేయొద్దు
### పర్చూరు 'రా..కదలిరా'లో చంద్రబాబు





శనివారం 'రా కదలిరా' సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, సభకు హాజరైన అశేష జనవాహిని

**గుంటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక జగన్ ధనవంతుడైతే, ప్రజలు మరింత పేద వాళ్ల య్యారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి లేక ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని తెలిపారు. టిడిపి పాలనలో ప్రజల తలసరి ఆదాయం పరుగులు పెడితే నేడు పతనావస్థకు చేరిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తంచేశారు. 'రా..కదలిరా' కార్యక్రమంలో భాగంగా శనివారం పర్చూరులో బహిరంగ సభలో మాటాడారు. వచ్చే ఎన్నికల్లో విజయం మనదే అని అన్నారు. పర్చూరు పౌరుషం చూడు జగన్ అంటూ. మీ పార్టీ భూస్థాపితం అవ్వటం ఖాయమన్నారు. ఎక్కడికక్కడ తెరలు కట్టుకుని తిరగటం కాదని, ధైర్యముంటే పర్చూరు సభను చూడు అని అన్నారు. పర్చూరు సభకు చూస్తేమీకు నిద్రపట్టదన్నారు. మీ దౌర్జన్యాలు, అధికార దుర్వినియోగం ఏమీ మిమ్మల్ని కాపాడలేవన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై తిరుగుబాటు కన్పిస్తోందన్నారు. పోలీసులు జాగ్రతగా ఉండాలని, దిగిపోయే ప్రభుత్వాన్నిమోస్తే మీరు మునిగిపోతారన్నారు. చట్టాన్ని గౌరవించి ప్రజల మన్ననలు పొందేలా పనిచేయండి అని విజ్ఞప్తి చేశారు. సభకు భూమి ఇచ్చాడని రైతుకు నోటీసు ఇప్పించారని, వైకాపా పతనానికి కౌంట్ డౌన్‌స్టార్ట్ అయ్యిందన్నారు. 52 రోజుల్లో తెలుగుదేశం-జనసేన సునామీ రాబోతోందన్నారు. అడ్డుకునేందుకు ఎవరైనా వస్తే తొక్కుకుంటూ పోతామన్నారు.

**అవినీతి కేసులో జైలుకెళ్లొచ్చినా జగన్‌లో మార్పు లేదు:** నాడు తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని రూ.43వేల కోట్లు దోచేశారని, అక్రమాస్తుల కేసులో 16నెలలు జైల్లోఉండి వచ్చినా జగన్‌లో >>2

# గుంటూరు గోడు వినబడదా?

### డయేరియా ప్రబలుతుంటే పట్టించుకోని ప్రభుత్వం
### ముగ్గురు మృతిచెందినా మంచినీటి సరఫరా లోపాలను సరిచేయరు
### గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించిన జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



శనివారం గుంటూరు ప్రభుత్వాసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్

**అమరావతి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** గతవారం రోజులుగా గుంటూరు నగరంలో ప్రజలు అతిసార వ్యాధిబారినపడి, సుమారు 200 మందికిపైగా ఆసుపత్రి పాలైతే, వైకాపా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమీ లేవని, ఈ ఒక్కరోజే 15 మంది వరకు బాధితులు వచ్చినట్టు వైద్యులు, సిబ్బంది చెబుతున్నా, ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు సరైన స్పందనలేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ప్రజలు ఆపదలో ఉన్నపుడు రాజకీయాలకు అతీతంగా పాలకవర్గం వేగంగా స్పందించాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు సిటీలో కొద్దిరోజులుగా కలుషిత నీరు తాగటం వల్ల వివిధ ప్రాంతాల్లోని ప్రజలు అతిసార బారినపడి వాంతులు, విరోచ నాలతో వరుసగా గుంటూరు సర్వజన ఆసు పత్రిలో చేరుతున్నారు. విషయం తెలుసుకున్న మనోహర్ శనివారం గుంటూరు సర్వజన ఆసు పత్రికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బాధితులతో, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. అందుతున్న వైద్యం గురించి ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఆరోగ్యం గురించి వాకబుచేశారు.. జాగ్రత్తగా ఉండాలని తగిన సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా ఆసుపత్రి వద్ద మీడియాతో మనోహర్ మాట్లాడారు.. రూ.1400 కోట్ల బడ్జెట్ ఉన్న నగరపాలక సంస్థ నీటి సరఫరా విషయంలో ఎక్కడ లోపాలున్నాయో ఇప్పటివరకు గుర్తించలేదన్నారు. బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నాయని చెప్పారు.. ప్రభుత్వం నుంచి తూతూ మంత్రపు స్పందన తప్ప, సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం జరగకపోవటం విచారకరమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గుంటూరు నగరంలో ఇంటింటి సర్వే చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మిగిలిన వారికి తగిన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి రాకుండా ఇళ్ల వద్దనే చికిత్స తీసుకుంటున్న వారి కోసం ప్రత్యేక వైద్యశిబిరాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. అసలు మంచినీటి సరఫరా విషయంలో ఏం జరిగిందో విచారణ చేపట్టాలన్నారు. కలుషిత నీటి వల్ల అతిసార బారినపడి ముగ్గురు మృతిచెందటం చిన్నవిషయం కాదన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు.

**ఘటనపై విచారణ చేయించాలి:** నగరపాలక సంస్థ అధికారులు యంత్రాంగాన్ని వేగంగా పనిచేయించేలాచూసి, మంచినీటి సరఫరాలని లోపాలను వెంటనే అరికట్టాలని మనోహర్ విజ్ఞప్తి చేశారు. గుంటూరులాంటి పెద్ద నగరంలో సుమారు 15 లక్షలమందికి పైగా ఉండేనగరంలో జరుగు తున్న మంచినీటి సరఫరాలో ఎన్నో లోపాలున్నట్టు ప్రాథమికంగా తేలిందన్నారు.నీటిని కనీసం ఫిల్టరైజేషన్ చేయకుండానే,శుద్ధిచేసి బెడ్ల పరి >>2



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జెడి లక్ష్మీనారాయణ

## విశాఖ నుంచి ఎమ్మెల్యే బరిలోకి

### 'జైభారత్' వివి లక్ష్మీనారాయణ

**ఆత్మకూరు, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడమే జైభారత్ పార్టీ లక్ష్యసాధన అని రాష్ట్ర అధ్యక్షుడు సిబిఐ మాజీ డైరెక్టర్ జేడి వివి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని థేరిసా జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయో ఎన్నికల్లో జైభారత్ >>2

## ఎంపి విజయసాయికి 'సంసద్ మహారత్న' పురస్కారం

### ఉత్తమ పనితీరు కనబర్చిన పార్లమెంటేరియన్‌గా గుర్తింపు




శనివారం న్యూఢిల్లీలో విజయసాయిరెడ్డికి 'సంసద్ మహారత్న' అవార్డును ప్రదానం చేస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై. చిత్రంలో హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా, టీజీ వెంకటేష్ తదితరులు

**అమరావతి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత, రాజ్యసభసభ్యుడు వి.విజయసాయిరెడ్డి సంసద్ మహారత్న (పార్లమెంట్ మహారత్న) అవార్డును అందుకున్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన పార్లమెంటేరియన్లకు ఏటా ఇచ్చే 'సంసద్ రత్న' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో శనివారం జరిగింది. రవాణా,పర్యాటక సాంస్కృతిక పార్లమెంటరీ స్థాయిసంఘం ఛైర్మన్ హోదాలో ప్రతిష్టాత్మకమైన 'సంసద్ మహారత్న' అవార్డును అందుకున్నారు. పార్లమెంటరీ స్థాయిసంఘం మాజీఛైర్మన్ టీజీ వెంకటేష్‌కూడ ఈ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై, హోంశాఖ సహాయమంత్రి అజయ్ కుమార్‌మిశ్రా, జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్ హన్స్ రాజ్ అహీర్, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్ ఈ అవార్డులను అం దజేశారు.17వ లోక్‌సభ కాలంలో టూరిజం, రవాణా,సాంస్కృతికశాఖ పార్లమెంట్ >>2



శనివారం వారణాసిలో భారత్ జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# ప్రయోగం సక్సెస్

>> శనివారం సాయంత్రం మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి నిప్పులు చెరుగుతూ నింగికి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ ఎఫ్14 రాకెట్ సూపర్ సక్సెస్ సాధించింది. ఇప్పటికి ఈ సిరీస్‌లో 16 రాకెట్లు ప్రయోగించబడ్డాయి. రెండువేల కిలోల బరువు కన్నా ఎక్కువగా ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చడానికి జీఎస్ఎల్వీ రాకెట్లను ఇస్రో రూపొందించింది. ముఖ్యంగా ఈ రాకెట్ మూడవ దశలో క్రయోజనిక్ ఇంజన్ అమర్చడం రాకెట్ వేగాన్ని పెంచుకుంటూ పోతుంది. మొదట ఈ క్రయో ఇంజన్‌ను రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ఇస్రో అనంతరం అక్కడి అడ్డంకులను తట్టుకొని స్వయంగా రూపొందించుకోవడం మొదలు పెట్టింది. శనివారం నాటి జీఎస్ఎల్వీ ఎఫ్14 రాకెట్‌లో 10వ సారి పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేశారు. ఇప్పటిదాకా 16 జీఎస్ఎల్వీ రాకెట్లు ప్రయోగించగా, అందులో నాలుగు కక్ష్యను చేరుకోలే కపోయాయి. మరో రెండు పాక్షిక విజయాలు మాత్రమే సాధించాయి. జీఎస్ఎల్వీ ఎఫ్14తో జీఎస్ఎల్వీల విజయాల సంఖ్య పదికి చేరింది.

**షార్‌లో కన్నులపంట**

శ్రీహరికోటలో జీఎస్ఎల్వీ ఎఫ్14 రాకెట్ ప్రయోగం కన్నులపంట అయ్యింది. శనివారం సాయంత్రం సరిగ్గా శాస్త్రవేత్తలు ప్రకటించిన సమయం 5.35గంటలకు షార్‌లోని రెండవ ప్రయోగ వేదిక నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగికెగిసింది. ఆ సమయాన పడమర వైపు సూర్యుడు ఉండటంతో తూర్పు వైపు ఎగిరిన రాకెట్ స్పష్టంగా కనిపించింది. వీక్షకుల గ్యాలరీ నుంచి సుమారు 8వేల మంది పెద్దా చిన్నా తేడా లేకుండా కేరింతలతో రాకెట్ గమనాన్ని స్వాగతించారు. షార్‌కు కొంత దూరంలో ఉన్న అటకానితిప్ప, సూళ్లూరుపేట, తడ వంటి ప్రాంతాలకు కూడా రాకెట్ ప్రయాణం ఈ సారి మిలమిలా మెరుస్తూ కనిపించింది. ఇదిలావుంటే ప్రయోగం జరిగిన అనంతరం సరిగ్గా 18.46 నిమిషాల వ్యవధిలో ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. షార్ మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఈ ప్రయోగాన్ని తిలకిస్తున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ప్రయోగం సక్సెస్ కావడంతో సహజంగానే సహచర శాస్త్రవేత్తలను కౌగిలించుకొని అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన అక్కడి నుంచే మాట్లాడుతూ ఈ రాకెట్ ప్రయోగం గురించి ఎలాంటి ఇబ్బంది లేకుండా జరిగిందన్నారు. శాస్త్రవేత్తలు ఎంతో ఆనందంగా ఉన్నారని, వాతావరణ పరిశోధన కోసం ప్రయోగించిన ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం సేవలు దేశానికి మరింత చేరువకానున్నాయని పేర్కొన్నారు. భూమికి 170 కిలోమీటర్ల తక్కువ దూరం, 36 వేల కిలోమీటర్ల ఎక్కువ దూరంలోని జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహం ప్రవేశించింది. వాతావరణ అంచనాలను తెలుసుకోవడం, ప్రకృతి వైపరీత్యాలను పసిగట్టి వివరించడం మరింత మెరుగ్గా అంచనా వేయడం, భూమి, సముద్రం ఉపరితలాల పర్యవేక్షణ కోసం శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ వారు ఈ ప్రయోగానికి అవసరమైన నిధులను సమకూర్చారు. భారత వాతావరణ విభాగం, విపత్తు నివారణ సంస్థలు ఈ ఉపగ్రహ సేవలను వినియోగించుకోనున్నాయి. ఇదిలావుంటే శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ విజయం తర్వాత శాస్త్రవేత్తలు కోలాహలంగా కనిపించారు. మిషన్ కంట్రోల్ సెంటర్ మొత్తం శాస్త్రవేత్తలతో నిండిపోయింది. వీరిలో మహిళా శాస్త్రవేత్తల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. అనంతరం మీడియా సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు దేశంలోని ఇతర ఇస్రో విభాగాల డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు ఉల్లాసంగా మాట్లాడారు. రాకెట్, శాటిలైట్ నమూనాలను మీడియా ముందు ప్రదర్శించారు.



శనివారం న్యూఢిల్లీలో బిజెపి జాతీయ మండలి సమావేశాలలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

# ఇక సీఎం ఇంటిదారి పట్టాల్సిందే

>> మార్పు రాలేదన్నారు. తిరిగి ముద్దులు పెట్టి, తల నిమిరే సరికి ప్రజలు కరిగిపోయి ఓట్లు వేశారన్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ నిజస్వరూపం బయటపడిందన్నారు. జగన్ ఓ సైకో అని, అవసరం కోసం కాళ్లుపట్టుకుంటారన్నారు. వ్యవస్థలను నాశనం చేశారన్నారు. గ్రానైట్ వ్యాపారులు కప్పం కట్టలేదని, అక్రమ కేసులు బనాయించారన్నారు. మైనింగ్ అధికారులు, పోలీసులతో దాడి చేయించి రౌడీలామాదిరిగా బీభత్సం సృష్టించారన్నారు. కాగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను పార్టీ మారాలని ఒత్తిడి తెచ్చిన మారలేదని, దీంతో రూ.450 కోట్లు ఫైన్ వేశారన్నారు..

**మూడు రాజధానులు పోయి.. ఇపుడు నాలుగో రాజధానా?:** అమరావతిని పూర్తి చేసింటే, రాష్ట్రం ఉన్నత స్థితిలోఉండేదన్నారు. అమరావతి నిర్మాణం పూర్తికాగా 10వేల ఎకరాలుమిగిలేదని, వాటిని విక్రయించుకుంటే ప్రభుత్వానికి రూ.2నుంచి 3 లక్షల కోట్ల ఆదాయం వచ్చేదని చంద్రబాబు తెలిపారు. వాటి ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేసుకునేవాళ్లమన్నారు. ఉన్నచోటే పనులు చేసుకునేవాళ్లు అని అన్నారు. నేడు మట్టి, పావి పనులకు కూడా వేరే ప్రాంతాలకు వెళ్తున్నారే సిగ్గు అన్పించటం లేదా? అని ప్రశ్నించారు. అమరావతే రాజధాని అని అసెంబ్లీ సాక్షిగా చెప్పి తర్వాత మూడురాజధానులు అని డ్రామాలాడారని, ఇపుడేమో నాలుగో రాజధానిగా హైదరాబాద్ ఉండా లంటున్నారని అన్నారు. నేను రెండురాష్ట్రాలకు న్యాయంచేయాలని పోరాటం చేశానన్నారు. సరైనా న్యాయం చేయాలని నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెప్పినా వినకుండా రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేశారన్నారు.

**పడిపోయిన వృద్ధి రేటు:** దేశంలోనే నెంబర్ అభివృద్ధి రాష్ట్రంగా ఏపినిమార్చానని, టిడిపి హయాంలో 14శాతం ఉండే వృద్ధిరేటు ఈ ప్రభుత్వం వచ్చాక 10.93శాతానికి పడిపోయిందన్నారు. ఏడాదికి రూ.30వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి తగ్గిపోయిందన్నారు.

**ఆడబిడ్డలకు చేయూత నిస్తాం:** అప్పులు చేసి రూ.10 జగన్‌రెడ్డి ఇస్తే.. అప్పు చేయకుండా సంపద సృష్టించి రూ.15 ఇస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. సంపదను పెంచుకుంటూ పోయి ఆడబిడ్డలను ఆర్థికంగా పైకి తీసుకొస్తానని చెప్పారు. పిల్లలే సమాజానికి ఆస్తి అని, అందుకే తల్లికి వందనం ద్వారా ఏటా రూ.15వేలు ఇస్తామని,దీపం పథకం కింద ఏటా 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఆర్టీసిలో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తామన్నారు. యువతే నా ఆస్తి అని, నా ఆశ యువతపైనే ఉందన్నారు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలే మా బాధ్యత అని చెప్పారు. యేటా జాబ్ క్యాలెండర్లు ఇస్తామని, మెగా డిఎస్సీలు నిర్వహిస్తామన్నారు. ఉద్యోగం రాకపోతే వచ్చేవరకు నెలకు రూ.3వేల భృతి ఇస్తామన్నారు. టిడిపి-జనసేనతోనే బంగారు భవిష్యత్ యువతకు సాధ్యమన్నారు.

## విశాఖ నుంచి ఎమ్మెల్యే బరిలోకి

>> పార్టీనుంచి విశాఖపట్నంలో ఎంఎల్ఏ అభ్యర్థి బరిలో నిలవడం ఖాయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే తమ ఆశయమని వివరించారు. గత ప్రభుత్వాలలో రాష్ట్రంలో అవినీతి, డ్రగ్స్ మాఫియా, రౌడియిజంతో రాజకీయాలు కొనసాగిండం సరైంది కాదని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజకీయాలకు చమరగీతం పాడాలంటే అవినీతి అంతం చేస్తూ ఉన్నత మేదావులు తమ ఆశయం కోసం ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచాక రాజకీయాలకు ప్రత్యేక దృష్టి సారించబోతున్నామని తెలిపారు. త్వరలోనే జరగబోయో ఎన్నికల్లో ప్రజలు పాలనపై తమ ఓటు హాక్కు ద్వారా బుద్ధి చెబుతారని వినియోగించారు. 90శాతం ఓటు హాక్కు నిజాయితిగా కల్పించుకున్నప్పుడే తమ నేతను ప్రజలు ఎన్నుకున్నావారవుతారని సూచించారు.

# ఎన్నికలకు సిద్ధంకండి

>> నిర్వహణ, ఓటరు జాబితా తయారీ,ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలోన వసతులు ఏర్పాటు,శాంతి భద్రతల నిర్వహణ తదితరంశాలపై చర్చించారు.ఈ నెలాఖరులోగా సమస్యాత్మక ప్రాంతాల నివేదిక అందించాలన్నారు. జిల్లా సరిహద్దుల వద్ద చెక్‌పోస్టుల విషయంలో సమన్వయం చేసుకొని, సాధ్యమైనన్ని ఎక్కువ మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఎస్పీలకు సూచించారు.మద్యం,అనాధికారికంగా నగదు రవాణా తదితరంశాలపై తీవ్ర స్థాయిలో దృష్టిని సారించాలన్నారు.ఎన్నికల పోలింగ్ స్టేషన్లు, ఇతరంశాల్లోను దృష్టి పెట్టాలన్నారు.ఎవ్వరు ఎటువంటి విమర్శలు చేయకుండా ఎన్నికల నిర్వహణా ఏర్పాట్లుపై శ్రద్ధ పెట్టాలన్నారు.ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వచ్చినా వాటిని సీరియస్‌గా తీసుకుని పరిశీలించి,పరిష్కరించాలన్నారు.పోలీసు సిబ్బంది కొరత ఉన్న జిల్లాల్లో అదనపు డీజీ శంఖబ్రతబాగ్చి, అదనపపు ప్రధాన ఎన్నికల అధికారులు పి. కోటేశ్వరరావు,ఎంఎస్ హరేంధిర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా అభివృద్ధికి చర్యలు

>> -జూలై నాటికి నాలుగు హార్బర్లు ప్రారంభిస్తామన్నారు,రైతులకు పంటలకు మంచి ధర రప్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు.రైతులకు ధరల విషయంలో ఎక్కడ నిరాశ జనక పరిస్థితులు ఉన్నా అధికారయంత్రాంగం కచ్చితంగా మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు.ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకునే చర్యలు దూకుడుగా ఉండాలన్నారు. బోర్ల కింద వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించే దిశలో చిరుధాన్యాలు(మిల్లెట్స్) సాగును ప్రోత్సహించాలన్నారు. ఇందు కోసం అవసరమైతే రాయితీలు ఇవ్వాలన్నారు.ఇటువంటి చోట్ల ప్రాససింగ్ ప్లాంట్లు కుడా పెట్టాలన్నారు.తద్వారా రైతులకు అండగా నిలబడతామన్నారు.33 చోట్ల సీడ్ కమ్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.త్వరలో 20యూనిట్లు అందుబాటులోకి వస్తాయని అధికారులు సీఎం జగన్మోహనరెడ్డికి తెలిపారు.మిగిలిన 13యూనిట్లు మరో మూడునెలల కాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు,వచ్చే ఖరీఫ్‌తరుణానికి అనుకున్నట్లు మొత్తం మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నాంమౌలిక సదుపాయాల కల్పనలో విప్లవాత్మకచర్యలు, డ్రైస్టోరేజీ,డ్రైయింగ్ ప్లాట్‌పామ్స్,గిడ్డంగులు,రైతు భరోసా కేంద్రాలు,అనుబంధ సేద్యపు వసతులు, జగనన్న పాలవెల్లువ,పుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు,ఆక్వారంగం ఫిషింగ్ హార్బర్లపైన ఆయన అధికారు లనుంచి ఈ సమావేశంలో ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు లభించే విధంగా కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

# గుంటూరు గోడు వినబడదా?

>> స్థితి అత్యంత దారుణంగా ఉందనే సమాచారం వచ్చిందన్నారు. దీనిపై వెంటనే దృష్టి సారించాలన్నారు. నీటిని శుద్ధి చేసి వ్యవస్థపై దృష్టిసారిస్తే లోపం ఏమిటనేది పూర్తిగా తెలుస్తుందన్నారు. బాధితులకు జనసేనపార్టీ తరపున అండగా నిలుస్తామన్నారు. తగిన ఆహార పదార్థాలు, మందులు, హెల్త్ డ్రింక్స్‌ను పార్టీ తరపున సరఫరా చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే ప్రభుత్వం తరపున కూడా బాధితులకు తగిన ఆర్థికసాయం అందించాలన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరుజిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ ఏడో జాబితా

>> ఏపీ సీఎం జగన్, ఏడవ జాబితాలో పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా ఎడం బాలాజీని,కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కటారి అరవిందా యాదవ్‌లను నియమించింది.ప్రకాశంజిల్లా పర్చూరు నియోజకవర్గ ఇంచార్జిగా ప్రస్తుతం ఆమంచి కృష్ణమోహన్ ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఆయన చీరాలనుంచి అసెంబ్లీకి పోటీకి నింపాలని అధిష్టానం యోచిస్తోంది.ఎడం బాలాజీ గతంలోను పర్చూరు నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఎడం బాలాజీ,తాజాగాగా ఆయన సీఎం జగన్ కలిసి పర్చూరు గురించి చర్చించారు.కందుకూరు నియోజకవర్గానికి అనుకున్నట్లుగదానే అరవింద యాదవ్‌కు అవకాశం ఇచ్చారు.ఈ నియోజకవర్గం ఇంచార్జ్‌గా మహిధర్‌రెడ్డి ఉన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:17/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 374298
2nd Prize Rs.7000/- 92627
3rd Prize Rs.3500/-
19786 25777 26045 27895 34459
49392 85000 86823 93211 99815
4th Prize Rs.200/-
0321 0788 2129 2416 3991 5060 5522
5896 7622 7841
5th Prize Rs.100/-
0536 3651 4253 6322 6429 8519 8615
9355 9810 9821
6th Prize Rs.50/-
0000 2150 3451 4780 6632 7829 8986
0027 2335 3487 4795 6704 8141 9031
0154 2366 3629 4958 6746 8237 9097
0460 2598 3649 5051 6899 8362 9101
0532 2631 3803 5056 6990 8380 9125
0550 2737 3818 5151 7001 8407 9229
0665 2753 3872 5177 7094 8447 9471
0862 2761 3873 5194 7175 8506 9579
0953 2821 3992 5208 7242 8508 9729
1084 2854 4028 5347 7310 8543 9745
1206 2893 4311 5648 7348 8587
1273 3025 4427 5656 7411 8621
1339 3097 4505 5678 7587 8928
1371 3150 4600 6004 7598 8938
1413 3344 4717 6547 7688 8959

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 947382
2nd Prize Rs.7000/- 11897
3rd Prize Rs.3500/-
00618 03712 10029 29317 72023
79896 82393 85702 90038 95650
4th Prize Rs.200/-
0037 2587 2625 2769 3349 4194 4228
4480 8330 8396
5th Prize Rs.100/-
1747 4741 4920 5671 5708 5855 7452
7474 9280 9484
6th Prize Rs.50/-
0088 1507 3452 4535 5833 6831 8526
0149 1522 3563 4661 5857 6896 8689
0438 1615 3651 4785 5987 7037 8885
0650 1780 3732 4856 6001 7171 8915
0661 1986 3823 4869 6026 7251 9056
0799 2059 3861 4928 6031 7266 9404
0802 2394 3912 4972 6061 7281 9544
0879 2491 4015 5149 6089 7468 9570
0985 2562 4025 5241 6124 7690 9920
1061 2577 4027 5302 6173 7799 9967
1131 2585 4089 5474 6294 7846
1166 2609 4146 5572 6438 8233
1229 2740 4169 5700 6524 8293
1303 3057 4295 5721 6545 8312
1366 3211 4462 5771 6820 8328

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:17/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 884423
2nd Prize Rs.7000/- 33184
3rd Prize Rs.3500/-
08974 11314 15627 24188 24779
27605 45316 54010 68949 90898
4th Prize Rs.200/-
1273 1744 3401 4800 5412 7136 7538
7849 9008 9883
5th Prize Rs.100/-
0084 0204 0859 2082 4676 5415 5447
7676 7828 8708
6th Prize Rs.50/-
0175 1834 2827 4358 5533 7874 8848
0518 1876 3066 4469 5600 7921 8976
0896 1881 3191 4540 5643 7960 9170
0914 2004 3472 4550 5774 8033 9184
1015 2057 3543 4554 5938 8373 9225
1125 2086 3561 4637 6135 8404 9351
1221 2231 3586 4701 6165 8434 9562
1288 2259 3690 4790 6277 8470 9663
1362 2386 3709 4904 6650 8620 9846
1469 2445 3937 5121 6764 8652 9988
1489 2489 3976 5192 7097 8721
1552 2514 4075 5230 7102 8740
1587 2537 4125 5326 7314 8743
1788 2569 4210 5417 7424 8816
1797 2792 4256 5426 7459 8818

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 453537
2nd Prize Rs.7000/- 27649
3rd Prize Rs.3500/-
02129 09136 16548 18945 36327
47596 58565 74703 80224 93913
4th Prize Rs.200/-
1496 2532 4145 4171 4643 5026 5431
9181 9510 9553
5th Prize Rs.100/-
0173 3855 3943 4198 4725 5012 6694
7185 8236 8516
6th Prize Rs.50/-
0189 1787 3046 4085 5957 7097 8476
0302 1846 3096 4364 5989 7111 8486
0456 2010 3169 4543 6094 7162 8820
0458 2072 3208 4630 6346 7179 8946
0630 2203 3301 4658 6371 7298 9023
0637 2406 3386 4735 6389 7506 9281
0861 2485 3451 4754 6398 7680 9393
0987 2517 3588 4959 6504 7907 9556
1298 2552 3684 5198 6562 7926 9658
1435 2652 3752 5254 6649 8081 9676
1455 2654 3828 5358 6807 8293
1494 2897 3884 5377 6878 8359
1558 2909 3939 5514 7038 8421
1562 2914 3946 5663 7079 8431
1640 3039 3950 5751 7082 8435

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:17/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 613216
2nd Prize Rs.7000/- 97655
3rd Prize Rs.3500/-
27814 40492 40656 44497 45047
52407 53375 88799 89985 91256
4th Prize Rs.200/-
1072 2124 2448 2819 3042 5428 6498
7752 8263 8808
5th Prize Rs.100/-
1525 2338 2798 3196 5778 6033 8613
8824 9769 9791
6th Prize Rs.50/-
0086 1528 2436 4100 6097 7375 8762
0097 1604 2522 4159 6378 7470 8934
0444 1736 2649 4164 6382 7501 9021
0710 1852 2969 4436 6399 7582 9202
0719 1881 2991 4605 6492 7742 9311
0783 1905 3272 4697 6505 7838 9516
0987 1962 3346 4806 6642 8246 9575
1237 2032 3351 5022 6771 8358 9651
1253 2046 3353 5064 6808 8424 9740
1325 2242 3371 5092 6845 8425 9897
1334 2271 3446 5339 7043 8558
1346 2327 3766 5411 7076 8598
1398 2383 3915 5432 7084 8664
1414 2393 3986 5692 7193 8718
1475 2415 4047 5978 7278 8727

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 574545
2nd Prize Rs.7000/- 70327
3rd Prize Rs.3500/-
12055 14103 14159 27798 31132
51791 52704 53036 74681 93993
4th Prize Rs.200/-
0835 3896 3978 4685 6203 7125 7710
7795 8226 8913
5th Prize Rs.100/-
0343 2195 2243 4186 4419 6318 6715
6739 7093 9507
6th Prize Rs.50/-
0216 1488 2799 4193 5245 7624 8989
0463 1570 2852 4195 5345 7665 9048
0484 1615 2991 4203 5567 7693 9058
0491 1948 3084 4224 5594 7695 9495
0643 2008 3165 4349 5728 7816 9515
0656 2015 3353 4755 5824 7863 9694
0681 2387 3534 4875 5936 8161 9731
0796 2408 3610 4887 6195 8179 9860
0839 2414 3805 4991 6288 8287 9894
0981 2448 3807 5022 6431 8413 9950
1120 2495 3816 5041 6504 8556
1196 2528 3967 5179 6570 8586
1288 2582 3972 5181 6784 8687
1302 2698 4012 5183 6792 8833
1389 2725 4188 5224 7209 8983

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:17/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 236194
2nd Prize Rs.7000/- 62312
3rd Prize Rs.3500/-
04872 05425 19556 30925 46765
52046 54387 71207 93747 98950
4th Prize Rs.200/-
0089 1307 1500 2708 3220 4567 4795
7836 9060 9881
5th Prize Rs.100/-
0361 1203 1401 3975 6778 7228 7706
8486 8743 9467
6th Prize Rs.50/-
0093 1621 3346 5003 6210 7385 8934
0208 1660 3496 5017 6486 7624 8952
0405 1696 3519 5200 6600 7655 8979
0526 1763 3623 5271 6673 7670 9348
0686 1974 3667 5313 6725 7739 9486
0713 2020 3777 5450 6806 7755 9504
0848 2209 3927 5472 6852 8102 9594
0892 2322 4003 5538 6867 8286 9696
0926 2328 4123 5610 6889 8362 9837
1037 2675 4439 5629 7089 8375 9878
1277 2812 4530 5714 7101 8490
1365 2876 4542 5851 7115 8595
1387 3014 4576 6074 7136 8736
1534 3246 4719 6083 7235 8858
1618 3295 4811 6157 7372 8890

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 139874
2nd Prize Rs.7000/- 71852
3rd Prize Rs.3500/-
10652 12357 15515 43683 61916
85175 86939 89022 89206 95225
4th Prize Rs.200/-
0824 1932 4076 6683 6834 8123 8358
8371 8461 8976
5th Prize Rs.100/-
2466 5508 6067 6477 6945 8162 8201
8394 8407 8865
6th Prize Rs.50/-
0052 1393 2236 3485 5985 7339 9193
0067 1447 2338 3644 5989 7347 9218
0219 1483 2390 3859 6076 7467 9254
0226 1496 2601 3905 6206 7547 9529
0453 1561 2606 3974 6262 7675 9624
0484 1582 2626 4486 6300 7762 9736
0548 1674 2694 4543 6385 7915 9794
0555 1738 2800 4667 6633 8033 9857
0593 1835 2952 4878 6684 8115 9905
0709 1924 3096 4909 6737 8143 9957
0977 1928 3105 5084 6836 8154
0985 2045 3283 5408 7113 8370
1066 2057 3303 5463 7124 8415
1069 2058 3354 5650 7189 8449
1218 2208 3474 5882 7304 8877

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:17/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 724202
2nd Prize Rs.7000/- 69951
3rd Prize Rs.3500/-
19312 37573 38537 41075 41566
43243 52190 59707 61345 72043
4th Prize Rs.200/-
0548 0959 6207 6631 6643 6671 7219
7941 8346 9378
5th Prize Rs.100/-
1878 2329 2349 3772 5050 5086 5209
5767 7646 9206
6th Prize Rs.50/-
0148 1570 3551 5505 7127 8034 9180
0250 2059 3556 5538 7149 8105 9267
0259 2061 3677 5636 7150 8174 9313
0436 2092 3688 5781 7231 8212 9418
0464 2133 3764 5789 7373 8249 9497
0496 2505 3874 5813 7589 8286 9677
0843 2522 4183 5946 7677 8342 9685
0875 2617 4207 6055 7733 8407 9774
0894 2770 4310 6116 7789 8496 9861
0911 3022 4329 6336 7797 8772 9942
1020 3027 4431 6461 7811 8837
1065 3251 4633 6955 7816 8892
1296 3254 4894 6991 7838 8911
1301 3295 4980 7084 7947 8946
1538 3451 5364 7096 7969 9014

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 665370
2nd Prize Rs.7000/- 83888
3rd Prize Rs.3500/-
12754 18801 24941 33270 47924
49254 50631 51163 85458 97120
4th Prize Rs.200/-
2687 3558 3732 4045 5361 5471 5542
5751 5950 6987
5th Prize Rs.100/-
0125 0669 3724 3779 3973 5195 6007
6374 9120 9838
6th Prize Rs.50/-
0039 1729 3382 4709 6225 8013 9113
0040 1802 3428 4957 6655 8038 9166
0119 1960 3436 4965 6678 8294 9575
0147 2360 3596 4992 6686 8459 9633
0296 2410 3600 5315 6691 8515 9667
0684 2764 3603 5435 6752 8642 9709
0722 2830 3661 5487 7026 8653 9775
0827 2847 3669 5509 7042 8654 9807
0948 2930 3741 5895 7213 8666 9932
1100 2997 3743 5896 7396 8719 9948
1401 3017 3846 5915 7594 8743
1573 3037 4456 6113 7631 8799
1630 3079 4539 6163 7911 8882
1701 3122 4604 6190 7925 8976
1718 3143 4632 6193 7968 9033

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:17/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 742200
2nd Prize Rs.7000/- 64740
3rd Prize Rs.3500/-
18903 29259 31540 42743 53486
64210 75221 86196 86918 97447
4th Prize Rs.200/-
1514 1877 2602 3941 4066 6176 6662
7359 8936 9228
5th Prize Rs.100/-
1151 1732 2887 4265 5458 5930 6029
6153 7737 9769
6th Prize Rs.50/-
0031 1886 3648 5055 6319 7395 9050
0046 1919 3703 5193 6322 7488 9096
0048 2063 3880 5232 6335 7493 9302
0101 2167 3925 5237 6355 7747 9350
0116 2305 4299 5358 6750 7943 9400
0253 2503 4395 5493 6797 8122 9568
0411 2705 4441 5536 6831 8128 9631
0412 2846 4518 5622 7020 8160 9796
0734 3151 4626 5690 7047 8240 9836
0827 3190 4630 5720 7077 8251 9938
0898 3217 4672 5727 7101 8316
1058 3373 4683 5807 7147 8370
1249 3434 4771 5952 7233 8729
1431 3604 4779 6002 7313 8754
1547 3625 4829 6292 7388 9006

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 241978
2nd Prize Rs.7000/- 96134
3rd Prize Rs.3500/-
17410 17616 28463 39287 41540
52513 52991 63182 74631 85376
4th Prize Rs.200/-
0037 0322 1363 2603 2730 3455 3715
5892 8157 8504
5th Prize Rs.100/-
1288 3718 4063 4193 6102 6983 7042
7066 7270 9256
6th Prize Rs.50/-
0099 1927 3611 5177 6439 7241 8930
0206 2010 3755 5188 6450 7451 9097
0247 2062 3823 5192 6492 7517 9118
0309 2334 3864 5298 6516 7561 9177
0484 2374 3869 5543 6535 7614 9196
0532 2397 3913 5685 6545 7926 9543
0670 2552 4266 5748 6645 8219 9596
0686 2572 4425 5876 6650 8223 9615
0733 2634 4432 5877 6737 8303 9835
0970 2664 4461 5913 6828 8313 9959
0997 2866 4717 5946 6831 8345
1050 2876 4883 6156 6925 8400
1112 3309 4894 6178 7006 8499
1620 3497 5082 6188 7061 8748
1642 3603 5089 6337 7206 8772

# తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా

## చరిత్రలో నిలిచే ఘట్టం ఈ సమావేశాల్లో జరిగింది: మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి17:** శనివారం సాయంత్రం అసెంబ్లీ సమావేశాలు ముగిశాయి. అసెంబ్లీ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 8 నుంచి 17 వరకు 8 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగాయని స్పీకర్ తెలిపారు. ఈ ఎనిమిది రోజుల పాటు అసెంబ్లీ 45 గంటల 32 నిమిషాలు జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో రెండు(కెఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగింబోము,కులగణన సర్వే) తీర్మానాలు ప్రవేశపెట్టామని చెప్పారు. అలాగే మూడు(సిగరేట్ పొగాకు ఉత్పుతుల ప్రచార నిషేధం,ద్రవ్య వినిమయ బిల్లులు) బిల్లులకు సభ ఆమోదం తెలిపిందని స్పీకర్ వెల్లడించారు. 59 మంది సభ్యులు చర్చల్లో పాల్గొన్నారని స్పీకర్ చెప్పారు. జీరో అవర్‌లో 64 మంది సభ్యులు తమ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారని పేర్కొన్నారు. ఇదే సభలో ఈనెల 10న డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కులగణన తీర్మానాన్ని సభ ఆమోదించింది. శనివారంనాడు నీటిపారుదల రంగంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది.ఈ సందర్భంగా స్వల్పకాలిక చర్చ జరిగింది. సభలో రెండు పవర్ పాయింట్ ప్రజంటేషన్లు జరిగాయి)చరిత్రలో నిలిచే ఘట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో జరిగిందని అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆకాంక్షించినట్లు కులగణన తీర్మానాన్ని ఆమోదించుకున్నామని వెల్లడించారు. బలహీన వర్గాలకు అన్ని విధాల న్యాయం చేసేందుకు కులగణన చేయాలని నిర్ణయించుకున్నట్లు వివరించారు. 45 గంటల 32 నిమిషాలపాటు అసెంబ్లీ జరిగినట్లు వివరించారు. మొత్తం 59 మంది సభ్యులు చర్చల్లో పాల్గొన్నారన్నారు. జీరో అవర్‌లో 64 మంది సభ్యులు తమ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారని తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు8 గంటల 43 నిమిషాల పాటు మాట్లాడారని, బిఆర్ఎస్ సభ్యులు 8 గంటల 41 నిమిషాల పాటు మాట్లాడారని, సభలో కాంగ్రెస్‌తో సమానంగా బిఆర్ఎస్‌కు సమయం ఇచ్చామని తెలిపారు. ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశం ప్రధాన ప్రతిపక్షానికి లేదని మండిపడ్డారు. ప్రాజెక్టులపై మాట్లాడకుండా బిఆర్ఎస్ నేతలు పారిపోయారని ఎద్దేవా చేశారు. సభలో బిజెపి 3 గంటల 48 నిమిషాలు, ఎంఐఎం 5 గంటల 29 నిమిషాలు, సిపిఐ 2 గంటల 55 నిమిషాల పాటు సమయాన్ని వినియోగించుకున్నాయి. బిఆర్ఎస్ వాళ్లు 56 నిమిషాల సమయాన్ని సభలో దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

# రీఛార్జ్ చేస్తేనే కరెంటు సరఫరా!

## బ్యాలెన్స్ లేకుంటే కట్!

## ఇక వినియోగదారులకు ప్రీపెయిడ్ మీటర్లు

## విద్యుత్ రంగంలో కీలక సంస్కరణలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా విద్యుత్ రంగంలో కీలక పరిమాణం చోటు చేసుకుంటోంది. ఇందుకు అనుగుణంగా కేంద్రం సంస్కరణలు తీసుకొస్తోంది. ప్రధానంగా విద్యుత్ వినియోగదానికి సంబంధించి ప్రీపెయిడ్ కరెంటు మీటర్లను ఏర్పాటు చేయతలపెట్టింది. ఈ మేరకు వీటికి సంబంధించి ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్ల ఏర్పాటు, వాటి నిర్వహణలో పంపిణీ సంస్థలతో పాటు, రాష్ట్రాలు అనుసరించాల్సిన మార్గదర్శకాలను తాజాగా శుక్రవారం రాత్రి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఈ మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు పంపించింది. రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్ఎస్ఎస్) అమల్లో భాగంగా దేశ వ్యాప్తంగా 19.79 కోట్ల ప్రీపెయిడ్ కన్స్యూమర్స్ మీటర్లు, మరో 52.19 లక్షల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇంకో 1.88 లక్షల ఫీడర్ మీటర్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దేశ వ్యాప్తంలో దాదాపు 9 కోట్ల మంది కరెంటు వినియోగదారులకు రివ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం భాగంగా ప్రీపెయిడ్ కన్స్యూమర్స్ విద్యుత్ మీటర్లు అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ మీటర్లను అమర్చిన తదుపరి ప్రీపెయిడ్ మోడల్‌లో కరెంటును సరఫరా చేయడం వంటి సేవలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. దీనిపై రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించింది ప్రీపెయిడ్ మీటర్ల పనితీరు, బ్యాలెన్స్, అలరస్ట్సు, రీచార్జ్, లోడ్ తదితర వివరాలన్నీ వినియోగదారులకు తెలియచేసేలా ప్రత్యేక మొబైల్ యాప్, వెబ్‌సైట్లను అందుబాటులోకి తీసుకురావాలని విద్యుత్ పంపిణీ సంస్థలకు దిశా నిర్దేశం చేసింది. ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లను అమర్చిన తదుపరి వినియోగదారులకు 300 రూపాయల వరకూ ఎమర్జెన్సీ క్రెడిట్‌గా అందించాలని తేల్చిచెప్పింది. ఆ మొత్తాన్ని వాడుకునే లోపుగా రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించింది. ఒక వేళ రీచార్జ్ చేయించుకోకపోయినట్లయితే అటువంటి కనెక్షన్లకు విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని స్పష్టం చేసింది. అయితే విద్యుత్ నిలుపుదల చేసేందుకు ముందు సంబంధిత కనెక్షన్‌కు చెందిన వినియోగదారునికి కనీసం మూడు సార్లు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అలర్ట్ మెసేజ్‌లను పంపించాలని పంపిణీ సంస్థలకు సూచించింది. ఇక ప్రీపెయిడ్ మీటర్లకు బ్యాలెన్స్ 50 రూపాయలు చేరినప్పుడు ఒకసారి, బ్యాలెన్స్ పూర్తిగా అయిపోయిన వెంటనే రెండో సారి, రీచార్జి మొత్తం అయిపోయిన తదుపరి 200 రూపాయల వరకూ విద్యుత్ అనంగా వాడుకున్న సమయానికి మూడోసారి వినియోగదారునికి అలెర్ట్ మెసేజ్‌లు పంపించాలని పేర్కొంది. వినియోగదారులు వెంటనే రీచార్జ్ చేసుకున్నట్లయితే అది సొమ్ము అందిన 15 నిము షాల్లోగా ఆ మొత్తం అతని ఖాతాల్లో కనిపించేలా చూడాలని నిర్దేశించింది. ఒక వేళ రీచార్జ్ చేసుకో కుండా ఉన్న వినియోగదారులని విద్యుత్ సరఫరా నిలిపివేసిన తర్వాత వెంటనే రీ చార్జ్ చేసుకుంటే 15 నిము షాల్లోగా విద్యుత్ సరఫరా తిరిగి మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకే కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## 'సంసద్ మహారత్న' పురస్కారం

>> స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా అత్యుత్తమ పనితీరుకుగానూ, ఈ అవార్డు విజయ సాయిరెడ్డికి దక్కింది. సంసద్ రత్న, సంసద్ మహారత్న, సంసద్ ఉత్కృష్ట మహారత్న అవార్డులను పార్లమెంట్ సభ్యులు అధిర్ రం జన్ చౌదరి, భర్తృహరి మహతా, సుప్రియ సులే, శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, హీనా గవిట్, జయంత్ సిన్హా తదితరులు అందుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
శు.నవమి ఉ.8.16, రోహిణి ఉ.9.22
వ.మ.3.14-4.55
దు.సా.4.41-5.27, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది. పట్టువిడుపు ధోరణిని కనబరుస్తారు.

**వృషభం :** వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. ఉన్నత విద్యావకాశాలపైన దృష్టిని సారిస్తారు.

**మిథునం :** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. పాస్‌పోర్ట్, వీసా ప్రయత్నాలు చేస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. రుణాలు చేస్తారు.

**సింహం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. వాహన కొనుగోలు.

**కన్య :** సంఘంలో మీకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటారు. దీర్ఘాలోచనలు చేస్తారు.

**తుల :** అన్నింటికీ ధనమే మూలమని నిరూపించే విధంగా సంఘటనలు చోటు చేసుకుంటాయి. వస్తులాభం.

**వృశ్చికం :** క్రయవిక్రయాలలో జాగ్రత్తగా మెలుగుతారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.

**ధనుస్సు :** సంస్థను విస్తృత పరచడానికి మీరు తీసుకునే చర్యలు లాభిస్తాయి. ధనలాభం.

**మకరం :** సంతాన విషయం పట్ల అధిక శ్రద్ధను కనబరుస్తారు. క్షణం తీరిక లేకుండా కాలం గడుపుతారు.

**కుంభం :** కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి చర్యలను చేపడతారు. ఇష్ట దైవదర్శనం.

**మీనం :** ఉన్నత ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్షగా పరిణమిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్

# మరో 2 నెలల్లో మంగళగిరి రూపురేఖలు మారనున్నాయి: నారా బ్రాహ్మణి

### ఆత్మకూరులో చేనేత డైయింగ్ పరిశీలన

### స్త్రీశక్తి కేంద్రంలో మహిళలతో మాటామంతి



ఆత్మకూరులో చేనేత మగ్గాల షెడ్‌ను పరిశీలిస్తున్న నారా బ్రాహ్మణి

అమరావతి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి శనివారం మంగళగిరి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు.. తొలుత ఆత్మకూరులోని చేనేత డైయింగ్‌షెడ్‌ను పరిశీలించారు. చేనేత డైయింగ్‌కార్మికులతో పనివిధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా చేనేత డైయింగ్‌కార్మికులుగా పనిచేస్తున్నా మాకు ఎలాంటి గుర్తింపు రాలేదని కార్మికులతో వాపోయారు.. మా కష్టం ఎక్కువ. వచ్చే ఆదాయం తక్కువ అని బ్రాహ్మణికి వివరించారు. నూలుకి రంగులు అద్దే ప్రక్రియ ఎంతో కష్టంతో కూడుకున్నదని అయినా మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు సహాయం అందటం లేదని చేనేత డైయింగ్ కార్మికులు తెలిపారు. డైయింగ్ ప్రక్రియలో వాడే కెమికల్స్ వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నా మాకు తెలిసిన పని ఇది ఒక్కటే కాబట్టి దీన్నే నమ్ముకుని పనిచేస్తున్నా మని తెలిపారు. వర్షాకాలం పని ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉంటుం దన్నారు.. అయినా ప్రభు త్వం నుంచిఎలాంటి సహాయం అందటం లేదని కార్మికులు వివ రించారు. మంగళగిరిలో కొంతమందికే 'నేతన్న హస్తం' పరిమితం అయ్యిందని ఎన్నికల ముందు అందరికీ నేస్తం అని చెప్పిన జగన్,, మాట మార్చి సొంత మగ్గం ఉంటేనే నేతన్న నేసనతం పరిమితం చేశారని అన్నారు. నేతన్నలకు నూలు సబ్సిడీ, విద్యుత్ రాయితీలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు ఎత్తేస్తారని, వర్షాకాలం మగ్గాల్లో నీరు చేరి ఉపాధి కోల్పోయిన కార్మికుల కోసం ఎలాంటి సాయం అందటం లేదని బ్రాహ్మణిముందు చేనేత కార్మికులు వాపోయారు.

# అద్దె బస్సుల కోసం ఆర్టీసి టెండర్లకు ఆహ్వానం

విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో అద్దె బస్సుల కోసం ఆర్టీసీ టెండర్లను ఆహ్వానించింది. ఎంఎస్‌టీసీ ఈ - కామర్స్ పోర్టల్‌లో రిజిస్టర్ కావాల్సి ఉంటుందని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.541 అద్దె బస్సుల కోసం ఆర్టీసీ టెండర్లను పిలిచింది. ఆసక్తి ఉన్నవారు ఎంఎస్‌టీసీ ఈ - కామర్స్ పోర్టల్‌లో రిజిస్టర్ కావాల్సి ఉంటుంది,.ఈ నెల 21 నుంచి మార్చి6వ తేది వరకు బిడ్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉంది, మార్చి 14వ తేదీ ఈ -వేలం నిర్వహిస్తారు.అద్దె బస్సులు నిర్వహించవచాల్సిన రూట్లు,టెండరు నిబంధనలు, ఇతర వివరాల కోసం తమ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఏపీఎస్ ఆర్టీసీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.టెండర్లు పిలిచిన ఏసీ స్లీపర్-2, నాన్ ఏసీ స్లీపరు -9, సూపర్ డీలక్స్-22, అల్ట్రా డీలక్స్-33, ఎక్స్‌ప్రెస్-168,అల్ట్రా పల్లె వెలుగు-74, పల్లె వెలుగు-225, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు-3,సీటీ ఆర్డినరీ-5, బస్ సర్వీసులకు ఆర్టీసీ అద్దె బస్సులు తీసుకుంటుంది.,ఆర్టీసీ ద్వారా రవాణా సేవలు విస్తృతం చేసే దిశలో అద్దెబస్సులను తీసుకుంటున్నామని అధికారులు వివరించారు.



రైల్వే ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న డిఆర్ఎం వినీత్ సింగ్

# చీకటిలో వెలుగు నిచ్చేది విద్య

## - డిఆర్ఎం వినీత్‌సింగ్

గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త కటిక చీకటిలో ఉషాకిరణాల ఉషస్సును, వెలుతురును ఇచ్చేది విద్య మాత్రమేనని డిఆర్ఎం వినీత్‌సింగ్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల 42వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయంకాల సంధ్య సమయాన ఆహ్లాద భరిత వాతావరణంలో పాఠశాల ఓపెన్ ఎయిర్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సమాజాభివృద్ధి విద్యపాత్ర అత్యంత ప్రధానమైందని, విద్యలేని సమాజం వెలుతురు లేని చీకటితో సమానమని, కావున విద్యా వంతులు, మేధావులు విద్యను, విద్యార్థులలోని సృజనాత్మకతను, ప్రతిభా సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించవలసిన అవసరం, ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయశంకర్ చౌహాన్, ప్రిన్సిపాల్ మధుసూధన్ రావు పాఠశాల వార్షిక నివేదికను సభకు వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు డిఆర్ఎం వినీత్‌సింగ్ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ ఉపాధ్యక్షురాలు అన్న పూర్ణ, సునీత, సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, డిటిటిసి ప్రిన్సిపాల్ ఆర్.నాగేశ్వరరావు, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగుల చలో విజయవాడకు అనుమతి లేదు: డిసిపి శ్రీనివాస్

విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:సీపీఎస్ ఉద్యోగులు ఆదివారం నిర్వహించతలపెట్టిన చలో విజయవాడకు అనుమతులు లేవని ఆ నగర డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.నగరంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా సీపీఎస్ ఉద్యోగుల కార్యక్రమానికి అనుమతులు ఇవ్వలేమన్నారు. చలో విజయవాడకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతులు లేనందువల్ల ఎవరు విజయవాడ రావొద్దని సూచించారు.నగరంలో సెక్షన్ 30,144 అమల్లో ఉన్నాయని తెలిపారు. ద్యోగులు,ఉపాధ్యాయులు చలో విజయవాడలో పాల్గొన వద్దని సూచించారు.పోలీస నిబంధనలు ఉల్లంఘించి పాల్గొంటే అరెస్టులు తప్పవన్నారు. ఏపీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంగా ఇచ్చిన సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ పాత విధానాన్ని అమలు చేయాలని, ప్రత్యామ్నాయంగా చూపిన జీపీఎస్ విధానం తమకు వద్దని ఉద్యోగులు కోరుతున్నారు.దీనిపై వారు ఈ నెల18న చలో విజయవాడకు పిలుపునిచ్చారు.

శాంతి భద్రతల దృష్ట్యా సీపీఎస్ ఉద్యోగుల ఆందోళనకు అనుమతినివ్వలేదని పోలీసులు తెలుపుతున్నారు.ఈ క్రమంలో రాష్ట్రమంతటా వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ సంఘాల నాయకులను ముందుగానే పోలీసులు గృహనిర్భంధం చేస్తున్నారు.వివిధ ప్రాంతాల్లో పలువురు సీపీఎస్ ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం,



చంద్రబాబుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న జ్యోతుల నెహ్రూ తదితరులు

# ఆరోగ్యశ్రీ ప్యానెల్స్‌లో ప్రత్యేక నిపుణత గల వైద్యులు

## - జిల్లా ఆస్పత్రుల్లో కేన్సర్ రోగులకు డే కేర్ సెంటర్లు

విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి: డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్(డీఎస్‌హెచ్) ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలను అనుసరించి కీలక నిర్ణయం తీసుకుంది.డీఎస్‌హెచ్ ఆధ్వర్యంలో పనిచేసే నేత్రవైద్యనిపుణులు,సహాయకులతో సహా ఇతర ప్రత్యేక వైద్యనిపుణతను కలిగిన డాక్టర్లు అందరని ఆరోగ్యశ్రీ ట్రస్టు ప్యానల్ పరిధిలోకి తీసుకుని వచ్చింది. వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మువ్వా తిరుమల కృష్ణబాబు ఉత్తర్వులను ఆ మేరకు జారీ చేసారు,ఆసుపత్రుల్లో చేరిన రోగుల చికిత్సకు సంబంధించి ట్రస్టు కార్యాలయానికి వచ్చే ప్రీ అథరైజెషన్,క్లైయిమ్‌లను పరిశీలించేందుకు వీరి సేవలను వినియెగించుకోనున్నారు.ఇందుకు ప్రత్యేకంగా ట్రస్టు ద్వారా పారితోషికం చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.కీమోథెరపీ కోసం వచ్చే క్యాన్సర్ రోగుల కోసం ప్రత్యేకంగా "డే-కేర్" సెంటర్లును జిల్లా ఆస్పత్రుల్లో ఏర్పాటు చేస్తున్నారు.వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని అన్ని జిల్లా ఆస్పత్రుల సూపరింటెండ్లను ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జె.నివాస్ ఆదేశించారు.. నాలుగు పడకలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని ఉత్తర్వులో స్పష్టం చేసారు..ఇందు కోసం ప్రతి జిల్లా ఆస్పత్రికి రూ.3లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు,ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.25లక్షల వరకు ప్రభుత్వం ఉచిత వైద్యసేవలు అందిస్తోంది.

# మహారుద్రాభిషేకం మహోత్సవానికి చంద్రబాబుకు ఆహ్వానం

అమరావతి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి: కోటి బట్టి శివలింగాలతో జరిగే కోటి పార్థివలింగ మహారుద్రాభిషేకం మహోత్సవానికి టిడిపి అధిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును పార్టీ సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ ఆహ్వానించారు. ఈమేరకు శనివారం ఉండవల్లిలో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాపత్రిక అందజేశారు. ఇర్రిపాకలో ఈనెల 26 నుంచి మార్చి 7వ తేదీ వరకు 11 రోజులపాటు ఈకార్యక్రమం జరగనుందని తెలిపారు.. దీని కోసం మట్టితో కోటి శివలింగాలను సిద్ధంచేస్తున్నామని నెహ్రూ తెలిపారు.

# తిరుపతిని రాజధాని చేయాలి

## మాజీ ఎంపి చింతామోహన్

గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త తిరుపతిని రాష్ట్ర రాజధాని చేయాలని రాపూరు నుండి ఏర్పేడు వరకు ప్రభుత్వ భూమి లక్ష ఎకరాలు అందుబాటులో ఉందని తిరుపతి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి చింతమోహన్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద మాజీ ఎంపి ప్రదర్శన నిర్వహించారు. గూడూరు పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద కాంగ్రెస్ పార్టీ తిరుపతి మాజీ ఎంపి చింతామోహన్ ప్రదర్శన నిర్వహించారు. తిరుపతిని రాజధాని చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం తుళ్లూరులో రజధాని అని ఇప్పుడు విశాఖలో రాజధాని అని ప్రకటించాయని అన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన తిరుపతిని రాజధాని చేయాలని ఈ ప్రాంతంలో లక్ష ఎకరాలు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని వెల్లడించారు.

# హర హర తీర్థంలో అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం, శివరాత్రికి దర్శన భాగ్యం



హర హర తీర్థంలో భూమి పూజల్లో పాల్గొన్న ఎంఎల్ఏ, ఛైర్మన్ తదితరులు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కైలాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన దేవుళ్ళకు దేవాలయాలకు మహర్ధశ కల్పిస్తున్నారు.రాజీవ్‌నగర్‌లో పురాణ ప్రసిద్ది చెందిన ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ ఆలయాలను బాగుకు చాలా కాలంగా ఎఇఓ ధనపాల్ పునర్నిర్మాణానికి అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసారు. ఇంత కాలానికి ఈ ఆలయాలకు మంచిరోజులు వచ్చాయి.మహాశివరాత్రి నాటికి శ్రీకాళహస్తి ప్రజలకు, అలాగే రాజీవ్‌నగర్ వాసులకు స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించనున్నట్లు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శనివారం తెలిపారు.

**పునర్నిర్మాణానికి భూమి పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న హర హర తీర్థంలో స్వామి వారి ఆలయం నిర్మించారు. గుప్త నిధుల కోసం లింగాన్ని పెకలించారు. దాంతో మళ్ళీ పునర్నిర్మాణానికి నిర్ణయించారు. అంతేకాక అమ్మవారికి ప్రత్యేకంగా కొత్త ఆలయ నిర్మాణాన్ని శాస్త్రోక్తంగా నిర్మించుటకు భూమి పూజలు జరిపారు.ఈ కార్యక్రమాల్లో ఛైర్మెన్‌తో పాటు ఆలయ ఇ ఓ ఎస్‌వి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ పనస కోనలో శివరాత్రి సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో సంచరించటం ఆనవాయితీ.ఈ నేపథ్యంలో ఇక్కడ కొండ చరియల్లో 'హర హరా అంటే నీళ్ళు జల జలా రాలుతాయి' దానికే ఈ కోనకు హర హర తీర్థం అని పేరు వచ్చిందని వివరించారు. పురాణ కాలం నుంచి ఇక్కడ స్వామి అమ్మవార్ల లింగాలు,ఆలయాలు ఉన్నట్లు ఆనవాలు ఉండేవన్నారు.ఈ ప్రాంతాన్ని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుటకు సూచించారన్నారు.దాంతో ఆలయాల పునర్నిర్మాణాన్ని చేపట్టామన్నారు.ఈ ఆలయంలో నూతన శివలింగం,నందీశ్వరుని తెప్పించుటకు ఆదేశించామన్నారు. శాస్త్ర ప్రకారం జలవాసం ఏర్పాటు చేయాలని అధికారులకు ఛైర్మెన్ సూచించారు.మహాశివరాత్రికి ముందే ఇక్కడ నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయానికి కుంబాభిషేకం చేయాలని సూచించారు. ఈ ప్రాంతం రాజీవ్‌నగర్ పరిసరాల్లో వెలసిన శాటిలైట్ సిటిలో ఉన్న సుమారు పదివేల కుటుంబాలకు దర్శనీయ,ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందన్నారు.గతంలో హర హర తీర్థానికి బాట సదుపాయం కూడా ఉండేది కాదన్నారు.అయితే శాసనసభ్యుని చొరవతో ఇక్కడకు ప్రస్తుతం సిమెంటు రోడ్డు నిర్మాణం కూడా పూర్తి అయ్యిందన్నారు.వచ్చేనెల జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో గిరి ప్రదక్షిణలో భక్తులు పనస కోనను దర్శించుకునే భాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు బోర్డు సభ్యులు మున్నారాయల్, బుల్లెట్ శ్యాం, రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మీ, పసల సుమతి.ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ వేణుగోపాల్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు పగడాల రాజు, కొండూరు నంద, నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## చక్కటి ప్రణాళిక.. సమష్టికృషి..

## రథసప్తమి వాహనసేవలు విజయవంతంపై సంతృప్తి!



తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి: సాధారణంగా ఏడాదిలో తొమ్మిదిరోజులు 16వాహనాలపై బ్రహ్మోత్సవాల్లో ఊరేగే వెంకన్నను దర్శించుకునేందుకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తారు. ఒక్కోరోజు వచ్చిన భక్తులు స్వామిదర్శనం చేసుకోగానే తిరుగుముఖం పడుతారు. అలాంటిది అందుకు భిన్నంగా ఒకేరోజు ఏడువాహనసేవలు నిర్వహించడం, లక్షమందిపైగా భక్తులు ఒకచోట చేరితే సేవలు అందించడం మాటల్లో చెప్పడం కాదు...చేతల్లో చేసి చూపడం టిటిడి అధికారుల కృషి,సహకారం అందించిన పోలీసు,టిటిడి,విజిలెన్స్,శ్రీవారిసేవకులు, ఆలయం ఉద్యోగులు, ఆరోగ్యవిభాగం పనితీరును టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈఓ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గార్గ్ టిటిడి విజిలెన్స్ విఎస్ఓ నందకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణతోబాటు టిటిడి విభాగాధిపతులను అభినందించారు.రథసప్తమి పర్వదినం శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు వరుసగా ఏడువాహనసేవలు వీక్షణకు విచ్చేసిన భక్తులకు ఏర్పాట్లు చేయడంలో టిటిడి విజయవంతమైంది. మాఢవీధుల్లో గ్యాలరీల్లో సామాన్యభక్తులు వేచివున్నా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ,పూర్తిస్థాయిలో భద్రత, నిరంతరాయంగా అన్నప్రసాదాలు, అల్పాహారం, మంచినీరు.పాలు, టీ పంపిణీ తదితర సేవలందించి భక్తుల మన్ననలు అందుకున్నారు.

# తిరుమల తరహాలో అయోధ్యలో రామయ్య దర్శనం

## - క్యూలైన్ల నిర్వహణ,సంతృప్తికర దర్శనంపై ప్రణాళికలు



తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాత వార్త ప్రతినిధి: దేశంలోని మరో హిందువుల పుణ్యక్షేత్రం అయోధ్యలోని బాల రాముడి మందిరంలోనూ భక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించేందుకు తిరుమల వెంకన్న ఆలయం తరహాలో ఏర్పాట్లుకు అయోధ్య ఆలయ నిర్వాహకులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చే భక్తులకు క్యూలైన్ల నిర్వహణ, సమయపాలన ప్రకారం దర్శనం కల్పించడం వంటివాటిపై శనివారం అయోధ్యలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు అక్కడి ఆలయ అధికారులకు కార్యాచరణ రూపొందించి సూచనలు చేశారు. రోజురోజుకూ రామజన్మభూమి అయోధ్యలో పెరుగుతున్న భక్తుల రద్దీతో బాటు క్యూలైన్ల నిర్వహణ అంశాలపై తీర్థక్షేత్రట్రస్టు ప్రతినిధులకు ఇఓ ధర్మారెడ్డి ,అధికారులు అవగాహన కల్పించారు. అయోధ్యట్రస్ట్ ఆహ్వానం మేరకు టిటిడి అధికారులు సాంకేతిక సలహాదారుడు జి,రామచంద్రారెడ్డి, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఇలు బాబు, నాగరాజ్‌తో కలసి ఇఓ ధర్మారెడ్డి అక్కడకు వెళ్లారు. బాలరాముని ఆలయానికి విచ్చేస్తున్న భక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించడం,తగిన సౌకర్యాలు తదితర వాటిపై ఏర్పాట్లు చేపట్టే విషయాలను తెలుసుకున్నారు. క్యూలైన్ల నిర్వహణకు సంబంధించి టిటిడి ఇంజనీరింగ్ అధికారులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బాలరాముడిని టిటిడి అధికారులు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# వారాంతంలో కొండపై నామమాత్రపు రద్దీ

తిరుమల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్తప్రతినిధి: రథసప్తమి పర్వదినం ముగిసిన మరుసటిరోజు వారాంతం శనివారం కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. శని, ఆదివారాలు కలసి రావడంతో శనివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు వైకుంఠమ్‌లో 4కంపార్టుమెంట్లలో ఉన్నారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం డైరెక్ట్‌లైన్‌గా అమలుచేశారు. సాయంత్రానికి మోస్తరుగా భక్తులు చేరడంతో 6గంటలు సర్వదర్శనం సమయం పడుతుంది. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులు మహాలఘులో దర్శనంచేసుకున్నారు.

# రేపు ఆన్‌లైన్‌లో మే నెల ఆర్జితసేవ టిక్కెట్లు

## -19న ఎలక్ట్రానిక్ డిప్, 22న వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు

తిరుమల,పిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న మేనెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. మే నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో ఈనెల 19వతేదీ సోమవారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 21వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తోంది. ఇక ఆర్జిత సేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ 3గంటలకు విడుదల చేస్తోంది.

# తిరుపతి జూలో మృతి చెందిన రాజస్థాన్ వాసి వృత్తిరీత్యా లారీ డ్రైవర్

## - బంధువులకు మృతదేహం అప్పగింత

తిరుపతి, ఫిబ్రవరి 17ప్రభాత వార్తప్రతినిధి: తిరుపతి ఎస్వీ జూపార్కులో 15వ తేదీ గురు వారం మధ్యాహ్నం సింహాల ఎన్‌క్లోజర్‌లోకి దూకి సింహం బారిన ప్రాణాలు కోల్పోయిన ప్రహ్లాద్‌గుల్జార్(39)మరణంవెనుక ట్విస్ట్ నెలకొంది. తిరుపతికి వచ్చిన అతను ఎస్వీజూపార్కును సందర్శించడం, ఒక్కసారిగా సింహాల ఎన్‌క్లోజర్‌లోకి దూకి సింహంనోటికి కరచుకుని బలైన విషాద ఘటన విదితమే. ఇతనికి పెళ్లయి భార్య ఉంది. వృత్తిరీత్యా డ్రైవర్. రెండునెలల క్రిందట రాజస్థాన్‌లోని ఆళ్వార్‌జిల్లా తురానా గ్రామానికి చెందిన ఇతను భారీ లారీని తీసుకుని హైదరాబాద్, చెన్నై వెళుతున్నట్లు ఇంట్లో తెలిపాడని మృతుని సోదరుడు మదన్‌లాల్ గుర్జార్,అతని సంబంధీకరులు ఒరిస్సా రాష్ట్రంలోని బొడి గుమ్మలో ఉంటున్న రాజురావత్ తిరుపతికి శనివారం ఉదయం చేరుకున్నారు. ఇక్కడ తిరుపతి రూరల్ పోలీసుల సమక్షంలో ఎస్వీవైద్యకళాశాల మార్చురీలో పోస్టుమార్టమ్ నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని రాజస్థాన్‌కు తీసుకెళ్ళారు. కాగా లారీడ్రైవర్‌గా ఉంటున్న ఇతను లారీని ఎక్కడ వుంచాడనేది, అతని చేతిలో ఓ సంచి కనబడకపోవడంతో ట్విస్ట్ నెలకొంది. కుటుంబంలో సవ్యంగానే ఉంటాడని, లారీ డ్రైవర్ కావడంతో బయటకు వస్తే నెలరోజుల వరకు తిరిగి రాడని కుటుంబసభ్యులు తెలిపారు. ఇప్పుడిలా జరగడంతో కన్నీటిపర్యంతమయ్యారు.

# విశాఖపట్నంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం



క్రికెట్ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న క్రికెట్ అసోసియేషన్ నాయకులు

విజయవాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి : విశాఖపట్నంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి యోచిస్తున్నట్లు ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపీనాధ్ తెలిపారు. శనివారం విజయవాడలోని ఓహోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40వేల సీటింగ్ సామర్థ్యంతో క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని తెలిపారు. వచ్చేనెలాఖరుకి మన రాష్ట్రంలో ఐపిఎల్ నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇందుకోసం ఐపిఎల్ సభ్యులతో చర్చలు జరుపుతున్నట్లు ఆయన వివరించారు. మన రాష్ట్రంలో అంతర్జాతీయస్థాయిలో నాణ్యమైన క్రికెట్ క్రీడాకారులను తయారు చేసేందుకు మాజీక్రికెటర్ రవిశాస్త్రి, శేఖర్‌భరత్‌లతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి ఆస్ట్రేలియాలో శిక్షణ నివ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆంధ్రా ప్రిమియర్‌లీగ్ సీజన్-1,2లను దిగ్విజయంగా పూర్తిచేసామని తద్వారా ప్రతిభకల క్రీడాకారులు వెలుగులోకి వచ్చారని చెప్పారు. ఏపిఎల్-2 మ్యాచ్‌లను స్టార్‌స్పోర్ట్స్‌లో లైవ్ ఇవ్వటం వల్ల 40లక్షలమంది ఈమ్యాచ్‌లను వీక్షించారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. అపెక్స్‌కౌన్సిల్ సభ్యులు పురుషోత్తం, ఎన్.గీత, సీఈఓ డాక్టర్ యంవి.శివారెడ్డి, గేమ్‌డెవలప్‌మెంట్ జియం కుమార్, సీనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఆర్.వి.చంద్రమౌళిలు ఉన్నారు.

# వైఎస్సార్సీరెబల్ ఎమ్మెల్యే 19న విచారణకు హాజరు కావాలి

## ఇదే తుది నోటీసు: శాసనసభస్పీకరు తమ్మినేని

విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి: వైకాంగ్రెస్ పార్టీ రెబల్స్ ఎంఎల్‌ఏలపై శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు ఇచ్చిన అనర్హత పిటిషన్‌పై విచారణకు తుది తేదిగా ఈ నెల19ని శాసనసభ స్పీకరు నిర్ణయించారు.వారికి తాజాగా స్పీకరు నోటీసులు జారీ చేస్తూ ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసారు.అంత ముందు జరిగిన విచారణల్లో ఒక్కదానికి హజరైన రెబల్ ఎంఎల్‌ఏలు నెల నుంచి రెండు నెలలు గడువు అడిగారు.అందుకు స్పీకరు తమ్మినేని అంగీకరించకపోవడంతో రెబల్ ఎంఎల్‌ఏలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి విక్రమరెడ్డి, మేకపాటి చంద్రశధేఖరరెడ్డి, ఉండల్లి శ్రీదేవిలు గత నెల విచారణకు హజరై గడువుకు అడిగారు.ఈ నడుమ వారు హైకోర్టు ఆశ్రయించి స్పీకరు నోటీసులపై స్టే అడిగారు.హైకోర్టు వారి పిటిషన్‌కు స్వీకరించినా,,స్టే ఇవ్వలేదు.ఈ క్రమంలో ఈ నెల 5వరకు రెబల్ ఎంఎల్‌ఏలకు స్పీకరు అవకాశం ఇచ్చారు.ఈ నెల 8న ఒక పర్యాయం,11న ఒక పర్యాయం విచారణకు అవకాశం కల్పించారు.

## నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణం

గాజువాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని స్టీల్ సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు. రామస్వామిలు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 9గం.కు విశాఖ స్టీల్‌ప్లాంట్ లోని కోకో ఓవెన్ విభాగంలో నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుందని వారు అన్నారు. దీనికి ప్రధాన కారణం అత్యంత ప్రమాదకరమైన ఆయిల్ ఉన్న ప్రదేశంలో వెల్డింగ్ పని చేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని వారు అన్నారు. దీనిలో యాజమాన్యం నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు.

మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి పేకమేడలా కుంగిపోయి తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసే ఐరావతంగామారింది. ఇక మల్లన్న సాగర్ కథంపై భూకంప జలఖడ్గం వేలాడుతోందని ఎన్‌జిఆర్ఐ అధ్యయనాన్ని కాగ్ వెల్లడించింది. కొమరవెల్లి మల్లన్నసాగర్ 50టిఎంసిల నీటి నిల్వసామర్థ్యంతో నిర్మించినఅతి పెద్ద రిజర్వాయరు. రూ.6126.80కోట్లతో మల్లన్నసాగర్ నిర్మించారు. ఇంతపెద్ద భారీ నీటిసామర్థ్యం కలిగిన జలాశయం ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం కనీసం అక్కడ భూమిభౌతికస్థితి గురించి అధ్యయనం చేయకుండా దున్నపోతు ఈనిందంటే దొడ్లోకట్టేయ్ అనే చందంగా వ్యవ హరించింది. రిజర్వాయర్ నిర్మించిన ప్రదేశంలో డీప్‌సీటెడ్ వెర్టికలల్ ఫాల్ట్‌ఉందని నేషనల్ జియోఫిజికల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జిఆర్ఐ) ప్రాథమిక అధ్యయనంలో వెల్లడించింది. మల్లన్నసాగర్ జలాశయం 17,600ఎకరాలలో రూ. 7400 కోట్లతో నిర్మించారు. 10.5కిలోమిటర్ల పొడవైన గుట్టలను ఇరువైపుల కలుపుతూ22.6కి.మినిడివితోకట్టతో ఈజలాశయం నిర్మించారు. కట్టనిర్మాణం ప్లస్ 557 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పది టిఎంసిలకు ఒక అంతస్తు చొప్పున ఐదు అంచెలుగాదీనిని నిర్మించారు. బండ్‌లెవల్ 562 మి. ఉంది. జలాశయం పరివాహక ప్రాంతం 75చ. కిలోమీటర్లు వుంటుంది. ఈ జలాశయంలో ఎనిమిది గ్రామాలు ముంపునకుగురైనాయి. జలాశయం ప్రోటోకాల్ పరీక్షలు నిర్మాణనాణ్యత, ఇనుపపిల్లర్లు, మెటల్‌ప్లిల్లరునరాతికట్టడాలు మొదలైన అంశాలను ఐఐటి హైదరాబాద్, ఓయు ప్రొఫెసర్ల ఎక్స్‌పర్ట్‌కమిటీ విశ్రాంత ఇంజనీర్ అధికారులతో అధ్యయనం చేసి ధృవీకరించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతంలో భూకంపం ప్రమాదం పొంచిఉంది. దినదినగండం నూరేళ్ల ఆయుష్షులా మల్లన్నసాగర్ పరివాహక ప్రాంతం మారిందని అభద్రత ఏర్పడుతోన్నది. మల్లన్నసాగర్‌రిజర్వాయర్‌లో రూ.44.22కోట్లతో ఫీడర్ చానల్ తవ్వేపని చేపట్టారు. 2021లో నీరుసాగర్‌లో నింపడంతో ఫీడర్‌చానల్ మునిగింది. రూ. 63.05 కోట్లు నీటిపాలైనాయి. సుందిళ్ల డిజైన్లలో లోపాలు తెలంగాణసమాజానికిశాపాలుగా మారాయి.

# రాజకీయ ఆటల్లో 'మేడిగడ్డ మేడిపండు'

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

"ఎండమావి నీళ్లు తాగి గుండె మంటలార్చుకోకు ఆశపెంచుకోకు నేస్తం అది నిరాశ స్వాగత హస్తం" వేటూరి అన్నట్లు నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించిన స్వరాష్ట్రంలోనే అరవై ఏళ్ల వలస పాలనకంటే పదేళ్ల తెలంగాణీయుల పాలనలో ఎక్కుగా తెలంగాణ దగాపడ్డది. తెలంగాణ ప్రజలు భారత రాష్ట్ర సమితి పాలకుల దొరతనం సహించక చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్ పాలన తెచ్చుకున్నారు. 73రోజుల కాంగ్రెస్ పాలకులు ప్రజాభవన్ కంచెలు బద్దలుకొట్టారు, లాల్‌బహదూర్ స్టేడియంలోనే బహిరంగానే నియామకపత్రాలు పంపిణీచేస్తూ జనరంజక పాలన అందించే ప్రయత్నం చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలకులనుదోషులుగా ప్రజలముందు నిలబెట్టాలనే తాపత్రయంతో కాంగ్రెస్‌ప్రభుత్వం కాళేశ్వరం మేడిగడ్డ వైఫల్యంను గల్లీనుంచి అసెంబ్లీవరకు ఎత్తిచూపుతూ కవ్వించడం మొదలు పెట్టింది. దీనికి ప్రతిగా కృష్ణాయాజమాన్యం బోర్డుకు కృష్ణానదిపై ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని బిఆర్‌ఎస్ ఎదురుదాడితో ప్రజాక్షేత్రంలోకి వచ్చింది. అసెంబ్లీ నుంచి మేడిగడ్డకు ప్రభుత్వం ఉభయసభ సభ్యులను తీసుకెళ్ళి అక్కడి లోపాలను కళ్లకు కట్టినట్లు నిపుణులతో విజిలెన్స్ అధికారులతో వివరించింది. సిబిఐకి మేడిగడ్డ కుంగుబాటు విచారణ అధికారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పర్యటనకు బిజెపి దూరంగా ఉంది. మరోవైపు గోదావరి ఒడ్డున అధికారపార్టీ హడావిడి చేస్తుంటే కృష్ణానది ఒడ్డున బిఆర్‌ఎస్ అదే రోజు నల్లగొండలో బహిరంగసభ నిర్వహించి కెఆర్‌ఎంబికి కృష్ణానదిని అప్పగించేందుకు చేతగాని ప్రభుత్వం ఒప్పుకొందని బిఆర్‌ఎస్ నాయకుడు కెసిఆర్ ఆరోపణలతో మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేయడం చేతకాకపోతే నాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వండి నేనూ నెలరోజుల్లో బాగుచేస్తా అంటూ హరీష్‌రావ్ ముఖ్యమంత్రి సీటుపై మూడోగొంతు విప్పారు. లేదు లేదు నేనేపదేళ్ల సిఎం అంటూ రేవంత్‌రెడ్డి ఖరాఖండిగా తేల్చి చెప్పారు. నేనేపదేళ్ల సిఎం అంటూ రేవంత్, నాకోసారి ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చేయ్ అంటూ హరీష్‌రావు గొంతు విప్పడంతో ఇరుపార్టీల్లో ముఖ్యమంత్రి పదవిపైకన్నెసిన నాయక గణంకు మింగుడుపడటంలేదు. నియామకాలు, నీళ్ల సెంటిమెంట్ వాడుకొని రాజకీయాలు చేయాలనే యావతోనే ఈ రెండుప్రధాన పార్టీలు ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారు. కానీ మేడిగడ్డ వైఫల్యాలను సరిచేయాలని చిత్తశుద్ధిచూపడం లేదు. ఖచ్చితంగా121 రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణను స్పృశించనున్నాయి. మరోవైపు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే పాలనలో చైతన్యంనశిస్తుంది. మేడిగడ్డ మరమ్మతు చేయడానికి పాలకులు చొరవ చూపడంలేదు. కాళేశ్వరంపై ఆధారపడిన ప్రాంత ప్రజలకు ఇది పెనుశాపంగా మారనున్నది.



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమనేత కెసిఆర్ ఉద్యమం సమయంలో రామగుండం నుంచి మంచిర్యాలకు వెళ్తూ గోదావరినది బ్రిడ్జిదాటుతూ నీళ్లకోసం వెతికివెతికి ఎక్కడో వున్న నీటి గుంటలో రూపాయి నాణం వేసేవాడినని తన గత అనుభవం ఎప్పుడు చెపుతూ ఉంటారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక అందులో రూ.1,47,427.41 కోట్లు కుమ్మరించి గోదావరి మాతకు తన భక్తిశ్రద్ధలు ప్రదర్శించాలనుకొన్నాడో ఏమో సంవత్సరానికి 160 టిఎంసి నీటిని గ్రావిటీ ద్వారా 16లక్షల ఎకరాలకు నీళ్లు అందించే తుమ్మిడిహట్టి ప్రాజెక్టు పాతరవేశాడు. పేకమేడల కూలిపోయే మేడిగడ్డను కట్టి కాళేశ్వరమనే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తెలంగాణ ప్రజల గుండెలపై భారంగా మోపారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నుంచి నాలుగు సంవత్సరాలు మొత్తంగా 168 టిఎంసిలు ఎత్తి పోసి మహాఅద్భుతం కట్టానని గొప్పలకు పోయి తెలంగాణ ప్రజలను అప్పులలో ముంచారు. వచ్చే 12ఏళ్లలో నిర్వహణ వ్యయంతో కలిపి రూ.2.66లక్షల కోట్ల రుణభారం తెలంగాణ ప్రజల భరించాల్సి వుంటుంది. రాష్ట్ర ఆర్థికరంగానికికాళేశ్వరం తెల్లఏనుగువలే పెనుభారంగా మారే అవకాశం వుంది. గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాగ్ నివేదిక కూడా స్పష్టంచేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై పెట్టిన ప్రతిరూపాయి పెట్టుబడికి 0.52పైసల వంతు లాభంకూడా లేదని ఇది నిరర్థక ఖర్చుగా కాగ్ తేల్చింది. ఎకరం ఆయకట్టుకు సంవత్సరం నీటిని సరఫరా చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్ రూ.46,364 ఖర్చుచేయాల్సి వుంటుందని కాగ్ కడిగేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం అన్ని పంపులు నడపాలంటే విద్యుత్‌అందించడం ప్రభుత్వంకు సవాల్‌గానే మారే అవకాశం వుండేది. తెలంగాణలో రోజువారి విద్యుత్ వినియోగం 196.06 మిలియన్ యూనిట్లు కాగా అన్ని పంపులు నడిస్తే 203.02 మిలియన్ యూనిట్లు కరెంటు కాలుతుంది. కాళేశ్వరం లక్ష్మీబ్యారేజి క్యాన్సర్ సోకిన రోగివలే నానాటికి శిథిలమై కృషించిపోతున్నది. ఎల్ అండ్‌టి సంస్థ నుంచిసబ్ కాంట్రాక్టు పొందిన సంస్థలుచేసిన నిర్వాకంతో మేడిగడ్డ బ్యారేజికే కాదు యావత్ తెలంగాణ జనం గుండెలకే పగుళ్లు వచ్చాయి. మేడిగడ్డ వద్ద అక్టోబర్ 21న ఏడవబ్లాక్ పియర్ నెంబర్19 వద్ద వచ్చిన పగుళ్లతో ప్రేలుడు శబ్దంతో లక్ష్మీబ్యారేజి కుంగిపోయింది. నీటిపారుదలశాఖ అధికారులు అప్రమత్తమై అందులో నిల్వఉంచిన నీటిని కింద వదలి బ్యారేజిని ఖాళీ చేసినా ఏడవ బ్లాక్ నుంచి క్రమంగా పగుళ్ల పక్కనున్న ఆరు ఎనిమిది బ్లాక్లకు విస్తరిస్తున్నాయి. 22పియర్ నిట్టనిలువుగా చీలిపోయి అందులోంచి స్టీల్‌రాడ్ బయటకు వేలాడుతున్నాయి. మేడిగడ్డ బ్యారేజి వద్ద ఎటుచూసినా నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. ఏదో ఒక పెద్ద భూకంపం సంభవించి సిస్మోగ్రాఫ్ తరంగాలు అతి తీవ్రంగా వ్యాప్తి చెంది రిక్టర్‌స్కేల్‌పై ఎనిమిదికి మించడంతో ఈ విధ్వంసం సృష్టించబడిందా?లేక ఏదైనా శత్రు దేశం చిన్న జలాంతార్గమితో బద్దలు కొట్టడంవల్ల ఈ రీతిలో విధ్వంసం జరిగిందా అనే భావన అక్కడ చెల్లాచెదురుగా పడి వున్న సిమెంట్ దిమ్మెలు చూస్తే అనిపించక మానదు. రాజకీయ దురుద్దేశ్యంతో తుమ్మడిహట్టి నుంచి ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు స్థలమార్పిడి చేసి రికార్డులను సృష్టించడానికి గత పాలకులు పాకులాడినారు కానీ ముందు ముందు జరగబోయే అనర్థం గుర్తించలేదు. మేడిగడ్డ వద్ద ఇప్పటికి 6బ్లాక్ సెకాంట్‌పైల్ పియర్స్ చీల్చుకొంటు నీళ్ల ఉబికి వస్తున్నాయి. గోదావరి నీటి ప్రవాహనం నిలిపిపెట్టేందుకు సెకాంట్‌పైల్ విధానంలో మేడిగడ్డ ప్రాజెక్టును నిర్మించారు. సెకాంట్‌పైల్ వాడిన స్టీల్‌బార్‌లు, బీమ్‌లు మేడిగడ్డ బ్యారేజిలోని పియర్స్ యాంకర్ల అదనపు పార్శ్వలకు మద్దతు అందించడంలో పూర్తిగా విఫలమైనాయి. దీనితో ఏదైతే గోదావరి నీటి ప్రవాహాన్ని నియంత్రించాల్సిన నిర్మాణాలున్నాయో వాటి నుంచి నీరు ఉబికివస్తున్నది. మేడిగడ్డ రిజర్వాయర్‌లో నీటినిల్వలేని ప్రస్తుత పరిస్థితిలోనే నీరు పియర్స్ నుంచి ఉబికి వస్తుంటే అందులో0.5 టిఎంసి నీటిని నిలిపి వుంచితే ఈపాటికి మేడిగడ్డ పేకమేడలా కూలిపోయి వుండేదేమో. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటి అధికారులు కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ అధికారులను అప్రమత్తంచేసి మొత్తం నీటిని ఖాళీ చేయించడంవల్ల డ్యామ్ స్ట్రక్చర్ దెబ్బతినకుండా ఇప్పటికి నిలబడింది. ఇప్పటివరకు మేజర్ క్రాక్ 20పియర్‌లో మాత్రమే ఉందని విజిలెన్స్ అధికారులు గుర్తించినారు. అయితే అక్కడ క్షేత్రస్థాయిలో చూస్తే 22పియర్ నిట్టనిలువగా బీటవారి పగుళ్లతో రెండుగా చీలిపోయింది. 11 పియర్ నుంచి 22 పియర్ వరకు స్టీల్‌రాడ్ తేలి నెర్రెలు వారి ఏడో బ్లాక్‌పూర్తిగా శిథిలమైంది. ఎల్‌అండ్ టిసంస్థ ఏడు, ఆరు, ఎనిమిది బ్లాక్‌లు సబ్ కాంట్రాక్టర్ నిర్మించారని విజిలెన్స్‌ప్రాథమిక నివేదిక పేర్కొంది. కాళేశ్వరం ఎత్తి పోతల పథకంలో డిజైన్‌లో లోపాలు వల్ల2019లో వరదనీరు రాగానే గేట్లుఎత్తి దిగువకు వదిలి వేయగానే అన్ని బ్యారేజిలలోని ఆర్‌సిసి వియరింగ్ కోట్, సిసి కర్టెన్ వాల్స్, బ్యారేజిలో ఉన్న దిగువన ఉన్న సిసి బ్లాకులు కొట్టుకు పోవడం వల్ల రూ.180.39 కోట్లు నష్టం వాటిల్లింది. లాంచింగ్ ఆప్రాన్ సిసిబ్లాక్‌లు డిజైన్‌లో లోపం వల్ల నీటి ప్రవాహ వేగానికి తట్టుకోలేక దెబ్బతిన్నాయి. డిజైన్ ప్రకారం పనులు చేశామని దీనికి తాము కారణం కాదని తరువాత పనులకు రూ.476.03 కోట్లతో పనులుప్రతిపాదించారు. మేడిగడ్డ నదిగర్భంలో ఉన్నది కనుక అది పేక మేడలా కులినా నీరు నది నుంచి సముద్రంలోకి వెళ్ళి కలుస్తుంది. అదే జనవాసాల్లో ఉన్న మల్లన్నసాగర్ నిర్మాణాలలో నాణ్యత లోపిస్తే.? ●

విశ్లేషణ

రైతు దండు మళ్లీ కదిలింది. పంజాబ్, హర్యానా సరిహద్దులతోపాటు ఢిల్లీలోని పలు ప్రాంతాలు కూడా రైతు ఆందోళనలు, పోలీసులు తీసుకొన్న అణచివేత చర్యలతో అట్టుడికాయి. రెండు సంవత్సరాల క్రితం ఎటువంటి ఉద్రిక్తత ఏర్పడిందో, అంతకు మించిన సంక్షోభ వాతావరణం మళ్లీ తొంగిచూసింది. గత మంగళవారం రైతుల 'ఛలో ఢిల్లీ' ఆందోళన మొదలైనప్పటి నుంచి కేంద్రంలోని పాలకులకు, ఢిల్లీ పాలకులకు కంటిపైకి కునుకు రాకుండాపోయింది. మంగళ, బుధ, గురువారాలు మూడు రోజులు రోడ్‌రోకోలు, రైల్ రోకోలు, శుక్రవారం (16,ఫిబ్రవరి) గ్రామీణ భారత్ బంద్‌తో ప్రజాజీవనం కూడా చాలావరకు స్తంభించింది. సరిహద్దులోని శంభు, ఖనౌరీల వద్ద వేలమంది రైతులు ఒకవంక, పోలీసులు మరోవంక మొహరించడంతో దేశ సరిహద్దుల్లోని యుద్ధ వాతావరణం కనిపించింది. ఎక్కడికక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లు, సాయుధ పోలీసులు, వారిని లెక్క చేయకుండా ముందుకు సాగడానికి ప్రయత్నించిన రైతు దండుతో తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులేర్పడ్డాయి. దేశంలోని అందరి దృష్టి కూడా ఈ ఆందోళన పైనే కేంద్రీకృతమయింది. గురువారం కేంద్ర ప్రభుత్వం కొందరు మంత్రులను చండీగఢ్‌కు పంపించి రైతు నేతలతో చర్చలు జరిపే ప్రయత్నం చేసింది కానీ, రైతు సంఘాలు తమ డిమాండ్లపైనే పట్టుపట్టడంతో మళ్లీ అదే ప్రతిష్టంభన ఏర్పడింది. మంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద్‌రాయ్, పంజాబ్ సిఎం భగవంత్‌మాన్, రైతు సంఘాల నేతలు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్, శర్వాన్‌సింగ్, పంథేర్‌లతో సుదీర్ఘంగానే చర్చించారు కానీ, అవి కొలిక్కి రాలేదు. భారతీయ కిసాన్ యూనియన్, మరికొన్ని సంఘాలు కలిసి జరిపిన రైల్‌రోకో ఆందోళన చాలా అలజడి సృష్టించింది. ఆ సమయంలోనే చర్చలు కూడా సాగాయి. విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్న సమయంలో ఈ రకమైన అవాంఛనీయ పరిస్థితులేర్పడడం అందరిలోను మరింత ఆందోళనను పెంచింది. ఈ దశలో రాజకీయ పార్టీల జోక్యం మరింత పెరగడంతో రైతుల ఆందోళన మరింత ఉద్రిక్త

పంజాబ్, ఢిల్లీ

# 'దండు' యాత్ర..

**ఎ.వి.వి ప్రసాద్**

పరిస్థితులను సృష్టించగలదనే అనిపించింది. హర్యానాలోని ఏడు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు, బల్క్ ఎంఎంఎస్ పోస్టులపై కూడా నిషేధం విధించారు. పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా ఇంటర్నెట్ సేవలను ప్రభుత్వం నిలిపివేసింది. 17రైతు సంఘాలకు చెందిన కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొనడంతో ఈ దఫా ఆందోళన మరింత అలజడిని సృష్టించిందనే చెప్పాలి. ఒకవంక లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండగా, ఈ ఆందోళన ఇప్పుడు మళ్లీ ఎందుకు మొదలైంది, దీనికి కారణం ఎవరు అనేది పరిశీలించవలసి ఉంది. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలనీ, దానికి చట్ట బద్ధత కల్పించాలన్నది రైతుల ప్రధానమైన డిమాండ్. ఈ డిమాండ్‌తో పంజాబ్, హర్యానా రైతు లేగాక ఇతర రాష్ట్రాల రైతులు కూడా గతంలో పలుమార్లు ఆందోళనలు జరిపారు. అప్పట్లో కేంద్రం ఇచ్చిన హామీలతో వారు వెనక్కి తగ్గే వారు. కానీ ఈ ప్రధాన డిమాండ్ మాత్రం నెరవేరకపోవడంతో వారు మళ్లీ ఆందోళనలకు దిగారు. దీనికి మరో నేపథ్యం కూడా ఉంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన 'న్యాయ్ జోడో యాత్ర'లో భాగంగా గతవారం చత్తీస్‌గఢ్ లోని అంబికా పూర్‌లో పర్యటిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయ ఉత్పత్తులకు ప్రకటించే కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను చట్టబద్ధం చేస్తాం' అంటూ ప్రకటించడంతో తేనెతుట్టె మరోసారి కదిలింది. స్వామినాథన్ కమిషన్ సూత్రం ప్రకారం తమ విధానం ఉంటుందని రాహుల్, ఖర్గేలు ఇద్దరూ ప్రకటిం చిన కొద్ది గంటలలోనే కొన్ని రైతు సంఘాలు తమ ఆందోళన కార్యాచరణను ప్రకటించాయి. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ చేసినా ప్రకటనకు దేశవ్యాప్తంగా పెద్ద స్పందన ఏదీరాక పోయినా, పంజాబ్, హర్యానా రైతులను మాత్రం ఎక్కువగా కదిలించింది. నిజానికి దక్షిణాది రాష్ట్రాలు, కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో కూడా రైతు సంక్షేమం కోసం చాలారకాల పథకాలే అమలు జరుగుతున్నాయి. దాదాపు 90శాతం రైతులకు వాటి వల్ల తగినంత లబ్ధి చేకూరుతోంది కూడా. రైతు భరోసా కోసం ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల లో వేలకోట్లు ఖర్చు చేస్తున్నారు. పంట సాయం అందిస్తున్నారు. కేంద్రం కూడా ఎన్నో విధాలుగా రైతులను ఆదుకొంటోంది. గతంలో కంటె రైతు సంక్షేమానికి ఎన్నో చర్యలు దోహదపడుతున్నాయి. అయితే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కేంద్రం కల్పించవలసి ఉండడంతో రైతులు తరచుగా ఢిల్లీపై దండెత్తుతున్నారు. ఆ డిమాండ్‌కు చట్టబద్ధత కల్పిస్తే ఖజానా ఖాళీ అవుతుందని కేంద్రం భావిస్తోంది. రైతు రుణాల మాఫీ, సమగ్ర పంటల బీమా, ఉచిత విద్యుత్ సరఫరా, పనిముట్లు, ఎరువుల సబ్సిడీ, ఇంకా ఎన్నో రకాల రాయితీలు ప్రస్తుతం రైతులకు లభిస్తున్నాయి. కానీ కనీస మద్దతు ధర విషయంలోనే తగిన న్యాయం జరగకపోవడంతో అది మళ్లీ మళ్లీ రైతు ఆందోళనలకు కారణమవు తోంది. ఈ ఆయుధాన్ని కాంగ్రెస్ తనకు అను కూలంగా వాడుకోవాలని ప్రయత్నించడంతో రైతు ఆందోళనలు రాజకీయం రంగును కూడా పులుముకొంటున్నాయి. రాష్ట్రాల జాబితాలో ఉన్న వ్యవసాయాన్ని కేంద్రం ఉమ్మడి జాబితాలో చేర్చితే కొంతవరకు మెరుగైన ఫలితాలు కనిపించవచ్చు. ఏదిఏమైనా రైతుల డిమాండ్‌ను కేంద్రం సానుభూతితో పరిశీలించి సానుకూల పరిష్కారాన్ని కనుగొనవలసి ఉంది. ఎన్నికలు వస్తున్నవేళ ఈ ఆందోళనలు ముదిరితే అవి ప్రతికూల ఫలితాలనిస్తాయనడంలో సందేహం లేదు. అందువల్ల ఈ సమస్యను పరిష్కరించ డానికి కేంద్రం అధిక ప్రాధాన్యత నివ్వవలసి ఉంది. ●



రైతుల ఆందోళన

దేశం

రష్యా

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ఎదురేలేదని భావిస్తున్న తరుణంలో తనను నిలువునావణికించిన ప్రతిపక్ష నేత దూకుడుకు పుతిన్‌సైతం నిలువెల్లా కంపించిపోయాడంటేఅతని సత్తా పటుత్వం మాటల్లో చెప్పలేనిది. అలాంటి వ్యక్తి బయటతిరిగితే ఎప్పటికైనాతనకు పదవీ గండం, రాజకీయ భవిష్యత్తుకు ముప్పు ఉంటుందనే భావించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అప్పటినుంచి ఏదో ఒకరకంగా ప్రతిపక్షం గొంతు నొక్కివేసేందుకే ప్రయత్నిస్తున్నాడు. ఓపక్క హక్కులసంఘాలు, మానవహక్కుల పరిరక్షణ సంస్థలు, అభ్యుదయవాదులు ఈ ప్రతిపక్ష నేతను జైలులోపెట్టడంపై భారీఎత్తున ధ్వజమెత్తినప్పటికీ పుతిన్ అణువంతు కూడా చలించలేదు. ప్రధాన ప్రతిపక్ష నేతగా రష్యాలోనేకాకుండా దేశవిదేశాల్లో పేరుప్రఖ్యాతులు సంపాదించిన అలెక్సీ నవాల్నిపై నమోదుచేసిన లెక్కలేనన్ని కేసులు, సుదీర్ఘకాలం జైలుజీవితం వల్ల చివరకు ప్రతిపక్షనేత అత్యంతకఠినమైన జైలులోనే కన్ను మూసారు. రష్యాచరిత్రలో ప్రతిపక్షానికిఇదొకచీకటి అధ్యాయమే అనిచెప్పాలి. ఇప్పటికే మరో రెండు పర్యాయాలు తానే అధ్యక్షుడుగా కొనసాగేందుకు వీలుగా పుతిన్ రష్యా రాజ్యాంగాన్ని కూడా సవరించుకుని తిరుగులేని నేతగా కొనసాగుతున్నారు. అడ్డువచ్చినవారిని తొలగించుకోవడం లేదా వదిలించుకోవడం అనేది పుతిన్‌కు వెన్నతోపెట్టిన విద్య. ఇటీవలే పుతిన్‌కు అత్యంత విధేయుడుగా కొనసాగినప్రైవేటు సైన్యం వాగ్నార్ అధిపతి యెవగిని మరణంకూడా ఇదే కోవలోకి వస్తుందని ఇప్పటికీ చెపుతుంటారు. మరోపక్క ఎన్నికలుసమీపిస్తున్న తరుణంలో అసలు అధికారపక్షానికి ఎదురుపడి పోటీచేసేందుకు సైతం వీలులేకుండా రష్యాలో విపక్షాన్ని కనిపించకుండా దూరంచేసారని చెపుతారు. అధికారపక్షం దమననీతినితన టెలిగ్రామ్‌ఛానల్‌లో ఎండగట్టి ప్రజలను చైతన్య పరచడంతో ఇప్పుడు నవాల్నిపై పుతిన్ ఫోకస్ పెంచారని చెపుతారు. ఒక లాయర్‌గాను, ఒక పత్రిక సంపాదకునిగాను, టెలిగ్రాంఛానల్ అధినేతగాను పుతిన్ ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడమే కాకుండా పాలనాపరమైన లోపాలను ఎండగడుతూ వచ్చాడు. అతని ఛానల్, ప్రసంగాలకు ప్రభావితులైన జనం రోడ్లపైకి రావడం, నిరసన ప్రదర్శనలు సైతం భారీ ఎత్తున చేపట్టడంతో

# అస్తమించిన రష్యా విపక్ష వాణి

**గన్ని మోహన్**

పుతిన్‌కు సుతరాము రుచించలేదు. ప్రతిపక్ష వాణిని నొక్కివేసేందుకు అనువైన చట్టాలను కూడా రూపొందించి ప్రజలపైకి ప్రతిపక్షాలపైకి వదిలాడు. ఇలా ఎన్నినల్లచట్టాలను విపక్షం పైకి తెచ్చినా నవాల్ని మాత్రం అదరలేదు. బెదరలేదు. 1976 జూన్‌నాల్గవ తేదీ మాస్కోకుపశ్చిమంలోని బుటిన్ గ్రామంలో జన్మించిన నావల్నీ తదనంతరం ఓబ్నిన్స్కలో పెరిగారు. 1998లో మాస్కోలోని ఫ్రెండ్‌షిప్ ఆఫ్ పీపుల్స్ వర్సిటీనుంచి న్యాయశాస్త్రంలో పట్టభద్రుడయ్యారు. ఆయన భార్య పేరు యూలియా, ఇద్దరు పిల్లలుకూడా ఉన్నారు. రష్యాప్రతిపక్షంలో అత్యంతప్రముఖునిగా ఎదిగి పుతిన్‌కు పక్కలో బల్లెంగా మారారు. రానురాను నావల్నిని అంతమొందించేకుట్రలు సైతం జరిగాయని చెపుతారు. అందుకు తగినట్లుగానే 2020 ఆగస్టులో అలెక్సీపై విషప్రయోగంజరిగింది. రష్యా ప్రమాదకర విషరసాయనం నోవిచోక్ అనే విషరసాయనాన్ని ఆయనపైప్రయోగించడంతోస్పృహ కోల్పోయారు. ఈ వ్యవస్థ ప్రయోగంతో నాడీమండలంపై ప్రభావితమై మెల్లగా మరణానికి దారితీస్తుంది. సైబీరియానుంచి మాస్కోకు తిరిగివస్తుండగా ఈ ప్రయోగం జరిగితే వెంటనే జర్మనీకి తరలించారు. 2021లోనే జర్మనీనుంచి తిరిగి వచ్చి మాస్కోఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే నావల్నిని అరెస్టుచేసి కేసులు నమోదుచేసారు. విచారణల పేరిట ఆయన్ను ఏళ్లతరబడి జైలులోనే కొనసాగించారు. చివరకు ఆయనపై 19 ఏళ్ల జైలుశిక్ష వేసారు. అలాగే74వ సంవత్సరం వరకూ జైలు జీవితంనుంచి విముక్తిలేని విధంగా ఆయనపై కేసులునమోదుచేసారు. ఆయనకు ఇచ్చిన బెయిల్ షరతులు ఉల్లంఘించారని ముందు రెండున్నరేళ్లు జైలులో పెట్టారు. తర్వాత మోసం కోర్టు ధిక్కారం కింద మరోతొమ్మిదేళ్ల జైలుశిక్షపడింది. ప్రతిపక్షనేతలను పుతిన్‌సర్కారు ఇదేవిధంగా అణిచివేస్తున్నసమయంలోనే నవాల్నిపై కేసుల విచారణప్రారంభమైంది. ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభమైనాకా ప్రతిపక్షం ఎక్కడ బలపడుతుందోనని అందరినీ అరెస్టులుచేయడం, లేదా దేశ బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకోవడంతో ప్రతిపక్షం ఊసేలేకుండాపోయింది. ఒకదశలో అయితే నవాల్నిపై ఏకేసు ఎందుకునమోదుచేసారో కూడా చెప్పనిపరిస్థితులున్నాయి. అదేవిధంగా ఆయన విచారణను ఎదుర్కొంటూవస్తూనే ఉన్నారు. జర్మన్ నాజీవ్యవస్థను రష్యాలోప్రచారంచేస్తూ ప్రోత్సహిస్తున్నారన్న బలమైన ఆరోపణలు ఆయనపై నమోదుచేసి మొత్తంగా 19ఏళ్లజైలుశిక్ష వేసే విధంగా కేసులు బలంగా నమోదుచేయడంతో చివరకు జైలు జీవితంలోనే విపక్షనేత అస్తమయమైంది. నావల్నీపై వచ్చిన డాక్యుమెంటరీ ఈఏడాది ఉత్తమ చిత్రంగా గెలిచింది. యాంటికరప్షన్ ఫౌండేషన్ సంస్థ బహిర్గతంచేసిన పలు పుతిన్ వ్యతిరేకఅంశాలు విస్తృత ప్రచారంలోకిరావడంతో పుతిన్‌ప్రభుత్వం నావల్నీసంస్థను అతివాద సంస్థగా పేర్కొంటూ నిషేధం విధించింది. ఈదశలోనే అలెక్సీ మిత్రులు భద్రతాధికారుల ఒత్తిళ్లకు లొంగిపోయారు. సంస్థ మాజీ హెడ్ ఇవాన్ జ్దానోవ్, ప్రముఖ న్యాయవాది లియుబోవ్‌సోబోల్ సహా కొందరు దేశాన్నే వీడివెళ్లిపోయారంటే పుతిన్ అణిచివేత ఏస్థాయిలో అమలైందో తెలుస్తుంది. నావల్నీ కార్యాలయాల్లో చాలామంది ఇప్పటికీ విదేశాల్లోనే ఉంటున్నారు. తీవ్రస్థాయిఅభియోగాలు నమోదుచేసి నావల్నీని మెలెఖోవోనుంచి ఉత్తర రష్యాలోని యామెలో నెనెట్స్ జిల్లాలోని పోలార్ వూల్ఫ్‌కాలనీగా పేరున్న ఖార్ప్‌ఐకె-3 పీనల్‌కాలనీ జైలుకు తరలించారు. గత ఏడాదిచివరిలోనే తరలించినప్పటినుంచే నావల్నికి ఇక తనమరణం సమీపిస్తున్నదని తెలిసిపోయింది. చివరికి జైలులోనే ఈ పోరాటాల వీరుడుఅస్తమించాడు. ఇప్పుడు పుతిన్‌సర్కారునవాల్ని మరణంపైఏరీతిన భాష్యం చెపుతుందన్నదేఅంతుబట్టనిప్రశ్నగానిలుస్తోంది. ●



అలెక్సీ నవాల్ని

# తిరోగమనంలో తయారీ రంగం, వ్యవసాయంపై భారం

**బి.లలితానంద ప్రసాద్**

కొంతకాలంగా మనదేశంలో 'ఆత్మ నిర్భర భారత్' మేక్ ఇన్ ఇండియా' 'స్టార్టప్' పేర్లతో భారీ ఎత్తున తయారీ రంగంపై దృష్టి కేంద్రీకరించినట్లు కనిపిస్తోంది. కానీ వాస్తవంలో అది 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్నట్లు ఉంది. ఇందుకు కారణాలు అనేకం. వాటిలో ప్రముఖంగా పరిగణించవలసినది ఆ రంగం ఎదుర్కొంటున్నటువంటి కార్మిక సంస్థ, 2020 కరోనా 19 మహమ్మారి కాలంలో స్వగ్రామాలకు తరలి వెళ్లన కోట్లాది కార్మికులు తిరిగి వస్తారని, అత్యంత సులువుగా తిరిగి పారిశ్రామిక ఉత్పత్తి పూర్వ స్థాయిని అందుకుంటుందని అంతా ఎంతగానో ఆశించారు. తద్వారా ఒక పెద్ద పారిశ్రామిక దేశంగా ఆవిర్భవించాలని కోరుకున్నాం. ఆశలన్నీ అంతకంతకు నిరాశలయ్యే పరిస్థితులు దాపురించిన పరిస్థితి ఆందోళనకరం. దీనికి బదులుగా గత నాలుగు సంవత్సరాలలో వ్యవసాయ కార్మికులు 60 మిలియన్లు పెరిగారు. దీనికి పనికి ఆహార పథకాలు, ఆహార పంపిణీలు కొంత దోహదపడ్డాయి. కోట్లాది మంది ఆకలి తీరుతుంది వీటి ద్వారా. ప్రభుత్వ గణాంకాల ప్రకారం కూడా 2017-18 నంచి 2022-23 మధ్య తయారీ రంగపు శ్రామిక శక్తి 12.1 శాతం నుండి 11.4 శాతానికి పడిపోయింది. దీన్ని బట్టి కరోనాకు ముందే ఈ మార్పు ప్రారంభమైనట్లు అర్థమవుతుంది. 1994లో ఒక కోటి రూపాయలు కుటుంబ సంస్థలు పెట్టుబడిపెడితే లభించిన ఉద్యోగాలు 33 కాగా అవి 2015నాటికి 8కి దిగజారాయి. అదే విధంగా సంఘటిత రంగంలో కూడా కుటుంబ నిర్వహణ సంస్థలలో అప్పుడు కోటి రూపాయల పెట్టుబడికి 4615 ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక 2017 నాటికి 702కి తగ్గిపోయాయి. అదే పెట్టుబడికి ఇవి క్రమేపీ మారుతున్న పరిస్థితులకు దర్పణం. ఇదిలా ఉంటే దీని ప్రభావం పారిశ్రామిక రంగంపై అపారంగా చూపింది. వారికి కావలసిన కార్మికులు లభించడంలేదు. కార్మికులు కొరతతో పారిశ్రామిక రంగంలో వారంతా కొట్టుమిట్టాడుతున్నారు. 'ఇది గ్రహణం పట్టడం లాంటిది. మిలియన్లకొలది కార్మికులు వెనక్కి వ్యవసాయానికి మరలిపోతున్నారు'అన్నాడుఆర్థికవేత్త. విజిటింగ్ ప్రొఫెసర్, యూనిర్సిటీ ఆఫ్ బాత్ వారి విశ్లేషణ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ డేటా తేల్చేది వ్యవసాయ శ్రామిక శక్తి 2019 నుంచి పెరుగుతుందని. కానీ మన ఆర్థిక వ్యవస్థలో చట్రంలో జరుగుతున్నది వాస్తవంలో విరుద్ధం తిరోగమనం. ఇది అనేకమంది ఆర్థికవేత్తలు అంచనాలకు పూర్తిగా భిన్నం. వారంతా మనదేశం జీడీపీ వృద్ధిలో అనేక పెద్ద దేశాలను అధిగమిస్తుందని అంచనా వేశారు. మనదేశంలో 140కోట్లకు పైగ అత్యధిక జనాభాతో చైనాని మించింది. తలసరి ఆదాయం మాత్రం2004 డాలర్లతో మన పొరుగున ఉన్న కేవలం అర్ధశతాబ్దం క్రితం మాత్రమే ఏర్పడ్డ బంగ్లాదేశ్‌కన్నా తక్కువ. చైనాలో అసంఖ్యాకంగా శ్రామికులు ఫ్యాక్టరీలకు తరలి వెళ్లారు. అది అక్కడ వారి జీనవ ప్రమాణాలు మెరుగుదలకు అన్ని విధాల తోడ్పడింది. దీనికి బదులు ఇక్కడ అపరిపక్వముగా పారిశ్రామికీకరణ దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ కారణంగా మనదేశం అధిక జనాభా వల్ల కలిగే ప్రయోజనం పొందలేకపోతుంది. ఒకపక్క తీవ్ర నిరుద్యోగం, తగినంతగా లేని ఉపాధి అవకాశాల కొరత, దీని అర్థం చైనా శ్రామిక అధికఉత్పత్తి అక్కడి వినిమయం పెంచడంతోపాటు ప్రపంచ ప్రజలందరికీ కావలసినవన్నీ అతి తక్కువ ధరలకే అందించగలిగింది. అదే రీతిలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో శక్తివంతమైన పాత్ర పోషించే అవకాశాలు వారికి ఎంతవరకు ఉంటాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మన ప్రధాని కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తానని పలుమార్లు అనేక వాగ్దానాలు చేశారు. కొందరు ఆయన తరహా ఆర్థిక విధానంలో పన్నులు ఎగవేతను అరికట్టాలని, అందుకు తగిన చర్యలను చేపడతారని ఆశించారు. కానీ ఏమీ జరగడం లేదని వారు ఇప్పుడు ఆరోపిస్తున్నారు. ఆర్థికవేత్తలు, ఫ్యాక్టరీ యజమానులు చెప్పిన ప్రకారం ప్రభుత్వ ఆహార పథకం (ప్రపంచలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం) పరిస్థితిని తలక్రిందులు చేస్తుంది. గ్రామాలకు వెళ్లిన వారు అనేకులు అక్కడే ఉండిపోయారు. దీనిపై ప్రధాని కార్యాలయం స్పందించడంలేదని 'వాల్‌స్ట్రీట్ జర్నల్' పేర్కొంది.



కరోనా కాలంలో మనదేశంలో నెలకు 11 పౌండ్ల బియ్యం గాని గోధుమలు కాని లాక్‌డౌన్ కారణంగా ఉపాధిపోయిన వారికి అందించింది. దీనికింద ఎనిమిది వందల మిలియన్ల ప్రజలు ప్రయోజనం పొందారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపంలో ఉండడంతో ప్రభుత్వం ఈ పథకం మరో ఐదు సం॥లు కొనసాగిస్తామని చెప్పింది. దీని వ్యయం 145 బిలియన్ల డాలర్లు. వ్యవసాయ క్షేత్రాల్లో పని చేసేవారు 2005నుండి తగ్గటం ప్రారంభమైంది. అది చివరికి 2019 తొలినాటికి 200మిలియనక్లు చేరింది. ఆర్థిక వేత్త మల్హోత్ర లెక్కల ప్రకారం పెరగటం మొదలై 260 మిలియన్లు అయింది. ఈ సంఖ్య రెండు దశాబ్దాల క్రితం వ్యవసాయ కార్మికుల అత్యధికంగా గల సంఖ్యకు పెద్ద దూరంలోలేదు. వారిలో అనేకులు కూలీలుగా కాక తమ సొంత కమతాల్లో పని చేసేవారు. ఇదే కాలంలో పట్టణాలు, బస్తీలలో ఉపాధికి అవకాశాలు దాదాపు 9 మిలియన్లు తగ్గిపోయాయి. ఇక్కడ గమనించవలసింది ఈ గ్రామీణఉపాధి పెంచే ప్రయత్నాలు పెరుగుదల అంతా ఒకప్రక్క ప్రధాని కొర్పొరేట్ రంగానికి ఉదారంగా బిలియన్ల కొలది రాయితీలు ఇవ్వడం ప్రారంభించినప్పటి నుండి అనేక కీలక అంశం. ప్రస్తుతం బడ్జెట్లో కూడా కొర్పొరేట్ టాక్స్ 30 నుండి 22 శాతానికి తగ్గించారు. వారి వైఖరి చాటుకున్నారు. అందుకు వారు చెప్పే వివరణ, చైనా, అమెరికా సంబంధాలలో ఘర్షణ కారణంగా చైనా నుండి ఇక్కడికి పరిశ్రమలు తరలివస్తాయనేది అయితే ఆర్థివేత్తలు చెప్పేది భిన్నం కావడం విశేషం. వారి ప్రకారం ఈ ప్రభుత్వ రాయితీలు అన్ని ఎలక్ట్రానిక్స్, ఫార్మా కంపెనీలు మాత్రమే ఎక్కువగా ఉపయోగించుకుంటున్నాయి. వాటిలో ఉపాధిఅవకాశాలు మెరుగుపరిచే పరిస్థితులు అంతంత మాత్రమేనని. ఈకారణాలలో ప్రపంచబ్యాంకు ప్రకారం మన జీడీపీలో తయారీ రంగం వాటా రెండు దశాబ్దాల నాటి 17శాతం 2022లో 13శాతంకు దిగజారింది. 2022లో కాబట్టి మనదేశంలో తయారీరంగం ఇప్పటికి ప్రధాని అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపాధి పొందిన వారు 5 మిలియన్లు మాత్రమే మొత్తం 65 మిలియన్లలో తయారీ రంగం ఉపాధి అవకాశాల వెసులుబాటు గమనించదగినది. ఒక ప్రక్క కేంద్ర బ్యాంకు ఈమార్చితో ముగిసే ఆర్థిక సంవత్సరం జిడిపి ఏడుశాతం అంటున్నా అందుకు ఐటి, ఆర్థిక సేవాసంస్థలు కారణంగా మాత్రమే. అవి ఉద్యోగ అవకాశాలు అంతగా పెంచేవి కానుటువంటివి. మన తయారీ రంగం జిడిపి వాటా రెండు దశాబ్దాలు నాటికి 17 శాతం కాగా ఇప్పుడు అది 13 శాతంకు దిగజారింది 2022లో. ఇదిలా ఉండగా తాజా బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి కేటాయింపులు కేవలం 1.2లక్షల కోట్లు మాత్రమే ఇది మొత్తం ప్రతిపాదితన బడ్జెట్ 47.66కోట్లు కాగా అందులో వ్యవసాయానికి ఇచ్చింది కేవలం 2.4 శాతానికి పడిపోయింది. అదే తామాషాలో వ్యవసాయానికి మొత్తం బడ్జెట్లో ఉండాల్సిన వాటా శాతంతగ్గింది. ఇది 2022-23 సంవత్సరం 4.26 శాతం ఉంటే అది ఇప్పుడు దాదాపు సగానికి తగ్గింది. ఇదే సమయంలో మన రక్షణరంగానికి ఈ బడ్జెటట్లో 6.2 లక్షల కోట్లు కేటాయించారు. ఇది మన ప్రాధ్యాన క్రమాలకు అద్దం పడుతుంది. మొదటిది మనందరికీ వేళకు ఇంత అన్నం పెట్టి ఆకలి తీరుస్తుంది. ఇక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ పరిణామక్రమం పరిశీలిస్తే అవి తొలుత వ్యవసాయం నుండి పారిశ్రామీకరణ దిశగా ఎదిగి సేవారంగానికి విస్తరించాయి. తద్వారా అక్కడ వివిధరూపాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి. దానితో సహజంగానే అక్కడ ప్రజలకొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయి. ఒక నమూనా మిగిలాయి. పైన పేర్కొన్న రీతిలో కాకుండా ఇక్కడ మనకు దీనికి విరుద్ధంగా పయనించడం ఎంతైనా శోచనీయం. వాటి ఫలితాలు కూడా తదనుగుణంగానే ఉండటానికి ఆస్కారం ఉందని ఆలోచనాపరులు ఆందోళన చెందుతున్నారు. పైపెచ్చు అసలే యాంత్రీకరణతో వ్యవసాయ కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉంది. వారికి పులిమీద పుట్రలా పట్టణాల నుండి తిరిగివచ్చిన వారికి అక్కడఉపాధి అవకాశాలు దుర్లభంగా మారతాయి. అలాగే నివాస సదుపాయాలు ఆయాకుటుంబాలలో ఒత్తిడిని పెంచుతాయి. వెరసి వారి కష్టాలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతాయి. సంపన్న ఆర్థిక వ్యవస్థకు గల దేశాలకు అతీతంగా మనదేశం తిరిగి బయలుదేరిన చోటుకే వస్తుండటం విచారకరం. ●

# విశ్వాస పరీక్షలో గెలిచిన కేజ్రీవాల్..

## 2029 నాటికి 'బిజెపి విముక్త భారత్': అసెంబ్లీలో ఢిల్లీ సిఎం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఢిల్లీ ముఖ్యమంత్రి.'ఆప్' అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస పరీక్షలో గెలు పొందారు.ప్రభుత్వంపై శుక్రవారం విశ్వాస తీర్మానాన్ని ఆయన స్వయంగా ప్రవేశపెట్టగా, శనివారం సభలో చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో మూజువాణి ఓటుతో ఆయన విశ్వాసం పొందారు. ఓటింగ్ సదర్భంగా 64 మంది 'ఆప్' ఎమ్మెల్యేలలో 54 మంది సభకు హాజరయ్యారు.దీనికి ముందు చర్చలో కేజ్రీవాల్ పాల్గొంటూ, సభలో తమ పార్టీకి మెజారిటీ ఉం దన్నారు. తమ ఎమ్మెల్యేలు కొనుగోలు చేసి, ప్రభుత్వాన్ని కూల్చాలని బీజేపీ ప్రయత్నిస్తుం డటంతో విశ్వాస తీర్మానానికి వెళ్లామని చెప్పారు. బీజేపీ ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో గెలిచినా 2029 ఎన్నికల బీజేపీనుంచి దేశానికి తమ పార్టీ విముక్తి కల్పిస్తుందని సవాలు చేశారు. ఆప్ ఎమ్మెల్యేలు ఎవరూ పిరాయింపులకు పాల్ప డలేదని, ఇద్దరు ఎమ్మెల్యేలు జైలులో ఉన్నారని, కొందరికి ఆరోగ్యం బాగాలేదని, మరికొందరు ఢిల్లీలో లేరని చెప్పారు. ఆరెస్టుల ద్వారా ఆప్‌కు చరమ గీతం పాడాలని బీజేపీ ఆలోచనగా ఉం దని ఆరోపించారు. కేజ్రీవాల్ అరెస్టయితే పార్టీ కుప్పకూలుతుందని వారి అంచనాగా ఉందని, కేజ్రీవాల్‌ను అరెస్టు చేయవచ్చునేమో కానీ కేజ్రీ వాల్‌ను అరెస్టు చేయవచ్చునేమో కానీ కేజ్రీవాల్ ఆలోచనలు, సిద్ధాంతాలను ఎలా అరెస్టు చేస్తా రని సీఎం ప్రశ్నించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ ఆప్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం కోర్టు ఎదుట హాజరయ్యారు.మద్యం కేసులో ఈడీ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు విచారణకు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన ఫిర్యాదుపై ఇటీవల న్యాయస్థానం సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.అసెంబ్లీలో విశ్వాస పరీక్ష్ ఉన్నందున నేటి విచారణకు వ్యక్తిగత హాజ రవుతారని అభ్యర్థించారు. ఇందుకు అంగీకరిం చిన న్యాయస్థానం మార్చి 16కి వాయిదా వేసింది.

ఈకేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీలసు సీఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ ఆవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సీఎం సమన్లు ఇచ్చింది. ఈ క్రమంలో కోర్టు ఎదుట వర్చువల్‌గా హాజరయ్యారు.



## దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి: రాహుల్ గాంధీ

**ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి 17:** దేశాన్ని ఏకం చేయ డమే నిజమైన దేశభక్తి అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ధనికులు, పేదలు అనే భావన పోయి అందరూ సమానం అనే భావన వచ్చినప్పుడే సమగ్ర అభివృద్ధి జరిగినట్లు అవుతుందని పేర్కొన్నారు.ఉత్తర ప్రదేశ్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర రెండోరోజు గుడౌలియాలో సాగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ రాయ్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఓపెన్ జీపుపై నిలబడి పర్యటించారు. కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించారు. ప్రేమతో కూడిన భారతదేశంలో ద్వేషానికి చోటు లేదన్నారు. ప్రజల మధ్య గొడవల వల్ల దేశం బలహీనమవుతుంది. దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.'నేను గంగమ్మకు నమస్కరించి ఈ యాత్రలో పాల్గొంటున్నారు. అందరూ తమ సోదరిడి కలిసేందుకు వచ్చారు. దేశంలో రెండు భారత దేశాలున్నాయి, ఒకటి ధనవంతులకు, పేదలకు మరొకటి. దేశంలోని రైతులు, కార్మి కుల సమస్యలను మీడియాలో చూపడం లేదు. దేశంలో నిరుద్యోగం,ద్రవ్యోల్బణం రెండు సమస్యలు పీడిస్తున్నాయి' కాంగ్రెస్‌లో చేరిన నేతలను ఆయన సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.భారత్ జోడో యాత్ర బీహార్ నుంచి చందువాలీ వద్ద ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశిం చింది. రాయబరేలీలో జరిగే యాత్రలో తాను పాల్గొంటానని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యా దవ్ తెలిపారు. దేశానికి తూర్పునుంచి పశ్చిమం వైపు సాగుతున్న ఈ 15 రాష్ట్రాల గుండా 6,700 కిలోమీటర్లు సాగనుంది.

# అయోధ్య రాముడి థీమ్‌తో నాణేలు విడుదల చేసిన కేంద్రం



**అయోధ్య, ఫిబ్రవరి 17:** భారతదేశ చరిత్రలోనే అయోధ్యలో రామ మందిర నిర్మాణం, ప్రారం భోత్సవం ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఈ క్రమంలోనే దేశంలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ మారుమోగిపోతు ఉంది. ఈ నేపథ్యంలోనే మరి కొన్ని రోజుల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ సర్కార్‌కు ఈ అయోధ్య రామ మందిరం భారీగా ఓట్లు తెచ్చి పెడుతుందని బిజెపి వర్గాలు తెగ ఆశపడుతు న్నాయి. ఇక ఎన్నికలకు ముందు రామ మంది రాన్ని ప్రారంభించాలని ఆలయ నిర్మాణం పూర్తి కాకుండానే ప్రధాని మోడీ అయోధ్య రాముడికి ప్రాణ ప్రతిష్ఠ చేశారని ప్రతిపక్షాలు తీవ్ర ఆరోప ణలు చేస్తున్నాయి. ఇవన్నీ పరిణామాల నేప థ్యంలో అయోధ్య కొలువుదీరిన బాలరాముడు ప్రస్తుతం నిత్యం లక్షలాది మంది భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. ఈ క్రమంలోనే అయోధ్య థీమ్‌తో కేంద్ర ప్రభుత్వం నాణేలు విడుదల చేసింది. తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారమన్ 3 సావనీర్ నాణేలను విడు దల చేశారు. ఇందులో అయోధ్య బాలరాముడు, అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయం థీమ్ ఆధారంగా ఒకటి ఉండటం విశేషం. సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎస్పీఎంసిఐఎల్‌కు సంబంధించిన 19వ స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్ అయోధ్యలోని రామ్‌లల్లా, రామ జన్మభూమి దేవాలయం థీమ్‌తో కూడిన 3 స్మా రక నాణేలను ఆవిష్కరించారు. బుద్ధుని జ్ఞానో దయం అయిన స్థూపజ్ఞాపకార్థం ద్విలోహ కవ చమైన సావనీర్ నాణేన్ని ఇక మనదేశంలో అంత రించిపోతున్న జంతువుల్లో భాగంగా ఖడ్గమృగం ఉన్న మరొక నాణెం. ఇలా మొత్తం 3 నాణేలను నిర్మలా సీతారామన్ విడుదల చేశారు.

## బ్యాంక్‌లను వంచించిన కేసు.. ట్రంప్‌కు 364 మిలియన్ డాలర్ల జరిమానా



**న్యూయర్క్, ఫిబ్రవరి 17:**అమెరికా అధికార పీఠాన్ని రెండోసారి దక్కించుకోవాలని కలలు కంటున్నా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలుకేసుల్లో నేరాభియోగాలు ఎదుర్కొంటున్న ఆయన తాజాగా న్యూయార్క్ కోర్టు మరో గట్టి షాకిచ్చింది. పలు బ్యాంకులును మోసం చేసిన కేసుల్లో 364 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించింది.ట్రంప్ తన ఆస్తుల మొత్తాన్ని వాస్తవిక విలువకంటే అధికంగా చూపి బ్యాం కులను, బీమా సంస్థలను మోసం చేశారని ఆరోపణలు వచ్చాయి. కొన్నేళ్లపాటు ఇలా మోస పూరితంగా వ్యాపార రుణాలు, బీమా పొందా రన్న అభియోగాలపై కేసు నమోదైంది. న్యూ యార్క్ అటార్నీ జనరల్, డెమోక్రాట్ నేత లెటిలియా జేమ్స్ ఈదావా వేయగా దీనిపై ఇటీవల రెండున్నర నెలల పాటు న్యాయస్థానం విచారణ జరిగింది. ఇందులో ట్రంప్‌పై అభి యోగాలు రుజువవడంతో 365 మిలియ్ డాల ర్లు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. అంతేగాక, మూడేళ్లపాటు న్యూ యార్క్‌కు చెందిన ఏ సంస్థలోనూ ఆయన ఆఫీసర్ లేదా డైరెక్టర్‌గా ఉండకూడదంటూ నిషే ధం విధించారు. ఇది సివిల్ కేసుకావడంతో జైలు శిక్ష వేయట్లేదని తెలిపారు. ఈ తీర్పుపై తాము అప్పీల్‌కు వెళ్తామని ట్రంప్ తరఫు న్యా యవాదులు వెల్లడించారు.రెండోసారి వైట్‌హౌస్ కు వెళ్లేందుకు అధ్యక్ష ఎన్నికల ప్రచా రంలో బిజీగా ఉన్న ట్రంప్‌కు గత కొంతకాలంగా న్యాయ పరమైన ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్(80)కు 83.3 మిలియన్ డాలర్లు అదనంగా చెల్లించాలని మాన్ హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఇదే కేసులో అంతకు ముందు ఆయనకు 5మిలియన్ డాలర్ల జరిమానా పడింది. ఇక, 2022 లో పన్ను చెల్లింపులకు సంబంధించి మోసం కేసులో ట్రంప్ ఆర్గనైజేషన్‌కు 1.6 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించారు.

# ఇస్రో-నాసా సంయుక్త ఉపగ్రహం సిద్ధం

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాసా అంతరిక్ష పరిశోధనా సం స్థతో కలిసి సంయుక్తంగా ఉపగ్రహం రూపొం దించి ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఈ ప్రయత్నం ఇంతకుముందే మొదలైందని, నిసార్ పేరుతో రూపొందించిన ఉపగ్రహం త్వరలోనే శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తామని చెప్పారు. శనివారం సాయంత్రం భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం తిరుపతిజిల్లా శ్రీహరికోటలో జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా భారతీయ వాతావరణ పరిశోధన ఉపగ్రహాల సిరీస్‌లో మూడవ ఇన్‌శాట్ 3డిఎస్‌ను విజయవంతంగా ప్రయో గించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ భవిష్యత్ ప్రయోగాల గురించి మీడియాకు వివరించారు. ప్రస్తుతం వాతావరణ పరిశోధ నలను మరింత మెరుగుపరుచుకునేందుకు ఇన్‌శాట్ 3డి సిరీస్‌ను కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే ఇన్‌శాట్ 3డి, ఇన్‌శాట్ 3డిఆర్, ప్రస్తుతం ఇన్‌శాట్ 3డిఎస్‌ల పేరుతో ఉపగ్ర హాలు రూపొందించి ప్రయోగించామన్నారు. భారత వాతావరణ శాఖ ఈ ఉపగ్రహ సేవలను పొందుతుందని ఆయన చెప్పారు. ఇస్రో- నాసాలు సంయుక్తంగా ప్రయోగించే ఉపగ్ర హంలో కూడా ఎల్ బ్యాండ్



మీడియాతో మాట్లాడుతున్న ఎస్.సోమనాథ్

పరిజ్ఞానాన్ని యుఎస్‌ఎ, ఎస్‌బ్యాండ్ పరిజ్ఞా నాన్ని ఇండియా అందిపుచ్చుకుంటాయన్నారు. శ్రీహరికోటలో ఇకముందు ప్రయోగించనున్న రాకెట్లన్నీ ఎంతో విలువైనవి, ఉపయోగకరమై నవని ఛైర్మన్ అన్నారు.పలు పిఎస్ఎల్‌విలు, జిఎస్ఎల్‌వి రాకెట్లతో పాటు భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక లుకూడా ఇక్కడినుంచి ప్రయోగిస్తున్నట్లు చెప్పారు.

**జిఎస్ఎల్‌వి ఒబిడియంట్ బాయ్ - మిషన్ డైరెక్టర్ టోనీ జోసఫ్**

జిఎస్ఎల్‌వి రాకెట్ ప్రస్తుతం శాస్త్రవేత్తల నమ్మ కాలను కాపాడుతుందని, ఇంతకుముందులాగా ఇది నాటీ బాయ్ కాదు.. ఒబిడియంట్ బాయ్‌గా జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్‌కు మిషన్ డైరెక్టర్‌గా వ్యవహరించిన టోనీ జోసఫ్ అన్నారు. ఈ రాకెట్ నిర్మాణంలో 10వ సారి మన స్వదేశీ పరిజ్ఞానంతో క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందిం చుకున్నామన్నారు. వెహికల్ డైరెక్టర్ కార్తికేయన్ తదితరులు కూడా ప్రయోగ విజయానికి సహ కరించినట్లు చెప్పారు. శాటిలైట్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రయోగం అనుకున్న రీతిగా సవ్యంగా జరిగిందని, గతంలో కన్నా ఇన్‌శాట్ 3డిఎస్ ప్రయోగంలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేసి విజయం సాధిం చగలిగామన్నారు. భూమి, సముద్రం ఉపరిత లాలపై పరిశోధనలకు ఈ శాటిలైట్ ఉపయో గపడుతుందన్నారు. వివిఎస్‌ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్ తన ప్రసంగంలో జిఎస్ ఎల్‌విని నాటీ అనకుండా స్మార్టీ అనాల్సి వస్తుం దని పేర్కొన్నారు. యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ ఎం.శంకరన్ తన ప్రసంగంలో ఇన్‌శాట్ 3డి, 3డిఆర్ ఉపగ్రహాల కన్నా ఇన్‌శాట్ 3డిఎస్ ఎన్నో ముఖ్యమైన ఉపకరణాలను కలిగి ఉందని, సుదూర ప్రాంతాలను కూడా నిశితంగా పసిగట్టి వాతావరణ పరిశోధనలు చేపడుతుం దన్నారు. ఎల్‌పిఎస్ డైరెక్టర్ వి.నారాయణన్ మాట్లాడుతూ కేంద్ర వాతావరణ శాఖకు ఈ ఉపగ్రహ సేవలు ఎంతో ఉపయోగకరంగా మార బోతున్నాయన్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజ రాజన్ తన ప్రసంగంలో షార్ నుంచి త్వరత్వ రగా రాకెట్లు ప్రయోగిస్తున్నామని, ఇందుకు ఉద్యోగులు, శాస్త్రవేత్తలు, కార్మికులు ఎంతో శ్రమి స్తున్నారన్నారు. త్వరలో జరగబోయే మరో భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక సందర్భంగా కలుసుకుందామని ఆయన అన్నారు.


## ఇండియా కూటమి కథ ఎప్పుడో ముగిసింది: నితీశ్ కుమార్



**పాట్నా,ఫిబ్రవరి 17:**'ఇండియా కూటమి' పొత్తుల వ్యవహారం ముగిసి చాలా కాలమైందంటూ జేడీ యూ అధినేత, బీహార్ సీఎం నితీశ్‌కుమార్ విమ ర్శించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీట్లసర్దుబాటు అంశం ఇంకా ఓ కొలిక్కి రాకపోవడంతో 'ఇండియా కూటమి'లోని కొన్ని పార్టీలు సొంతంగా పోటీ చేసేందుకు సిద్ధమ య్యాయి. ఈ నేపథ్యంలో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇండియా కూటమిపై విమర్శలు గుప్పించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి కథ ఎప్పుడో ముగి సిందని ఎద్దేవా చేశారు.ఇండియా కూటమిలో పొత్తుల వ్యవహారం ముగిసి చాలా కాలమైంది. ఆ కూటమికి 'ఇండియా' అనే పేరు పెట్టడం నాకు ముందు నుంచే ఇష్టం లేదు. వేరే పేరు పెట్టేందుకు శాయశక్తులా ప్రయత్నించాను. బీహార్ ప్రజల అభివృద్ధి కోసం ఎన్డీయేతో పొత్తుపెట్టుకున్నారు. దీనిని కొనసాగిస్తూనే ఉంటా' అని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ ఒంటరిగా పోటీ చేస్తానని ప్రకటించగా, ఢిల్లీలో కాంగ్రెస్‌కు ఆప్ ఒక్క సీటు మాత్రమే ఆఫర్ చేసింది. మరోవైపు ఫరూక్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్‌లో ఒంటరిగానే పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు.కాషాయ పార్టీలో జతకట్టే అవకాశాలున్నట్లు ఆర్‌ఎల్‌డీ హింట్ ఇచ్చింది.'నీతీశ్ కోసం ఎప్పుడూ ద్వారాలు తెరిచే ఉంటాయని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ వ్యాఖ్యానించడంపై ఆయన వ్యాఖ్యానించడంపై ఆయన స్పందించారు. ఎవరు ఏం మాట్లాడు తున్నా.. దాని గురించి ఆలోచించవద్దు. పరిస్థితులు సరిగా లేకపోవడం వల్లే వారి నుంచి విడిపోయా' అని నీతీశ్ పేర్కొన్నారు.

# పీచు మిఠాయి అమ్మకాలపై తమిళనాడులో నిషేధం

## అందులో కేన్సర్ కారక రసాయనాలు : మంత్రి సుబ్రమణియన్



**చెన్నై, ఫిబ్రవరి 17:** పిల్లల నుంచి పెద్దల వరకు ఎంతోమంది అమితంగా ఇష్టపడే పీచు మిఠాయి (కాటన్ క్యాండీ)పై తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాటి విక్రయాలపై నిషే ధం విధిస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సుబ్ర మణియన్ వెల్లడించారు. వీటిల్లో కేన్సర్ కారక రసాయనాలు ఉన్నాయని పరిశోధనల్లో తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పీచుమిఠాయి నాణ్యతను పరీక్షించేందుకు ఇట వల ఫుడ్‌సేఫ్టీ విభాగ అధికారులు చెన్నై వ్యాప్తం గా తనిఖీలు చేపట్టారు. ఇందులో స్వాధీనం చేసుకున్న నమూనాలను అధ్యయనం చేయగా.. కాటన్ క్యాండీల్లో రోడమైన్-బి అనే కెమికల్‌ను గుర్తించారు. కృత్రిమ రంగుల కోసం దీని పీచు మిఠాయిల్లో వినియోగించినట్లు తేలింది. సాధారణంగా ఈ రోడమైన్-బిని 'ఇండస్ట్రియల్ డై'గా పిలుస్తారు. అంటే దుస్తుల కలరింగ్, పేపర్ ప్రింటింగ్‌లో ఎక్కువగా వినియోగిస్తారు. ఫుడ్ కలరింగ్ కోసం దీని ఉపయోగించే అవ కాశం లేదు. దీని వల్ల దీర్ఘకాలంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇది ఎక్కువ మొత్తంలో మన శరీరంలోకి వెళితే.. కిడ్నీ, లివర్ పనితీరుపై ప్రభావం చూపి స్తుందని, అల్సర్ వంటటి సమస్యలతోపాటు కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణలు వెల్లడించారు.

దీంతో పీచుమిఠాయి విక్రయాలపై తమిళనాడు ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వీటి తయారీ, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆరోగ్య మంత్రి సుబ్రమణియన్ హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడె తనిఖీలు చేసి.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో కాటన్ క్యాండీపై నిషేధం అమలులో ఉంది.

# కమలం గూటికి మాజీ సిఎం కమల్‌నాథ్?


## కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** సార్వత్రిక ఎన్నికల ముం దు కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులు తున్నాయి. ఇప్పటికే ప్రతిపక్షాలన్నీ కలిసి ఏర్పా టు చేసిన ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ మిగిలిన పార్టీలు ఒక్కొక్క టిగా దూరం జరుగుతున్నాయి. దీనికి తోడు అటు అధికార ఎన్డీఎ కూటమిలోకి కొత్తపార్టీలు, పాత మిత్రులు వచ్చి చేరుతున్నారు. ఇవన్నీ పక్కన పెడితే సీనియర్ నేతలు, దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని పట్టుకుని ఉన్న నాయకులు కూడా పార్టీని వీడుతుండటం హస్తం పార్టీకి మింగుడు పడటం లేదు. అటు ఇండియా కూ టమి నుంచి పార్టీలు, ఇటు సొంత పార్టీ నుంచి నేతలు బయటికి పోతుండటం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పీల్చుకోకుండా చేస్తు న్నాయి. ఈ క్రమంలోనే మరో సీనియర్ కాం గ్రెస్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సిఎం కమల్ నాథ్ కూడా హస్తంపార్టీకి గుడ్‌బై చెప్పి కాషా యద ళంలో చేరనున్నట్లు విస్తృత ప్రచారం జరుగు తోంది. వివిధ రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేతలు, మాజీ ముఖ్యమంత్రులు, గట్టి పట్టున్న నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడటం హస్తం పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటీ వలె మహారాష్ట్ర మాజీ సిఎం అశోక్‌చవాన్ కాం గ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బిజెపిలో చేరి ఆ వెం టనేరాజ్యసభకు నామినేషన్‌వేయగా మరో మాజీ సిఎం కమల్‌నాథ్ కూడా అదేబాటలో ఉన్నట్లు తెలుస్తోంది.

# బారామతిలో 'పవార్' ప్లే

## సుప్రియా సూలేపై పోటీకి అజిత్‌పవార్ సతీమణి సునేత్ర



**ముంబయి, ఫిబ్రవరి 17:** ఎన్సీపీ పార్టీ వర్గ రాజకీ యాలపరంగా ఇపుడు మహారాష్ట్రలో అజిత్ పవార్‌దే పైచేయిగా నడుస్తుంటే ఎన్సీపీ వ్యవ స్థాపకుడు శరద్‌పవార్‌ను మరింతగా కట్టడి చేసేందుకు అజిత్‌వర్గం పావులు కదుపుతోంది. ఇందుకు అనుగుణంగా మహారాష్ట్రలో బిజెపి, శివసేన షిండే వర్గంకూడా ఆయనకు మద్దతి స్తోంది. ఇపుడు ఏకంగా పవార్ కుటుంబంలోనే చిచ్చురేగింది. పవార్ కుమార్తె సుప్రియా సూలే ప్రాతినిధ్యం వహిస్తున్న బారామతి లోక్‌సభ నియోజకవర్గంనుంచి ఈసారి అజిత్ తన సతీ మణి సునేత్రపవార్‌ను పోటీకి దించాలని నిర్ణ యించుకున్నారు. అంతేకాకుండా తానే స్వ యంగా ఈసారి బారామతి అసెంబ్లీ నియో జకవర్గంనుంచి పోటీచేసేందుకు నిర్ణయించారంటే శరద్‌పవార్ ఎన్సీపీని సమూలంగా దెబ్బకొట్టా లన్న నిర్ణయంతో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగానే బారామతిలో సునేత్ర పవార్ ఫోటోలతో ఉన్న వాల్‌పోస్టర్లు అత్యధికంగా దర్శనమిచ్చాయి. ఇప్పటికే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న సునేత్ర పవార్ ఇపుడు భర్త ప్రోత్సాహంతో ప్రత్యక్ష రాజకీ యాల్లోకి ప్రవేశిస్తోంది. శరద్‌పవార్‌కు పెట్ట నికోటగా ఉన్న బారామతిలో కొన్ని రోజులుగా మైకులతో ఉన్న వాహనాలు విస్తృత ప్రచారం చేస్తున్నాయి. ఈ వాహనంపై సునేత్రపవార్ పోస్టర్లు ఉన్నాయి. ఆమె భర్త అజిత్‌పవార్‌తో కలిసి ఉన్న పోస్టర్లు ఇపుడు నియోజకవర్గంలో ఊహగానాలకు తెరలేపాయి. తన సోదరి సుప్రియా సూలేపై అభ్యర్థిని పోటీపెడతామని ముందే సంకేతాలిచ్చిన అజిత్‌పవార్ అందుకు తగినట్లుగానే వ్యవహరిస్తున్నారు. మొదటిసారి ఎన్నికల్లోకి వస్తున్న అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన బారామతి ప్రజలకు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ ఆడియో సందేశం విడిపించారు. భావి తరాలకు సేవలు మరింతగా అందించేందుకు వీలుగా కొత్త అభ్యర్థిని గెలిపించుకో వాలని పిలుపునిచ్చారు. గడచిన ఐదు దశా బ్దాలుగా శరద్‌పవార్‌కుటుంబానికి పెట్టనికోటగా నిలిచిన బారామతి ఇపుడు పార్టీలో వెలిగిన చిచ్చుతో వైరివర్గాలు ఈసీటుపైనే ఫోకస్ పెం చాయి. ప్రస్తుతం సునేత్ర పవార్ బారామతిలో ఒక స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. శరద్‌పవార్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న మాజీ మంత్రి పదమ్‌సింగ్‌పాటిల్‌కు సోదరి సునేత్ర పవార్. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ సునేత్ర పవార్ విస్తృత స్థాయిలో కృషిచేసారు. సేంద్రీయ ఎరువుల వినియోగం ప్రయోజనాలపైనా ఆమె విస్తృత ప్రచారం చేసారు. అలాగే ఎకో గ్రామాల నిర్మాణంలో ఆమె ఎనలేని కృషి, సేవలందించారని బారామతిలో విస్తృతప్రచారం ఉంది. విద్యాప్రతిష్టాన్‌కు ట్రస్టీగా కూడా ఉన్నారు. ప్రపంచ ఔత్సాహిక పారిశ్రామి కవేత్తల ఫోరమ్‌కు ఫ్రాన్స్ విభాగానికి 2011 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇప్పటికే ప్రచారం ప్రారంభించినసునేత్ర నియోజక వర్గాల్లోని స్థానిక నేతలను కలుస్తున్నారు. అంతకుముందు ఈ వారంలో ఆమె బిజెపి అభ్యర్థి ఇంటికే వెళ్లారు. 2019 ఎన్నికల్లో ఆయన సుప్రియా సూలేపై పోటీచేసారు. అజిత్ పవార్‌కు ఇద్దరు కుమారులున్నారు. జేపవార్, పార్థపవార్లు. వారిలో పార్థపవార్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో మావల్ నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు.

55 ఏళ్లనుంచి బారా మతిస్థానం పవార్‌కుటుంబానిదిగానే కొన సాగుతోంది. 1967నుంచి వరకు బారామతి నుంచే శరద్‌పవార్ అసెంబ్లీకి ఎన్నికవుతూ వచ్చారు. 1972లోను ఆ తర్వాతనుంచి వరు సగా వచ్చిన అన్ని ఎన్నికల్లో ఆయన 1990 వరకూ గెలుస్తూ వచ్చారు. ఇదే లోక్‌సభ స్థానం నుంచి 1984 నుంచి 2004 వరకూ నిరాఘా టంగా ఎన్నికయ్యారు. 1991 లోక్‌సభలో అజిత్‌పవార్ బారామతి నుంచేప్రాతినిధ్యం వహించారు. అలాగే ఏడుసార్లు బారామతినుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక పవార్‌కుమార్తె సుప్రియా సూలే బారామతిలోనే 2009 నుంచి పోటీచేసి వరుసగా గెలిచారు. ఇపుడు రానున్న ఎన్నికల్లో అజిత్‌పవార్ తన సతీమణిని సూలేపై పోటీకి దించితే బారామతిలో పవార్‌ప్లే ఆసక్తి కరంగా మారుతుంది. పూణె జిల్లాపరిధిలో ఈ నియో జకవర్గం ఉంది.

## బాణా సంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు: 9 మంది మృతి



**చెన్నై,ఫిబ్రవరి 17:**తమిళనాడు లోని విరుద్ నగర్ జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. బాణసంచా ఫ్యాక్టరీలో శనివారంనాడు భారీ పేలుడు సంభవించి తొమ్మిదిమంది దుర్మరణ పాలయ్యారు. పలువురు గాయపడ్డారు. పేలుడు ధాటికి నాలుగు భవంతులు,బాణాసంచా ఫ్యాక్టరీ కుప్పకూలినట్లు స్థానికులు తెలిపారు. విజయ్ అనే స్థానికుడు ఈ ఫ్యాక్టరీ నడుపుతున్నట్లు చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే అగ్ని మాపక సిబ్బంది, పోలీసుటీమ్ హుటాహుటిన అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేప ట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలిం చారు. కాగా, ఈ ప్రమాదంలో ఏడుగురు అక్క డికక్కడే మరణించగా, ఇద్దరు ఆసుపత్రికి తర లిస్తుండగా మరణించినట్లు పోలీసులు తెలి పారు. ఫ్యాక్టరీలోని కెమికల్ మిక్సింగ్ రూమ్‌లో పేలుడు సంభవించినట్లు ప్రాథమికంగా తెలు స్తోందన్నారు.

# దంగల్ బాలనటి సుహానీ భట్నాగర్ కన్నుమూత



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17:** బాలివుడ్ నటుడు అమీర్ ఖాన్ నటించిన దంగల్ చిత్రంలో నటించిన బాలనటి సుహానీ భట్నాగర్ కన్నుమూసింది. ఆమె వయసు 19 సంవత్సరాలు. అమీర్ ఖాన్‌ప్రొడక్షన్స్ ఆమె మరణాన్ని ధృవీకరించింది. సుహాని దంగల్‌చిత్రంలో చిన్నప్పటి బబిత పాత్రను పోషించింది. అమీర్‌ఖాన్ చిత్రనిర్మాణ సంస్థ సోషల్‌మీడియాలో సంతాప సందేశం పోస్టుచేసింది. సుహాని మనల్ని విడిచివెళ్లిపో యిందన్న వార్త తీవ్రంగా కలిచివేస్తోందని, ఆమె తల్లి పూజ, ఇతర కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని వెల్లడించింది. అద్భుత ప్రతిభగలిగిన అమ్మాయి అని ఆమెలేకుండా దంగల్ అసంపూర్ణం అని పేర్కొంది. మా గుండెల్లో ఎప్పటికీ ధృవతారలా వెలుగుతూనే ఉంటుందని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఇన్‌స్టాలో పోస్టుచేసింది. సుహానీ తండ్రి మాట్లాడుతూ రెండునెలలక్రితం మా అమ్మాయి చేయి వాచినట్లు అయింది. ఇది మా మూలే అనుకున్నామని, తర్వాత కొన్నిరోజులకు రెండోచేయి కూడా వాచి అలా శరీరం అంతా వ్యాపించిందని, వెంటనే వైద్యులను సంప్రదిం చామని, అలా ఎందుకు అయిందో వారికి సైతం అంతుచిక్కలేదని, దీనితో 11 రోజులకిందట ఢిల్లీ లోని ఎయిమ్స్‌లో చేర్పించామని, పలురకాల పరీక్షలుచేసినతర్వాత డెర్మటోమయోసైటిస్‌తో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఇదొకఅరుదైన వ్యాధి అని దీనికిచికిత్స స్టెరాయిడ్స్ మాత్ర మేనని, వైద్యుల సూచనమేరకు సుహానీ స్టెరాయిడ్స్ తీసుకున్నా ఆమె శరీరం తట్టుకో లేకపోయిందన్నారు. నెమ్మదిగా ఆరోగ్యం క్షీణించిందని, ఈవ్యాధి నయం కావడానికి చాలా సమయం పడుతుందని వైద్యులు చెప్పారని, ఒకవేపు సుహానీ ఆరోగ్యం క్షీణిస్తుండగా మరో వైపు ఇన్‌ఫెక్షన్‌కు గురయిందని శ్వాస తీసుకోవడం కష్టంగా మారిందని, చివరకు ఈనెల 16న సుహాని కన్నుమూసిందంటూ కన్నీటిపర్యంతం అయ్యారు.

## హాంకాంగ్‌లో 180 కోట్ల డాలర్ల హవాలా కేసు

### భారత్‌లోని మొబైల్ కుంభకోణంతో సంబంధం

**బీజింగ్/హాంకాంగ్, ఫిబ్రవరి 17:** భారత్‌లో మొబైల్ యాప్ కుంభకోణంతో ముడిపడిన అక్రమ నగదు చలామణి కేసులో హాంకాంగ్ కస్టమ్స్ అధికారులు శుక్రవారం ఏడుగురిని అరెస్టు చేశారు. వారిలో కొం దరు విదేశీయులు ఉన్నారని అధికారులు తెలిపారు. వారు ఏ దేశానికి చెందినవారో వెల్లడించలేదు. ఈ కుంభకోణం హాంకాంగ్ చరిత్రనేఅతిపెద్దదని, దాని పరిమాణం 180కోట్ల డాలర్లని అధికారులు తెలి పారు. భారత్‌లో రెండు నగల కంపెనీలకు, మొబైల్ యాప్ కుంభకోణానికి దీనితో సంబంధం ఉంది. హాంకాంగ్,భారత్‌తోపాటు మరికొన్ని దేశాల్లో దీనిపై దర్యాప్తు జరిపారు. ఎలక్ట్రానిక్స్, రత్నాలు, ఆభర ణాల లావాదేవీల ద్వారా నేరస్థులు నగదు అక్రమ చలామణీకి పాల్పడ్డారని అధికారులు తెలిపారు. ఈ కుంభకోణంలో 34 యేళ్ల వ్యక్తిని, అతడి భార్య, సోదరుడు, తండ్రితోపాటు మరి ముగ్గురు హాంకాంగ్ వాసులను అరెస్టు చేశారు.

SAT-VAARTHA_SAT-VAARTHA.qxd 17-02-2024 11:16 PM Page 1





# వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**-ఆదాయం 30లక్షలు**

**- ఆలయ ఈవో, బీహెచ్. వి. ఎస్. ఎన్. కిషోర్ కుమార్.**

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 17( ప్రభాతవార్త )**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈరోజు స్వామివారికి 30 లక్షల 29 వేల 664 రూపాయలు ఆదాయం లభించినట్లు, అలాగే ఆలయంలో నిర్మించే వకుళా మాత అన్నదాన భవన నిర్మాణానికి హైదరాబాదుకు చెందిన పారిశ్రామికవేత్త నడింపల్లి కృష్ణంరాజు పెద్ద కుమారు డు సత్యనారాయణ రాజు దంపతులు1లక్షా 116 రూపాయలు విరాళం అందజేశారు. వీరికి ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామిని దర్శించిన అనంతరం తీర్థ ప్రసాదాలు, వేద పండితులుఆశీస్సులు స్వామివారి ఫోటో అందజేశారు. కాగా తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకుని, క్యూ లైన్లలో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఏడు శనివారాల స్వామి దర్శనం ఏడేడు జన్మల ఫలంగా భావించి ఏడు ప్రదక్షిణలతో స్వామిని దర్శించటం ఇక్కడి ప్రత్యేకత. ఆలయంలో భక్తుల సౌకర్యం ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు,మన్యం సూర్య కుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కె శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, అర్చకులు, సేవా కార్యకర్తలువసతుల కల్పనకు, అన్నప్రసాదాల పంపిణీకి సహకరించారు. ఆత్రేయపురం తాసిల్దార్ ఎం వెంకటరామయ్య, రావులపాలెం సిఐ, ఎం రామ్ కుమార్, ఆత్రేయపురం ఎస్సై ఎస్ శ్రీనివాసు, పోలీస్ సిబ్బంది వాడపల్లిలో ట్రాఫిక్ నియంత్రించి, ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు. దాతలు వెంటలొల్ల మాజీ సర్పంచ్ ముక్క వల్లి శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.



# ఇర్రిపాకలో కోటి పార్థీవలింగ రుద్రాభిషేకం కు చంద్రబాబుకు ఆహ్వానం

**-టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాకలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కుటుంబం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోటి పార్థివ లింగ రుద్రాభిషేకం (మట్టి శివలింగాలు) కు జాతీయ టిడిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శనివారం అమరావతిలో గల చంద్రబాబు నాయుడు స్వగృహంలో కలిసి ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించినట్లు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాకలో ఫిబ్రవరి 26 నుంచి మార్చి 7వ తేదీ వరకు నిర్వహించే కోటి పార్థివలింగ రుద్రాభిషేకం కార్యక్రమానికి మా నాయకులు చంద్రబాబు కి ఆహ్వాన పత్రం అందించి 11 రోజుల్లో ఏదో ఒక రోజు రావాలని కోరడం జరిగిందని అన్నారు. చంద్రబాబు నాయుడు మహా కుంభాభిషేకానికి సంబంధించిన ఆల్బమ్ అంతా చూసి మంచి దైవ కార్యక్రమం చేస్తున్నావని నెహ్రూని అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం రిటైర్డ్ పి ఆర్ ఓ తులా రాము తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే లైన్ తో చిందాడ మడుగు అదృశ్యమబోతోంది...

**కామాక్షి పీఠం కామేశ్ మహర్షి...**

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త.**



కొటిపల్లి - నర్సాపురం రైల్వే లైన్ వల్ల చిందాడ గరువు మడుగు అదృశ్యయ్యే పరిస్తితి ఏర్పదీందని కామాక్షీ ఫీఠాధిపతి కామేశ మహర్షి అందోళన చెందారు. శనివారం కామాక్షీ ఫీఠం లో ఆయన మాట్లాడుతూ అమలాపురం పట్టణానికి మూడు పంచాయతీల పరిధిలో రోళ్లపాలెం కామనగరువు చెందాడ గరువు ప్రదేశంలో అతి పురాతనమైన ప్రసిద్ధిగాంచిన అమలేశ్వర స్వామి దేవస్థానం కలదు ఈ అమలేశ్వర స్వామి పేరే కాలక్రమేన అమలాపురం గా మారిందని ఈ స్వామికి సంబంధించిన అతి పురాతనమైన ప్రాసస్యమైన పుష్కరాల స్నాన ఘట్టం చిందాడమడుగు హిందూ సాంప్రదాయాలకు పుష్కర స్నానాల కు పేరుగాంచిన సప్త ఋషులు పేర్లు ఏడుపాయలకు కలిగిన అంతర్వాహినిగా ప్రవహిస్తున్న నదులు ఈ మడుగు నందు కలిసే ప్రదేశంగా పూర్వీకులు చెప్పేవారని పుణ్యస్నానాలు ఆచరించే వారిని అటువంటి చిందాడమడుగు అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి నోచుకోకుండా అన్యక్రాంతమయ్యి మరుగున పడిందని సుమారు 14 ఎకరాల మడుగును ప్రజా ప్రతినిధులు ఆర్డబ్ల్యూఎస్ వాటర్ సప్లై ట్యాంక్ కట్టేందుకు 10 ఎకరాలు తీసుకున్నారని మిగిలినది కాస్త రైల్వే లైన్ తో కనుమరుగయ్యే ప్రమాదం కలదని కామేష్ మహర్షి ఆవేదన వ్యక్తం చేశారు రికార్డులు ప్రకారం ఎనిమిది ఎకరాలు మడుగు ఉందని అంటున్న అధికారులు ప్రస్తుతం కనిపించేది మాత్రం మూడు ఎకరాలు మాత్రమే అన్నారు రాబోయే 2027 సంవత్సరం పుష్కరాలకు జిల్లా అధికారుల చొరవతో అమలేశ్వర స్వామి మడుగు భక్తులకు పుష్కరాల స్నానాలకు అధికారులు అభివృద్ధి చేస్తారని కామాక్షి పీఠం కామేష్ మహర్షి ఆకాంక్షించారు

# మూలస్తంభాలుగా వాలంటీర్లు..

**మంత్రి విశ్వరూప్.**

**అమలాపురం/ఉప్పలగుప్తం, ఫిబ్రవరి17,ప్రభాతవార్త.**

పరిపాలన వ్యవస్థలో మూలస్తం భాలుగా ఉన్న వాలంటీర్లు వెల కట్టలేని నిస్వార్థ సేవలకు చిరు కానుకగా నగదు పురస్కారాలు అందిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు.శనివారం ఉప్పలగుప్తం మండలం గొల్లవెల్లి లో,అమలాపురం రూరల్ గ్రామ వార్డు వాలంటీర్ల విశిష్ట సేవలకు గుర్తింపుగా వాలంటీర్లకు వందనం నగదు పురస్కారాల ప్రధానోత్సవం మూడుకేటగేరిలలో నిర్వహించారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడు తూ లక్షిత వర్గాలకు సంక్షేమ ఫలాలలబ్దిని, ప్రభుత్వ సేవలను వారి ఇంటి ముంగిటనే అందిస్తూ వాలంటీర్లు ఆదర్శంగా నిలుస్తున్నా రన్నారు.కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అవినీతికి,వివక్షత కు తావులేకుండా పథకాల లబ్ధి ప్రభుత్వ సేవలను చేరవేయడమే లక్ష్యంగా ప్రభుత్వం గతనాలుగు ఏళ్ళక్రితం వాలంటీర్లు గ్రామ సచివాలయ వ్యవస్థలను ప్రవేశ పెట్టిందన్నారు.ప్రజలతో మమేకమై ప్రభుత్వ సేవలను ప్రజలఇంటి ముంగిటే అందించడంలో చూపుతున్న చొరవ విశిష్ట సేవలను గుర్తించి ప్రోత్సాహిం చేందుకు ఈవాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవార్డులద్వారా మరింత పోటీతత్వాన్ని స్ఫూర్తిని పొంది ప్రజాసేవలో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పూర్తిగా అంకితం కావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో కీలకమైన వ్యవస్థగా గ్రామసచివాలయ వ్యవస్థ పనిచేస్తుందని తద్వారా గుర్తింపు తెచ్చుకోవాలని వాలంటీర్లకు మంత్రి సూచించారు.ఈ వ్యవస్థ ద్వారా 4లక్షల మంది నిరుద్యోగుల కు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.రాబోయే రోజుల్లో వాలంటీర్లు సముచితంగా పనిచేసి మంచిగౌరవం పొందాల న్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు, అనుసంధాన కర్తలుగా పనిచేస్తూ కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు.ఈనాలుగో విడత పురస్కారాలలో గతంలో ఇచ్చిన నగదు పురస్కారాలను 30 శాతం పెంచి ఇవ్వడం జరుగుతుం దన్నారు.మండల స్థాయిలో



ఐదుగురుకు సేవా రత్న కింద రూ.30 వేలు చొప్పున నగదు పారితోషకంతో పాటు మెడల్ ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించామన్నారు.మిగిలిన వారికి సేవా మిత్ర కింద రూ.15 వేలు చొప్పున అందించడం జరిగిందన్నారు.నవరత్నాలు ప్రవేశ పెట్టి వాలంటీర్ల ద్వారా భగవద్గీత మాదిరిగా అమలు చేసిన ఘనత తమప్రభుత్వానికి దక్కుతుంద న్నారు.గతంలో ఎన్నడూ లేనివి ధంగా గ్రామ సచివాలయ వ్యవస్థ ను సృష్టించి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ అయ్యిందనడంలో అతిశయోక్తి లేదన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ద%శీ%గేటి డోలామణి రుద్ర,జడ్పిటిసి లు గెడ్డం సంపదరావు,పందిరి శ్రీహరి రాంగోపాల్,ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి,వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు బద్రి బాబ్జీ, బొంతు గోవింద శెట్టి,నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్,జిన్నూరి వెంకటేశ్వరరావు,చీకట్ల కిషోర్, కుడపూడి బాబు,దంగేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలకు ప్రతిభా పురస్కారాలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న, సిటీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,కౌడా చైర్పర్సన్, కమిషనర్, మాజీ మేయర్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 17(ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాల వ్యవస్థ ద్వారా నియమించిన వాలంటీర్లకు రాగిరెడ్డి కళాక్షేత్రంలో ప్రతిభా పురస్కారాలను అందజేశారు. శనివారం నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ,కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్ర కళా దీప్తి, అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, వైయస్సార్సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న పాల్గొనిజ్యోతి ప్రజ్వలన చేశారు.. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిర్వహిస్తున్న వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యునిగా మమేకమై తెల్లవారకముందే వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పింఛన్లను అందజేయడం తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అత్యంత క్రియాశీలకంగా పని చేస్తున్నారన్నారు. వీరి అమూల్యమైన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి త్వరలోనే మరింత న్యాయం చేస్తారని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ చిట్ట చివరి పేద లబ్ధిదారునికి కూడా సంక్షేమ పథకాలను అందించడంలో వలంటీర్ల సేవలు అమోఘమన్నారు.కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి మాట్లాడుతూ జగనన్న సైన్యంగా వాలంటీర్లు సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. నగరపాలక



సంస్థ కమిషనర్ జె. వెంకటరావు మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో సుమారు 1543 మంది వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాల ద్వారా సుమారు రెండు కోట్ల 81 లక్షల రూపాయల లబ్ధిని ప్రభుత్వం అందిస్తోంద న్నారు. లబ్దిదారుల ఇంటికే పథకాల లబ్ధిని చేర్చడంలో ఉత్తమ సేవలు అందించిన వారిని ప్రభుత్వం ఎంపిక చేసి పురస్కారాలు అందిస్తోందన్నారు. సమావేశం అనంతరం పురస్కారాలకు ఎంపికైన వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్ స్వాగతో పన్యాసం చేయగా నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం. ఏసుబాబు, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు కంపర బాబి,నల్లబిల్లి సుజాత,బొర్రా రమణ, పలక సూర్య కుమారి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, ఈఈ మాధవి, పలువురు నాయకులు, కార్యకర్తలు వివిధ డివిజన్ల ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే జగన్ ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి**

**- దేవరపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం**

**- రాజ్యసభ సభ్యుడు బోసుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

**రావులపాలెం, ఫిబ్రవరి17 (ప్రభాతవార్త) :**

అభివృద్ధి, సంక్షేమమే జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలోని వైసీపీ ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో శనివారం ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని బాలయోగిపేట వద్ద నుంచి ప్రారంభించి ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అలాగే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని అధికారుల ద్వారా పరిష్కారం చూపారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ తో కలిసి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో నిర్మించిన సైకిల్ షెడ్డు ప్రారంభించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు పౌష్టికాహార కిట్లు, పండ్లు పంపిణీ చేసారు. తిమ్మప్ప దొడ్డిలో రూ.1.20 కోట్లతో నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభించారు. రూ.35 లక్షలతో నిర్మించే దేవరపల్లి - కొత్తపాలెం బి.టి.రోడ్డు పనులకు,



రూ.25 లక్షలతో నిర్మించే దేవరపల్లి - మట్టలదొడ్డి బి.టి.రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నారని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఎంతో ఆనందంగా జీవిస్తుందని అన్నారు. సంక్షేమ పథకాలతో గ్రామాల్లో నివసించే పేద ప్రజల ఆర్థిక స్థితి మెరుగవుతోందని, పేదరిక శాతం తగ్గిందని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# బాల శాస్త్రవేత్తల ఆలోచనలకు జాతీయస్థాయి గుర్తింపు

- జాతీయ స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపికైన తొండవరం ఉన్నత పాఠశాల ప్రాజెక్ట్..
- ఏపీ నుండి ఎంపికైన ఒకే ఒక ప్రాజెక్ట్..

**అంబాజీపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త..**

బాల శాస్త్రవేత్తల ఆలోచనలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించడంతో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం తొండవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక కావడంతో ప్రాజెక్టు రూపకర్తలు, సహాయ ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారులు అభినందించారు.

వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి తొండవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు కొబ్బరి పీచుతో తయారు చేసిన కోకోనట్ కోయర్ కార్బన్ డై ఆక్సైడ్ ఫిల్టర్ పాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక అయ్యిందని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి.కేశవాచార్యులు తెలిపారు.జాతీయస్థాయిలో గౌరవ మినిస్ట్రీస్ ఆఫ్ ఎడ్యుకేషన్,బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జైపూర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్.ఐ.సి. ఇన్నోవేషన్ కాంటెస్ట్ లో ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల తరఫున 2023-24 సంవత్సరానికి ప్రాజెక్టు జాతీయస్థాయిలో ఎంకైందన్నారు.

పాఠశాల సామాన్య శాస్త్ర ఉపాధ్యాయుడు కె.గణేష్ నరసింహారావు మారదర్శ ఉపాధ్యాయుడు గా (మెంటార్) వ్యవహరించిగా విద్యార్థులు ఎస్.శ్రీరామ్,ఎం.నమిత,ఎం.

పార్వతిలు రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయిలో ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని హెచ్.ఎం



పేర్కొన్నారు.ప్రాజెక్టు జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల డా.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యా శాఖాధికారి ఎం.కమల కుమారి,జిల్లా సైన్స్ అధికారి జి.వి.సుబ్రహ్మణ్యం,అంబాజీపేట ఎం.ఈ.ఓ. 1,2 లు కె.వెంకటేశ్వర రావు,ఎం.ప్రకాష్,పాఠశాల ఉపాధ్యాయులు, మెంటార్ గణేష్ నరసింహారావును,విద్యార్థులను అభినందించారు.

# బ్యాంకు మేనేజర్ దురుసు ప్రవర్తన పై ఎంపీపి పర్వత రాజబాబు ఆగ్రహం

**శంఖవరం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మండల కేంద్రం శంఖవరంలో గల ఎస్ బిఐ బ్రాంచి మేనేజర్ డ్వాక్రా రుణాల కోసం వచ్చిన మహిళలపై దురుసుగా ప్రవర్తించడంతో ఎంపీపి పర్వత రాజబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని గొంది, రాజవరం గ్రామాలకు చెందిన అడవి రాజులబాబు,వేగులమ్మ, కనకదుర్గ, నల్ల కొండమ్మ గ్రూపులకు చెందిన మహిళలు డ్వాక్రా రుణాలు పొందేందుకు బ్యాంకుకు వచ్చి వారి డాక్యుమెంట్లను మేనేజర్ కు సమర్పించారు. దీనితో డాక్యుమెంట్లును ఇప్పుడప్పుడే కాదంటూ వాటిని తిరస్కరించడంతో డ్వాక్రా మహిళలు ఎంపీపి పర్వత రాజబాబు దృష్టికి తీసుకెళ్లారు. తాము గతంలో తీసుకున్న డ్వాక్రా రుణాల బకాయి తీరిపోయి సుమారు 6 నెలల పైబడిందని, నాటి నుండి నేటి వరకు ఇదిగో అదిగో అంటూ వేరే కారణాలు చెబుతూ కాలం వెళ్ళబుచ్చుతున్నారు తప్ప తమకు రుణాలు ఇవ్వడం లేదని రాజబాబు చెంత డ్వాక్రా మహిళలు రాజబాబు చెంత తమ గోడు వెళ్ళబోసుకున్నారు. దీనితో ఎపిఎమ్ వెంకటరమణను డ్వాక్రా రుణాల మంజూరుకు ఎంత కాలం పడుతుందని అడగడంతో సుమారు నెల రోజుల వ్యవధిలో ఇవ్వవచ్చని ఏపిఎమ్ తెలిపారు. దీనితో ఎంపీపి పర్వత రాజబాబు బ్యాంక్ మేనేజర్ తో సంప్రదించగా కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యమైనదని, త్వరలోనే ఇచ్చేస్తానని చెప్పారు. డ్వాక్రా మహిళలు మరల బ్యాంకు మేనేజర్ ను కలవగా రుణాలు బ్యాంకు రుణాలురాజకీయ నాయకులు ఇస్తారా అంటూ వేంగంగా మాట్లాడి వారి డాక్యుమెంట్లను వారికి చెంతకు విసిరారు. బ్యాంకులో జరిగిన విషయాన్ని ఎంపీపి పర్వతకు తెలపడంతో బ్యాంక్ చెంకు చేరుకొన్న ఎంపీపి పర్వత డ్వాక్రా రుణ బకాయిలు తీరిపోయినాయి కాబట్టి మరలా రుణాలు త్వరితగతిన ఇవ్వాలని సూచించానన్నారు. అంతేగాని వారిని బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు కాకుండా కొత్త రుణాలు ఇచ్చి వారిని ఆదుకుంటారని ఆకాంక్షించామని, అంతేగాని రుణాలు అడిగిన డ్వాక్రా మహిళలపై



దురుసు ప్రవర్తన సరికాదన్నారు. డ్వాక్రా రుణాలు ప్రభుత్వ పథకమే కాబట్టి తాను సిఫార్సు చేశానన్నారు. బ్యాంకు పనులపై వస్తున్న పలువురు మహిళలపైన ఇదే రీతిలో దురుసుగా, చులకనగా మాట్లాడుచున్నారని పలువురు ఆరోపించారు. దీనిపై మేనేజర్ ఎంపీపి రాజబాబుకు, డ్వాక్రా మహిళలకు వివరణ ఇస్తూ సిబ్బంది కొరత, పని ఒత్తిడి పెరగడం వల్ల రుణాలు మంజూరులో కాస్త జాప్యం జరుగుతుందని, డ్వాక్రా గ్రూపులకు రుణాల మంజూరు త్వరితగతిన పూర్తి చేస్తానని హామీనివ్వడంతో ఎంపీపి రాజబాబు, డ్వాక్రా మహిళలు శాంతించారు. కార్యక్రమంలో ఎంపీపి పర్వత వెంట పడాల సతీష్, అడపా దొంగబాబు, రేలంగి సూర్యనారాయణ, బైరా రాంబాబు, కమ్మిలి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోసం లబ్ధిదారులను మోసగిస్తున్నారు

## మాజీ ఎమ్మెల్యే వర్మ



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 17ప్రభాతవార్త :**

త్వరలో జరగనున్న ఎన్నికలలో లబ్ధి పొందాలనే దురాశతోనే ప్రభుత్వం ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ డ్రామా ఆడుతూ లబ్ధిదారులను మోసం చేస్తుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మండలంలోని కొమరగిరిలో శనివారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అంటూ కేటాయించిన ఇళ్ల స్థలాలు ఎక్కడో ఎవరికి తెలియని పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. ఎక్కడో లబ్ధిదారులకు మరెక్కడో స్థలాలు కేటాయించి ఇబ్బందులకు ప్రభుత్వం గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం కాకినాడ ఎంపీ, పిఠాపురం ఎమ్మెల్యేలని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి రాగానే స్థానికులకే స్థలాలు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, మాజీ సర్పంచ్ కతారి రాజబాబు, మాజీ జడ్పీటీసీ చైతన్య రాజేష్, రాయుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కన్నబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన సునీల్

## : భారీ గజమాల తో ఘన స్వాగతం పలికిన మాజీ మంత్రి కురసాల

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**

వైసిపి కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ మాజీ మంత్రి, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కన్నబాబు ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. భారీ గజమాల తో ఎమ్మెల్యే కన్నబాబు, రూరల్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు కార్యకర్తలు సునీల్ కు ఘనస్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం సునీల్ , కన్నబాబు లు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం పార్టీని గెలిపిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ప్రతి పెద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు



నేరుగా వారి ఖాతాలో జమ చేశారని, సచివాలయం వ్యవస్థ తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారన్నారు. రాబోయే ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గం నుండి కన్నబాబు కు కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా తనకు ప్రజలు మద్దతు ఇవ్వాలని సునీల్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, జెడ్పీటీసీ సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, యాళ్ల సుబ్బారావు, ఎం.పి పిలు గోపిసెట్టి పద్మజ బాబ్జీ, పేంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ గీసాల శ్రీను, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గగారిన్, సర్పంచ్లు, ఎంపీటీసీలు వైసిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు..

**యానం ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం మున్సిపాలిటీ కార్యాలయంలో 2023- 24 సంవత్సరానికి గాను డే- నులం పథకం కింద అర్బన్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం వ్యక్తిగత వ్యాపార రుణం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 21- 2-2024 నుండి 23-2-2024 వరకు ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయంలో పరిపాలన అధికారి, మున్సిపల్ కమిషనర్ మరియు యానం బ్యాంక్ అధికారుల సమక్షంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని కావున దరఖాస్తుదారులు సంబంధిత పత్రాలతో హాజరుకావాలని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ కే రామకృష్ణ ఒక ప్రకటనలో కోరారు.

# శ్రీ బాల బాలాజీ స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

**మామిడికుదురు.ఫిబ్రవరి 17 ప్రభాతవార్త.**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, అప్పనపల్లి గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ బాల బాలాజీ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జున రావు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రంతో వేదాశీర్వచనం,అనంతరం స్వామి వారి చిత్రపటం,లడ్డూ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్,కార్యనిర్వాహణాధి కారిణి గ్రంధి మాధవి,ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు,గూటం శ్రీనివాస్ కొమ్ముల సూరిబాబు,ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల శింగరా చార్యులు,రెవెన్యూ అధికారులు, నగరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.సురేష్, పోలీస్ సిబ్బంది,ఆలయ అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.



# అంతర్వేది కి ప్రత్యేక బస్సులు

**అమలాపురం,ఫిబ్రవరి17,ప్రభాతవార్త.**

అంతర్వేది ఉత్సవాలకు భక్తుల సౌకర్యార్థం అమలాపురం ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు.అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం, రథోత్సవం పురస్కరించుకుని 19 వతేది ఉదయం నుండి ది 20వ తేదీ రాత్రి రథోత్సవం అయ్యే వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు.అమలాపురం - అంతర్వేది,అప్పనపల్లి - అంతర్వేది,పల్లం-అంతర్వేది రూట్ లలో ప్రయాణికుల కొరకు 40 ప్రత్యేక బస్సులు నడపబడుపుతున్నాయని ప్రయాణికులు ఈ బస్సులను వినియోగించుకోవాలని అమలాపురం డిపో మేనేజర్ సిహెచ్ ఎస్ఎన్. మూర్తి తెలిపారు.

# పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ చాటి మండలానికి పేరు తేవాలి.

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త.**

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థినుల వీడ్కోలు సభ ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ అధ్యక్షతన జరిగింది. మండల విద్యాశాఖాధికారి టి. సూరయ్య రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సూరయ్యరెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ప్రణాళిక బద్ధంగా చదివి అత్యున్నత ప్రతిభను కనబరిచి మండలానికి మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థినిలను ఒకవైపు చదివిస్తూ, వారి సంక్షేమాన్ని చూడటంలో ఆశ్రమోన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు విశేషంగా కృషి చేస్తున్నారని విద్య కమిటీ చైర్మన్ గూడెం లక్ష్మి అన్నారు. వివిధ సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి. మండల విద్యాశాఖాధికారి వారిని అధ్యాపకులు, విద్యార్థినులు శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వారాతి శైలజ, ఎంఈఓ 2 తూము సూరయ్యరెడ్డి, సి.ఆర్.పి చవల సతీష్, ఉపాధ్యాయులు వినయ, శాంతి, సత్యనారాయణమ్మ, కన్నయ్యమ్మ, నూకరత్నం, సత్యవేణి, పద్మావతి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE : VIZAG**
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**బ్రాంచ్ ఆఫీస్: రామేశ్వరం-(202910) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీమతి అర్థిల సరస్వతి, (అకౌంట్ నెం. 20297011001407),** భర్త : కె. పుల్లారావు, డి.నెం.2-127, తారకరామ కాలనీ, ఇంద్రపాలెం, కాకినాడ, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533006. **శ్రీ కెర్ల మెహర్ ప్రసన్ కుమార్,** తండ్రి : కె. పుల్లారావు, డి.నెం.2-127, తారకరామ కాలనీ, ఇంద్రపాలెం, కాకినాడ, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533006. **హామీదారులు : కెర్ల మెహర్ ప్రసన్ కుమార్,** తండ్రి : కె. పుల్లారావు, డి.నెం.2-192 & 2-193, తారకరామ కాలనీ, ఇంద్రపాలెం, కాకినాడ, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533006. **శ్రీమతి అర్థిల సరస్వతి,** భర్త : కె. పుల్లారావు, డి.నెం.2-192 & 2-193, తారకరామ కాలనీ, ఇంద్రపాలెం, కాకినాడ, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533006.
**డిమాండ్ నోటీసు తేది.03-01-2022, బకాయి మొత్తం: తేది.31-12-2021 నాటికి రూ.19,16,349/-** (అక్షరాల పంతొమ్మిది లక్షల పదహారు వేల మూడు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
**లాంఛనాత్మక స్వాధీనతా తేది : 04-06-2022**

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 06-03-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 25,000/-

**ఇ -వేలం తేది మరియు సమయం : 07-03-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ - 533006, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ, ఇంద్రపాలెం, తారకరామ నగర్ వద్ద సర్వే నెం.22/2బి, 3ఎ & 21/16ఎ, ప్లాట్ నెం.41 లోని 99 చ॥గ॥ల విస్తీర్ణంలో ఇ.నెం.2-192 & 2-193తో గల నివాస భవనం ఆస్తి. **హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.42, **ఉత్తరం :** 19 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** శ్రీమతి కె.వి.వి. పద్మ సుందరి గారికి చెందిన ప్లాట్ లోని భవనం, **దక్షిణం:** ప్లాట్ నెం.46. **(సేల్ డీడ్ నెం.7859/1998, తేది.07.12.1998)** | రూ. 41.80 లక్షలు | రూ. 4.18 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**ఇ-వేలం నియమ నిబంధనలు:**
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.07-03-2024 ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 13-02-2024
ప్రదేశం : విశాఖపట్నం

**SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన**

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



**Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps**

# శ్రీ బాల బాలాజీ స్వామివారిని దర్శించుకున్న భక్తులు.

మామిడికుదురు.ఫిబ్రవరి17 ప్రభాతవార్త.

అప్పనపల్లి, శ్రీ బాల బాలాజీ స్వామి వారిని శనివారం అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.ఈ ఒక్కరోజు దేవస్థానం నందు లడ్డుప్రసాద విక్రయం,దర్శనము టిక్కెట్ల విక్రయం ద్వారా రూ,1,14,719లు, నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.44,090 లు. వెరశి మొత్తం రూ.1,58,809 లు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారిణి గ్రంధి మాధవి తెలిపారు.శ్రీ స్వామి వారిని 2,863 మంది దర్శించుకుని వారిలో 2,095 మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు.రాయవరం మండలం వెదురుపాక వాస్తవ్యులు వానపల్లి సత్యనారాయణ మూర్తి, సూర్యచంద్రరావు వారి కుటుంబ సభ్యులు ప్రతీ సంవత్సరం ఆషాఢ బహుళ విదియ రోజున అన్నదానం జరిపించు నిమిత్తం రూ.10,116 లు నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళంగా ఇచ్చారు.వారికి ఆలయం తరుపున స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం ను అందించారు.ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ,ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.



# రాష్ట్రంలో 31 లక్షల అర్హులైన అక్క చెల్లెమ్మలకు ఇంటి స్థలాలు అందించిన ఘనత సీఎం జగనన్నది :

## మంత్రి వేణుగోపాలకృష్ణ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో

ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో 31 లక్షల అర్హులైన అక్క చెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలను అందించి సొంత ఇంటి కలను నెరవేర్చిన మనసున్న ప్రజానేత సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు.

శనివారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం మోరంపూడి 'డి' బ్లాక్ హుకుంపేట 224 టిడ్కో గృహాలను రాజమండ్రీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రూడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి మంత్రి వేణు గోపాలకృష్ణ టిడ్కో లబ్ధిదారులకు గృహ లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల సొంతింటి కలను జగనన్న పాలనలో సాకారం అయ్యిందని ప్రతి ఒక్కరికీ సొంత గూడును కల్పించడమే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు భరోసాగా నిలిచారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలకులు టిడ్కో ఇల్లు అసంపూర్తిగా నిర్మించి ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదని అన్నారు. నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి నిరుపేదలైన అక్క చెల్లెమ్మలకు టిడ్కో గృహాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించి అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను, పరిపాలనా సంస్కరణలు ద్వారా ప్రజలకు చేరవేసే బాధ్యతను తీసుకుని వాలంటరీ సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి గ్రామస్థాయిలోనే ప్రభుత్వ పథకాల లబ్ధిని అందిస్తున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఆశయం తప్ప ఆశ లేని నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అందుకు నిదర్శనంగా నేడు మోరంపూడి 'డి' బ్లాక్ 224 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అందించడమే అన్నారు . రాష్ట్రంలో ప్రతి పేదవాని పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో సముచిత స్థానాన్ని పొందాలన్నదే సీఎం సంకల్పమన్నారు. ఆ లక్ష్యంతో అమ్మ ఒడి అనే పథకాన్ని ప్రవేశపెట్టి బాల కార్మిక వ్యవస్థను రూపుమాపారన్నారు. తండ్రి డా. వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా 2.5 లక్షలతో పేదలకు ఖరీదైన వైద్యాన్ని అందిస్తే, నేడు ఆయన తనయుడుగా సీఎం జగన్మోహన్ రెడ్డి దానిని రు.25 లక్షలకు పెంచి పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు.

ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం



చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమనదని అన్నారు. లబ్ధిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు పైబడుతున్నా నేటికీ సొంత ఇల్లు లేని పేదలెందరో ఉన్నారని..ఇది చాలా విచారకరమని అన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చాలనే తపనతో సీఎం జగనన్న కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమందికి ఇళ్ళ స్థలాలు, ఇళ్లు నిర్మిస్తూ కొత్త ఊళ్ళనే సృష్టిస్తున్నారు అన్నారు. కొన్ని చోట్ల సాంకేతిక ఇబ్బందులు, మరికొన్ని చోట్ల ప్రతిపక్ష నేతలు సృష్టించిన అడ్డంకులు అధిగమిస్తూ ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి సర్వం సిద్ధం చేస్తున్నామని, అందరికీ ఇళ్ళ స్థలాలు ఇచ్చి తీరతామని చెప్పారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. జగనన్న మాట ఇచ్చారంటే మడమ తిప్పరనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసును అన్నారు. హుకుంపేట గ్రామంలో టిడ్కో గృహాలలో కొన్ని మరమ్మత్తులు చేయాల్సి ఉందని, వాటన్నిటినీ మూడు నాలుగు రోజుల్లో అధికార్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తారన్నారు. ఈ రోజు లబ్ధిదారులందరికీ టిడ్కో గృహాలు అందజేస్తున్నామని, మీ వద్ద ఉన్న డాక్యుమెంట్లు అధికారులకు చూపించి ఇంటి తాళాలు తీసుకోవచ్చునని చెప్పారు.

సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్ రామ్, రాజమండ్రి లోక్‌సభ వైసీపీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎంసీ ఏడీసీ సత్యవేణి, వైసీపీ నాయకులు సంకిస భవానీ ప్రియ, పలువురు వార్డు ఇన్చార్జులు, వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, ఆర్ఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిచ్చికుక్క స్వైరవిహారం. ఆరుగురికి గాయాలు

సీతానగరం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రాపాక పంచాయతీ పరిధిలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. రాపాక గ్రామంలో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం లోపు ఆరుగురిని కుక్క కరిచింది. ముగ్గురినీ తీవ్రంగా గాయపరిచడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారు. మండల వ్యాప్తంగా కుక్కల దాడులతో ప్రజలు హడలిపోతున్నారు. కుక్క కాటుకు గురైన వెంటనే గాయాన్ని శుభ్రంగా కడిగి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని ,పిచ్చికుక్క గా గుర్తిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద చికిత్స అనంతరం రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించాలని సీహెచ్ఓ వెంకట రత్నం తెలిపారు. ఇటీవల మండల వ్యాప్తంగా కుక్కల సంఖ్య విపరీతంగా పెరగడం వాటి వల్ల గాయాలు పాలై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



# యానం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మురుగునాధం

యానం ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

యానం నియోజకవర్గం యానాం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా మురుగునాధం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ సిబ్బంది సాదరస్వాగతం పలికి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు, ట్రాఫిక్ నియంత్రణ తదితర వాటికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై పువ్వల వీరభద్రస్వామి, ఎస్సై పట్టాభి తదితరులు పాల్గోన్నారు.



# చందన యాత్ర మహోత్సవాలలో తిరువీధి ఉత్సవం

ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

కోరుకొండ రోడ్డులోని సింహాచల నగర్ శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి క్షేత్రంలో శ్రీ మదుభయ వేదాన్తా చార్య పీఠం ట్రస్టు, శ్రీరంగం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న 22వ వార్షిక చందన యాత్ర మహోత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం తిరువీధి (గరుడ సేవ) ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్తలు కాలెపు సూర్య సింహాచలం, కాలెపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు అవసరాల శ్రీకిరణ్ స్వామి పర్యవేక్షణలో ఆలయం నుంచి మొదలైన గరుడ సేవ మేళతాళాలతో, బాణాసంచాతో కోలాహలంగా సాగింది. కంబాలచెర్వు, దేవీచౌక్, కోటగుమ్మం, మెయిన్ రోడ్డు, సాయికృష్ణ, భారతబొమ్మలు, జాంపేట, కంబాలచెర్వు మీదుగా దాదాపు 11కిలోమీటర్ల మేర ఊరేగింపు సాగి, తిరిగి ఆలయానికి చేరింది. ఆలయ ధర్మకర్తలు కాలెపు సూర్య సింహాచలం, కాలెపు నాగేశ్వరరావు, సూర్యకుమారి, వెంకట శ్రీదేవి, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు. కాగా ఉదయం సంతాన సాఫల్యం కోసం గరుడ ప్రసాద వితరణ చేసారు. 18వ తేదీ ఆదివారం సాయంత్రం తిరుకల్యాణ మహోత్సవం, 19వ తేదీ ఉదయం 6నుంచి సాయంత్రం 6గంటల వరకూ నిజరూప దర్శన సేవ జరుగుతాయి.





# యానాం జిప్మెర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

యానం ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

యానం నియోజకవర్గం యానాం లో కేంద్రప్రభుత్వ నిధులు సుమారు రూ.48.85 కోట్లు ఖర్చుతో నెలకొల్పిన జిప్మెర్ మల్టీస్పెషాలిటీ కన్సల్టింగ్ యూనిట్ ఆసుపత్రిని ఈనెల 25న ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ గుజరాత్ రాష్ట్రం రాజ్కోట్ లో గల ఎయిమ్స్ నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించనున్న నేపథ్యంలో స్థానిక అధికారయంత్రాంగం ఏర్పాట్లును చేస్తుంది. ఇప్పటికే జిప్మెర్ ఆసుపత్రి ప్రాంగణంను శుభ్రపరిచేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రధానవైద్యాధికారి దిలీప్ మౌర్య మున్సిపల్ కమీషనర్కు లేఖ రాసారు. ఇంతముందే పరిపాలనాధికారి మునిస్వామి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు ప్రారంభోత్సవానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు గూర్చి సమీక్షించారు. నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్(నిక్ నెట్) సహకారంతో ఆన్లైన్కు సంబంధించి ఏర్పాట్లును చేయనున్నారు. దీనికి సంబంధించి పెద్ద స్క్రీన్ ఏర్పాటు తదితరమైనవాటిని చేపట్టనున్నారు.




# జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా 'అరిగెల'..

అంబాజీపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త..

అంబాజీపేట మండలం జనసేన పార్టీ మాచవరం గ్రామ శాఖ అధ్యక్షుడిగా అరిగెల వెంకట నాగేశ్వరావు (బుజ్జి) ఇటీవల నియమితులయ్యారు. ఈ మేరకు పి.గన్నవరంలోని జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజవర్గ ఇన్చార్జి గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాన్ని బుజ్జికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి సత్యనారాయణ, ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధితోపాటు, ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపులో కీలక పాత్ర పోషించాలని బుజ్జికి సూచించారు. అనంతరం బుజ్జిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబాజీపేట, పి. గన్నవరం మండల శాఖల అధ్యక్షులు దొమ్మేటి సాయి కృష్ణ, సాధనాల శ్రీ వెంకటేశ్వరరావు, వంగా చిన్న తదితరులు పాల్గొన్నారు.



# 20న ఆరోగ్య అవగాహన సదస్సు

అమలాపురం,ఫిబ్రవరి17,,ప్రభాతవార్త.

ఈనెల 20వ తేదీ మంగళవారంఆరోగ్య అవగాహన సదస్సునిర్వహించనున్నట్లు సాయి సంజీవిని వాకర్స్ యోగ ఆరోగ్య సంస్థ అధ్యక్షులు,మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు వెంకటరాజు నాని రాజు శనివారం తెలిపారు. అమలాపురం సాయి సంజీవిని వాకర్స్ యోగ ఆరోగ్య సేవా సంస్థ, మహిళా ఆరోగ్య సంస్థ పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గుండె వ్యాధులు,ఎముకలు,కీళ్ల సమస్యలు పై ఆరోగ్య అవగాహన సదస్సు స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.గుండె వ్యాధులు- ఆరోగ్య సమస్యలు అవగాహన అంశంపై అంతర్జాతీయ గుండె వైద్య నిపుణులు డాక్టర్ జి.అభిషేక రవి వర్మ,కీళ్లు,వెన్ను,మోకాళ్లు నొప్పులు-సమస్యలు అవగాహన అనే అంశంపై ప్రముఖ ఎముకలు కీళ్లు, కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ ఎం విజయ్ కుమార్ ప్రసంగిస్తారని ఆయన అన్నారు. ఈ ఆరోగ్య అవగాహన సదస్సు ను అందరూ సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రానున్నది మన ప్రభుత్వమే

## జనసేన ఇన్ ఛార్జి రాజబాబు

అల్లవరం, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :

వైసీపీ పాలనకు ప్రజలు విసిగిపోయారని ఇష్టారాజ్యంగా ధరలు పెంచి సామాన్యుల నడ్డివిరుస్తున్నారని రానున్న ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావటం తథ్యమన్నారు జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జి శెట్టిబత్తుల రాజబాబు. అల్లవరం గ్రామంలో రాజబాబు ఆధ్వర్యంలో 102 రోజు మహాసంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన పార్టీ అధికారంలోకి రావాలని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజబాబు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలను అడ్డగోలుగా పెంచి పేదవారిని అర్థిక ఇబ్బందులులోకి వైసీపీ నెట్టిందన్నారు. ఉద్యగుల నుండి సామాన్యుల వరకు అంతా వైసీపీ పాలనతో విసిగెత్తిపోయి ఉన్నారన్నారు. అల్లవరంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం గ్రామాలలో తాగునీరు అందించక తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహా సంకల్ప యాత్రలో రాజబాబుకు మహిళలు వివరించారు. జనసేన పార్టీ ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ చికిలే చిట్టిబాబు, మోకా బాలయోగి, కంకిపాటి చిన్న వీరబాబు, పిల్లా ప్రసాదు, సందడి శ్రీను, కామిశెట్టి వెంకటరత్నం, కంకిపాటి అరుణ, కంకిపాటి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు



# కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

అంబాజీపేట,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త..

పొన్నమండ గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 13 ఏళ్ళ బళ్ళ రామయోచనకు అంబాజీపేట ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆర్థికసాయాన్ని పంపిణీ చేశారు. రామ యోచనకు రెండు కిడ్నీలు పాడవటంతోట్రాన్స్ప్లాంట్ కోసం ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నాడన్నారు. రామ యోచన వైద్య ఖర్చులకు రూ.12,300లు ఆర్థిక సాయాన్ని అందించామని ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్ఫింగ్ సంస్థ నిర్వాహకులు తెలిపారు.



SAT-VAARTHA_SAT-VAARTHA.qxd 17-02-2024 11:17 PM Page 4



# మొగళ్లమూరులో ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమం

**అల్లవరం, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :**

మండలంలోని మొగళ్లమూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అల్లవరం మండల శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి, సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు పిలుపు మేరకు మొగళ్లమూరులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సాధనాల చిన సత్యనారాయణ అధ్యక్షతన గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. వైయస్ షర్మిలారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్

బలపడుతుందని పేద బడుగు బలహీన వర్గాలతోపాటు మైనారిటీ మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి రక్షణ, అభివృద్ధి, సంక్షేమం, భద్రత, భరోసా అని వారు పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవినీతి అక్రమాలు మతతత్వ కలహాలుతో దేశాన్ని భ్రష్టు పట్టించే విధంగా 10 ఏళ్ల పాలన సాగించిందని విమర్శించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దళిత సంక్షేమ పథకాలను తీసివేసి రాష్ట్రానికి రాజధాని లేక ప్రత్యేక హెూదా, విభజన చట్టంలో హామీల నెరవేర్చమని కనీసం బిజెపి ప్రభుత్వాన్ని అడగలేని దయనీయ స్థితిలో ఉన్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి



జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యగా ఈ ఐదు సంవత్సరాలు పరిపాలన సాగించారని 2024 ఎన్నికలలో కేంద్రంలో రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ కార్యక్రమంలో పాల్గొన్నా పిసిసి జనరల్ సెక్రటరీ అయితా బత్తుల సుభాషిణి పేర్కొన్నారు. ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆప్షన్ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, పిసిసి ఉపాధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు, అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, పోలిశెట్ట హరిబాబు, రాయుడు వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల ప్రసాద్, బీసీ విభాగం అధ్యక్షులు కుడిపూడి శ్రీనివాస, ఓ బి సి కోఆర్డినేటర్ బి ఏ జె డబ్ల్యూ రెడ్డి బాబు, రాయుడు గంగాభవాని, మొల్లేటి వెంకటేశ్వరరావు, అయితాబత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తంటికొండ వెంకన్నను దర్శించుకున్న వైసీపీ యువనేత తోటరాంజి

## తోట రామ్ జి కి పూర్ణకుంభంతో స్వాగతం...

**గోకవరం ఫిబ్రవరి 17 ప్రభాత వార్త**

గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వెంకటగిరి కొండపై వెలసిన దివ్యక్షేత్రం లొ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం జగ్గంపేట నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ తోట నరసింహం తనయుడు వైకాపా యువ నేత తోటరాంజి తంటికొండ వెంకన్నను దర్శించుకున్నారు. తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి గండి వెంకట లక్ష్మి కుమార్ మరియు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం తోటరాంజీ మీడియాతో మాట్లాడుతూ తంటికొండ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు ఇంటి వద్ద మండల కార్యకర్తలతో ఆయన సమావేశం అయ్యారు.తంటికొండ గ్రామంలో తోట రాంజీ సమక్షంలో పలువురు వైకాపా లో చేరారు. ఈ కార్యక్రమంలో తోటరాంజీ వెంట వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, మండల వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, మండల అధ్యక్షులు పాటి రాంబాబు, గోకవరం సొసైటీ అధ్యక్షులు దాసరి చినబాబు, కర్రీ సూరారెడ్డి, అక్షింతల రాజా, దాసరి సీతబాబు, నరాల శెట్టి నరసయ్య, తంటికొండ సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ, అచ్యుతాపురం సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...



# ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయ్యే అధికారులు సిబ్బంది నిబద్ధత కలిగి ఉండాలి:

## జిల్లా ఎన్నికల అధికారి కే. మాధవీలత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

ఎన్నికల విధులలో ఎటువంటి అలసత్వం వహించకుండా నిబద్ధత కలిగి వివిధ బాధ్యతలు నిర్వహించే బృందాలు విధులను నిర్వర్తించాల్సి ఉంటుందనీ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత స్పష్టం చేశారు

శనివారం స్థానిక జి ఎస్ ఎల్ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, మీడియా సర్టిఫికేషన్ మరియు పర్యవేక్షణ కమిటీ, సి విజిల్, ఎన్నికల నిర్బంధ నిర్వహణా వ్యవస్థ బృందాల అధికారుల శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ మాధవీలత, ఎస్పీ పీ. జగదీష్, జెసి తేజ్ భరత్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత ఎన్నికల నిర్వహణ ప్రక్రియ లో వివిధ బాధ్యతలు చేపట్టి వాటినీ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేసేలా విధులను నిర్వర్తించాల్సి ఉందన్నారు.




పోటీలో నిలబడే అభ్యర్థులు చేసే ఖర్చులు, ప్రచారం, ర్యాలీలు తదితర విభాగాల వారీగా ప్రత్యేక పర్యవేక్షణ చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు అభ్యర్థులు చేసే ఖర్చులకి సంబందించి పూర్తి స్థాయిలో వివరాలు సేకరించడం, వాటినీ నిర్ధారణ చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివిధ మాధ్యమాల్లో పేపర్లు, టివిలు, సామాజిక మాధ్యమాల్లో, రేడియో, ఎఫ్ ఎమ్ లలో వొచ్చే ప్రకటనల విషయంలో కూడా నిఘా పెట్టాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి విషయంలో రాజకీయ పార్టీలు, పోటీలో నిలబడే అభ్యర్థులు ఖచ్చితంగా నియమావళి ఉల్లంఘన చెయ్యకుండా పర్యవేక్షణ చెయ్యడం, వాటినీ వీడియో రికార్డింగ్ చెయ్యడం కోసం ప్రత్యేక బృందాలు విధులను నిర్వర్తించాల్సి ఉంటుందనీ అన్నారు. ఫ్లయింగ్, గణాంక, వీడియో సర్వైవల్ బృందాలు విధులను అత్యంత ప్రాధాన్యత తో నిర్వహించాలని మాధవీలత స్పష్టం చేశారు. సీ విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదుల మేరకు సంభందిత నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ప్రత్యేక దృష్టి పెట్టి వివరణ కోరడం జరగాలి అని పేర్కొన్నారు. ఎన్నికల నిర్బంధ నిర్వహణా వ్యవస్థ బృందాలలో పోలీస్, ఆదాయ పన్ను, రాష్ట్ర ఎక్సైజ్, కేంద్ర, రాష్ట్రా గూడ్స్ మరియు సర్వీస్ ట్యాక్స్ అధికారులు విధులు నిర్వర్తించడం జరుగుతుందనీ అన్నారు. ఎన్నికలలో జరిగిన ఖర్చులు, ఇతర అనుబంధ కార్యకలాపాలు పై నిఘా పెట్టాల్సి ఉంటుందనీ తెలియ చేశారు.

జిల్లా ఎస్పీ పి. జగదీష్ మాట్లడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నియమావళిని ఖచ్చితంగా పాటించడంలో వివిధ బాధ్యతలు నిర్వహించే అధికారులు ఎటువంటి సందేహాలు వొచ్చిన వెంటనే నివృత్తి చేసుకోవాలనీ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ సజావుగా సాగడానికి అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని కోరారు.


ఈ శిక్షణా కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ , డి ఆర్వో జి. నరసింహులు, ఆర్వో లు, ఈ ఆర్వొలు, వివిధ బాధ్యతలు బృందాల అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటి పార్థీవలింగ రుద్రాభిషేకం కు పూజ్య శ్రీశ్రీశ్రీ మాత శివానంద సరస్వతి

## -జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాకలో నిర్వహిస్తున్న కోటి పార్థివ లింగ రుద్రాభిషేకం (మట్టి శివలింగాలు) కు పూజ్య శ్రీశ్రీశ్రీ మాత శివానంద సరస్వతి వారికి శనివారం గుంటూరు జిల్లా తాడేపల్లి నీళ్ళకృష్ణానగర్ ఆశ్రమంలో కలిసి ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించినట్లు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తెలిపారు.ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ మా స్వగ్రామం ఇర్రిపాకలో నిర్వహించే ఫిబ్రవరి 26 నుంచి మార్చి 7వ తేదీ వరకు కోటి పార్థివలింగ రుద్రాభిషేకం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పూజ్య శ్రీ శ్రీ శ్రీ మాత శివానంద సరస్వతి వారికి ఆహ్వాన పత్రం అందించి 11 రోజుల్లో ఏదో ఒక రోజు రావాలని కోరడం జరిగిందని అన్నారు.



# మందేశ్వర స్వామికి పెద్ద ఎత్తున తైలాభిషేకాలు - రూ. 107,410 ఆదాయం

**కొత్తపేట ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)**

కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనీశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారికి తైలాభిషేకాలు జరిపించుకున్నారు. వేకువజామునుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి కే. విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసారు. రైల్వే శాఖ విజయవాడ ఏడిఆర్ఎం డి. శ్రీనివాసరావు స్వామి వారిని దర్శించుకున్నారు. తైలాభిషేకాల ద్వారా రూ.81,787, అన్న ప్రసాద విరాళాలుగా రూ.25,623 వెరసి రూ.107,410 ఆదాయం వచ్చిందని ఈవో విజయలక్ష్మి తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించండి

**అల్లవరం, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :**

ఎంట్రుకోన గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి తిక్కిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షన ఎన్నికల నిర్వహణ, ఎన్నికల ప్రశాంత వాతావరణంలో నిర్వహించటానికి అవగాహన సదస్సును నిర్వహించారు. సమావేశంలో అల్లవరం ఎస్.ఐ హరీష్ కుమార్ గ్రామ ప్రజలకు, వివిధ పార్టీల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పలు అంశాలుపై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రశాంత వాతావరణంలో నిర్వహించటానికి అందరు సహకరించవలసిందిగా కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని గ్రామంలో ఓటరును ఎవరు ప్రలోభ పెట్టిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సర్పంచి మాట్లాడుతూ విధి నిర్వహణ లో అత్యుత్తమ సేవ చేస్తున్న ఎస్.ఐ హరీష్ కుమార్ ను గ్రామ ప్రజలు సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీ నాయకులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, వాలంటీర్లు ,సచివాలయ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






శనివారం పుస్తక ప్రదర్శనలో మాట్లాడుతున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

## సంస్కారవంత సమాజం పుస్తక పఠనంతోనే సాధ్యం

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (ముషీరాబాద్), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** సంస్కారవంతమైన సమాజం పుస్తక పఠనంతోనే సాధ్యమవుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం సాయంత్రం ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు పుస్తక స్టాల్స్, పుస్తకాలను ఆయన పరిశీలించారు.

అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ మన దేశంలో వివిధ భాషలు, వివిధ సంస్కృతులు ఉన్నాయని, ఎన్ని భాషలు ఉన్నా మన మాతృభాషలో ఎంత ఎక్కువ అధ్యయనం చేస్తే అంత మంచిదని అన్నారు. పుస్తక పఠనం అంటే జ్ఞానాన్ని పెంచుకోవట మేనని, పుస్తకం చదివిన వారు జ్ఞాని అని, పుస్తకం చదివిన వారికి విషయ పరిజ్ఞానం ఎక్కువగా ఉంటుందని, వారు ఎలాంటి ఆటుపోటులనైనా ఎదుర్కొనే శక్తివంతులుగా ఉంటారని తెలిపారు. కానీ ఈ రోజు విషయ పరిజ్ఞానం లేకున్నా వాక్చాతుర్యంతోటి వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం కలుషితం కావటానికి కారణం భాషమీద, విషయం మీద పట్టు లేకపోవటమే నని అన్నారు. నేటి కాలంలో పిల్లలు ఫోన్‌లకు, ఇంటర్‌నెట్‌లకు ఆకర్షితులవుతున్నారని, తల్లి తండ్రులు చిన్నతనం నుండే తమ పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయాలని సూచించారు. పిల్లలకు ఇటువంటి ప్రదర్శనల వల్ల పుస్తక పఠనం పట్ల ఆసక్తి కూడా పెరుగుతుందని, తద్వారా విజ్ఞానం పెంపొందించుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

## ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలోని మహిళలకు రేవంత్‌రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో భర్తీ చేసే ఉద్యోగ నియామకాల్లో మహిళలకు 33 శాతం సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రత్యేక రోస్టర్ పాయింట్ కేటాయించకుండా ఓసీ, ఇడబ్ల్యుఎస్, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్ మెన్, క్రీడాకారుల విభాగాల్లో సమాంతర రిజర్వేషన్లను అమలు చేయనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. ఇదే సమయంలో వర్టికల్ రిజర్వేషన్లకు సంబంధించి గతంలో ఇచ్చిన జీవో నంబరు 41/1996, జీవో నెంబరు 56/1996 ఉత్తర్వులను రద్దు చేస్తూ మరో నిర్ణయం తీసుకుంది.

## రాష్ట్రంలోని మూడు పంటలకు జిఐ ట్యాగ్

### జాబితాలో మామిడి, సీతాఫలం, పసుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇప్పటికే కొన్నింటికి ప్రాంతాల వారీగా జీఐ ట్యాగ్ రాగా తాజాగా మరో మూడు పంటలకు గుర్తింపు లభించనుంది. ప్రత్యేకంగా ఒక భౌగోళిక ప్రాంతం నుండి వచ్చే ఉత్పత్తులకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ)ని కేంద్రం వర్తింప చేస్తుంది. ఇందులో భాగంగా తెలంగాణ నుండి ఇప్పటికే తాండూర్ కందిపప్పు, హైదరాబాద్ హలీంకు జీఐ ట్యాగ్ వచ్చింది. త్వరలో మామిడి, సీత్‌ఫలం, పసుపు పంటలకు ఆ గుర్తింపు రానుంది. ఈ మేరకు వీటికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఈ ప్రతిపాదనల్లో వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి బాలానగర్ సీతాఫలం, కల్లాపూర్ మామిడి, నిజామబాద్ పసుపు, నల్లగొండ పచ్చడి దోసకాయ ఉన్నాయి. ఇక వస్తువుల విభాగం విషయానికి వస్తే హైదరాబాద్ లాక్ బ్యాంగిల్స్, సిద్దిపేట్ బాటిక్ పెయింటింగ్స్ జిఐ ట్యాగ్ పరిశీలనలో ఉన్నాయి. ఇందులో నాలుగు వ్యవసాయ ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ రానున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. కాగా ఇప్పటికే తెలంగాణకు చెందిన అనేక ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ ఉంది. ఫలితంగా దేశంలో తెలంగాణ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ జీఐ వల్ల మార్కెట్‌లో సంబంధిత గుర్తింపు పొందిన వ్యవసాయ, ఉద్యాన పంటలు, వస్తువులకు మంచి రేటుతో పాటు, ఎగుమతి అవకాశాలకు దోహదపడతాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉత్పత్తులకు డిమాండ్ పెరగడంతో పాటు, ఆర్థికవృద్ధికి తోడ్పతుంది. అంతేకాకుండా మంచి లక్షణాలు, నాణ్యమైన ఉత్పత్తులను పొందడానికి సహాయపడుతుంది. ట్యాగ్ ఉన్న ఉత్పత్తులను ఇతరులు అనధికారికంగా ఉపయోగించడాన్ని నిరోధిస్తుందని అధికారులు తెలిపారు.

## ఎక్కడ నీళ్లొచ్చినా కాళేశ్వరం నీళ్లే అంటూ ప్రచారం

### గోబెల్స్ హరీశ్ అని పేరుంటే బాగుండేది: డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** గోబెల్స్ హరీష్ అని పేరు పెట్టుకుంటే బాగుండేది. రెండు ప్రంచ యుద్దంలో గోబెల్స్ అబద్దాలు చెప్పినట్లు ఈయన చెబుతున్నారు అని డిప్యుటీ సీఎం భట్టి ఎద్దేవా చేశారు. మేడిగడ్డ బ్యారేజీ 180 టీఎంసీలని చెప్పారని, కానీ అంతా ఫాల్స్ ప్రచారమని కొట్టిపారేశారు. మేడిగడ్డనుంచి మొత్తం లిఫ్ట్ చేసిన నీటి వివరాలను ఆయన సభకు వివరించారు. ఏడాదికి 180 టీఎంసీలని చెప్పి 5ఏళ్లలో మొత్తంగా 163 టీఎంసీలు వదిలారన్నారు. సముద్రంలోకి 51టీఎంసీలుపోగా, 112 టీఎంసీలు మిగిలాయన్నారు. 10 టీఎంసీలు ట్రాన్స్‌మిషన్ లాస్‌కింద పోయాయని తెలిపారు. మొత్తంగా 1 టీఎంసీ 10వేల ఎకరాలకు పారినా, 5ఏళ్లలో 6,50,000 ఎకరాలు, ఏడాదికి 1.30లక్షల ఎకరాలకే పారిందని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లొచ్చినా కాళేశ్వరం నీళ్లే అంటారని ఎద్దేవా చేశారు.

**కోటి ఎకరాలకు నీళ్లని.. కనీసం లక్ష ఎకరాలకు కూడా ఇవ్వలేదు: ఎమ్మెల్యే విజయరమణారావు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మారుస్తామన్న గత బీఆరెస్ ప్రభుత్వం కనీసం లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని పెద్దపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరమణారావు విమర్శించారు. పది సంవత్సరాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యమని పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీలో ఇరిగేషన్‌పై ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో నీటి పారుదల శాఖ మంత్రిగా పని చేసిన హరీష్‌రావు అసెంబ్లీలో అన్నీ అబద్దాలే మాట్లాడారని విమర్శించారు.

**కాళేశ్వరంపై సిబిఐ విచారణ జరగాల్సిందే: బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** గత బీఆరెస్ ప్రభుత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరగాల్సిందేనని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జరిగిన అవినీతికి సంబంధించిన రుజువులన్నీ తన వద్ద ఉన్నాయని బీజేపీ సిబీఐ విచారణ నిర్వహిస్తే వాటిని ఇస్తానన్న అప్పటి పీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు.

## ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలన్నదే బిఆర్ఎస్ ఆత్రుత

### అందుకే నాణ్యతకు తిలోదకాలు

### తెలంగాణ వచ్చి పదేళ్లయినా ఉమ్మడి ఎపి చర్చ ఎందుకు?

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు వారికి లేదు

### కెసిఆర్ చర్చకు ఎందుకు రావడం లేదు ?

### అసెంబ్లీలో బిఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి ఫైర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నందునే పోరాటాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ సాధించి పదేళ్ల గడచినప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఇంకా ఉమ్మడి ఏపీ గురించి ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో భాగంగా శనివారం ప్రభుత్వం ఇరిగేషన్‌పై ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొందరపాటు చర్యలతో రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ప్రాజెక్టులను త్వరగా కట్టాలన్న ఆతృత తప్ప వాటి నాణ్యత గురించి పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కూలిపోయిందనీ, అసెంబ్లీ ఎన్నికలకు 45 రోజులు ముందుగా సీఎంగా కేసీఆర్ ఉన్న సమయంలో మేడిగడ్డ కుంగిపోతే అప్పటి ప్రభుత్వం నిల్వ ఉన్న నీటిని రిజర్వాయర్లలో ఎందుకు నింపలేదని ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన తరువాత ఎంత నీటిని ఎత్తిపోశారో లెక్కలు చెప్పగలరా అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అంతా తానే అని చెప్పుకున్న అప్పటి సీఎం కేసీఆర్ ఇప్పుడు ప్రాజెక్టుపై చర్చ పెడితే అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని నిలదీశారు. నల్లగొండ సభలో రెండు మూడు పిల్లర్లు కుంగితే తప్పా అని వ్యాఖ్యానించిన మాజీ సీఎం కేసీఆర్ అసలు అక్కడ పిల్లర్లు ఎందుకు కుంగాయో, అందుకు బాధ్యులు ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకనాడు కేసీఆర్‌కు దేవాలయం అయిన మేడిగడ్డ ఇప్పుడు బొందలగడ్డగా ఎలా మారిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రస్తుతం కళ్ల ముందు కనిపిస్తున్న దృశ్యాలను కూడా బీఆర్ఎస్ నేతలు అంగీకరించం లేదన్నారు. ప్రస్తుతం కుంగిన మూడు పిల్లర్లే కాదు, మరో మూడు ప్రాజెక్టుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగానే ఉందన్నారు. తప్పుడు నిర్ణయాలు, తొందరపాటు చర్యలతో రాష్ట్రాన్ని అథోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలకు కొత్త ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదనీ, కేవలం సలహాలు మాత్రమే ఇచ్చే హక్కు మాత్రమే ఉందన్నారు. డిజైన్లు మార్పు పేరుతో గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు దోపిడీ చేసిన కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత దుస్తితికి కారణమని ఆక్షేపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పుడు తొందరపాటు పనులను తాము చేయబోమనీ, అన్నీ ఆలోచించి చిత్తశుద్ధితో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలన్నింటినీ సరిదిద్దుతామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## అప్పల కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌లు

### రాబోయే పదేళ్లలో ఖజానాపై రూ.56,310కోట్ల వడ్డీభారం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** అప్పల కోసం గత ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి రాబోయే పదేళ్ళలో రూ.56310 కోట్ల వడ్డీభారం వడ్డించింది..మిషన్ భగీరత కార్పొరేషన్‌తో ప్రారంభమై సాగునీటి ప్రాజెక్టుల వరకు ఒక్కొక్కొ ప్రాజెక్టులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. ఏడు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో 84090 కోట్లు రుణం తెలంగాణ ప్రభుత్వం తీసుకొంది. సాగునీటి ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వం చేసిన అప్పులు తడిసి మోపడయ్యాయి.

రాబోయే పది సంవత్సరాల్లో 1,35,654 కోట్ల రూపాయలు వడ్డీతో కలిసి చెల్లించాల్సి వుంది. ఇందులో అసలు కోసం 79343 కోట్లు కాగా వడ్డీ కోసం 56310 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 93872 కోట్ల రూపాయలను డిసెంబర్ 23 వరకు వ్యయం చేసింది. ఇందులో ప్రభుత్వం నిధులు 20413రూపాయలు ఖర్చుచేయగా 61665రూపాయలు రుణం తెచ్చారు. రంగారెడ్డి ఎత్తి పోతల పథకంకు కార్పోరేషన్ 7141కోట్లురుణం తెచ్చారు. తెలంగాణ స్టేట్ వాటర్ రిసోర్సెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కారొరేషన్ లిమిటెడ్ ద్వారా 15284కోట్లు రుణాలు తెచ్చి ఇందిరమ్మ వరదకాలువ, దేవాదుల ఎత్తిపోతపథకం, సమ్మక్క సాగర్,సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ ఐదు ప్రాజెక్టుల కోసం రుణం తీసుకున్నారు.సీతారామ ఎత్తిపోతల పథంక కోసం రూ. 5387కోట్లు, సమ్మక్కసాగర్ రూ.1621,దేవాదుల ఎత్తిపోతలకు రూ. 3591కోట్లు, ఇందిరమ్మ కాలువకు రూ. 3669కోట్లు సీతమ్మ సాగర్‌కు రూ.1016కోట్లు అప్పులు చేశారు.

## మిడ్‌మానేరు మీ హయాంలో జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తా!

### మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మిడ్ మానేరు 2014 ముందే పూర్తిచేసినట్లు నిరూపిస్తే తాను రాజీనామా చేసి ఇక రాజకీయాలకు దూరంగా వుంటాని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం సభలో ఇరిగేషన్‌శాఖ ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై ఆయన మాట్లాడుతూ శ్వేతపత్రం సత్యదూరంగా వుందని అన్నారు. మిడ్‌మానేరు కాంగ్రెస్‌హయాంలో పూర్తైయ్యిందని చెప్పడం పెద్ద అబద్ధం అని ఆయన అన్నారు.రూ.775 కోట్లతో మిడ్‌మానేరు పూర్తి చేశామని తెలిపారు. ఇదివైట్‌పేపర్‌కాదు ఫాల్స్ పేపర్ అని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

## 400 కిలోల గంజాయి పట్టివేత

### పోలీసుల అదుపులో ఎనిమిది మంది నిందితులు

### ప్రైవేట్ ట్రావెల్స్‌పై దృష్టి సారిస్తాం

### ప్రయాణికులను చెక్ చేయకుండా ఎక్కించుకోవద్దు

### మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 17; ప్రభాతవార్త:** ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా తరలిస్తున్న400 కిలోల గంజాయిని భద్రాచలం టౌన్ పోలీసులు పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో శనివారం మీడియాకు ఎస్పీ రోహిత్‌రాజు వివరాలను వెల్లడించారు.ప్రైవేట్ ట్రావెల్స్ పై దృష్టి సారిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెలర్స్ ఎవరైతే తమ వాహనంలో ఎక్కుతున్నారో వారిని చెక్ చేసిన తర్వాతనే ఎక్కించుకోవాలన్నారు. గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్‌లో వచ్చేవి తెలియకుండా పోతుందని, ఎక్కువగా గంజాయిని ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్‌ల ద్వారా తరలిపోతుందని, పోలీసులకు ట్రాన్స్‌పోర్టర్లు సహకరించాలని అన్నారు. స్టేషన్ల వారీగా ఖాళీ ప్రదేశాల్లో మద్యం, గంజాయి సేవిస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. భద్రాచలం టౌన్ ఎస్సై పీవీఎన్‌రావు సిబ్బందితో శనివారం ఉదయం వేకువజామున ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఆపి తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి బస్సులో నుంచి కిందకు దిగడానికి ప్రయత్నిస్తుండగా వెంటనే పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

పట్టుబడిన నిందితులతోపాటు బస్‌లోనే ఉన్న ఏడుగురు అతని సమీప బంధువులు కలిసి గంజాయిని కలిమెల, మల్కానగిరి, ఒడిశా నుంచి కోలానంద్ అలియాస్ బుజ్జి, బాల్‌రెడ్డి నుంచి 4 క్వింటాళ్ల గంజాయిని తక్కువ ధరకు కొనుగోలుచేసి ఆ గంజాయిని ప్యాకెట్లు తయారుచేసి వాటిని ఎవరు కనిపెట్టకుండా సాధారణ ప్రయాణికులు లాగా నమ్మించి ప్లాస్టిక్, డోర్ మ్యాట్‌లు అమ్మే వాళ్లలా నటిస్తూ గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తుండగా భద్రాచలం టౌన్ పోలీసు సదరు వ్యక్తులను అరెస్టు చేశారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.కోటి ఉంటుందని చెప్పారు. పట్టుబడిన వారిలో హర్యానాకు చెందిన జల్జీత్, రవిదాస్, సూరజ్ బాన్, గీన్న, తక్‌దిర్, రామోహార్, బజాని, రాజ్‌పతిలను అరెస్టు చేశామన్నారు. యువత మత్తు పదార్థాలను వినియోగించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఎవరైనా మత్తు పదార్థాలను తీసుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## కృష్ణా జలాల్లో న్యాయబద్ధ వాటా సాధనలో బిఆర్ఎస్ విఫలం

### 555 టిఎంసిలు తెచ్చుకోవాలనే సోయిలేని గత పాలకులు

### కెఆర్‌ఎంబికి ఎట్టి పరిస్థితిలో కృష్ణా బేసిన్ ప్రాజెక్టులు అప్పగించం

### 'తెలంగాణ సాగునీటి పారుదల రంగం-శ్వేతపత్రం'పై లఘు చర్చలో మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** కృష్ణానది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధంగా రావాల్సిన వాటాలను సాధించడంలో గత ప్రభుత్వంపూర్తిగా విఫలమైందని, గడచిన పదేళ్ళలోనూ కృష్ణా నదిపై ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని దీంతో దక్షిణ తెలంగాణ జిల్లాలైన మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ,ఖమ్మం జిల్లాలకు తీరని అన్యాయం జరిగిందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారను. "తెలంగాణ సాగునీటి పారుదల రంగం-శ్వేతపత్రం"పై జరిగిన లఘు చర్చను ఉత్తమ్ ప్రారంభిస్తూ అంతర్జాతీయ నదిజలాల న్యాయ సూత్రాల ప్రకారం న్యాయబద్ధంగా తెలంగాణ కు 555టిఎంసిలు నీటివాటా తెచ్చుకోవాలనే సోయి గత ప్రభుత్వంకు లేకుండా పోయిందని ఆరోపించారు. ఎపికి 512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు పంపిణీ చేసినా తెలంగాణ ప్రభుత్వం నోరు మెదపడక మహబూబ్‌నగర్, నల్లగొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల కాడినోటి ముద్దను ఎత్తకొట్టినట్లు అయిందని ఉతమ్‌కుమార్‌రెడి ఆవేదన చెందారు. 2020లో పోతిరెడ్డి పాడును 80వేల కూసెక్కులకు పెంచటంతో పాటు పక్కనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణం చేపట్టేందుకు ఏపి ప్రభుత్వం జివో జారీ చేసినా తెలంగాణ పాలకులు ప్రేక్షకపాత్ర పోషించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు టెండర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్పటి ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేయలేదు.రెండో అపెక్స్ మీటింగ్ బిజి షెడ్యూలు కారణంగా రాలేకపోతున్నానంటూ మీటింగ్ వాయిదా వేయాలని అప్పటి ముఖ్యమంత్రి లేఖరాయడం దక్షిణ తెలంగాణపై గతప్రభుత్వంవైఖరి తెలియజేస్తున్నది. మహబూబ్‌నగర్ రైతు ట్రిబ్యునల్ ఆశ్రయించి స్టే తెచ్చేంతవరకు అప్పటి ప్రభుత్వం నిద్రనటించింది. పోతిరెడ్డిపాడు, సంగమేశ్వర,ముచ్చుమర్రి నుంచి రోజుకు 9.5 టిఎంసిల నీటని ఏపి ఖాళీ చేస్తోంది.శ్రీశైలం జలాశయం నిండకముందే నీళ్ల తరలించుకొని పోయేలా ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కడుతోన్నది. శ్రీశైలం నీళ్ళను మళ్లించి రాయలసీమను రతనాలసీమగా మార్చడానికి ఆనాటి సిఎం ఏపికి సహకరించాడని ఉత్తమ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంఏర్పాటైన తరువాత మొట్టమొదట పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కింద రూ. 27,812కోట్లు ఖర్చుపెట్టినా ఒక్క ఎకరం కొత్త ఆయకట్టును కూడా సాగులోకి రాలేదు. రెండు టిఎంసిలు లిఫ్ట్ చేస్తామని డిజైన్ చేసి చివరకు ఒక టిఎంసికు కుదించారు. 2015 మే 18న గత ప్రభుత్వం కెఆర్‌ఎంబికి కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులను అప్పగించడానికి సంబందించిన ముసాయిదాకు ఆమోదం తెలిపింది. 6 అక్టోబర్ 2020న ముఖ్యమంత్రిగా కెసిఆర్ హాజరైన జలశక్తి మంత్రి అధ్యక్షతన జరిగిన రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కెఆర్‌ఎంబి, జిఆర్‌ఎంబి అధికార పరిధిని కేంద్ర ప్రభుత్వంనోటిఫై చేస్తుందని నిర్ణయించారు. ఉమ్మడి ప్రాజెక్టులను కేంద్రబోర్డుకు అప్పగించేందుకు సమ్మతి తెలిపామని నీటిపారుదలశాఖ కార్యదర్శి స్మితాసబర్వాల్ కెఆర్‌ఎంబి చైర్మన్‌కు 2023 డిసెంబర్ 1న లేఖరాశారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కెఆర్‌ఎంబికి ఎట్టిపరిస్థితిలో కూడా కృష్ణాబెసిన్ ప్రాజెక్టులు అప్పగించమని ఉత్తమ్ తెలిపారు.

## భద్రాద్రిలో నేడు ఐటిడిఏ పాలకమండలి సమావేశం

### హాజరుకానున్న డిప్యూటీ సిఎం భట్టి, పలువురు మంత్రులు



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఐటిడిఏ పాలక మండలి సమావేశం ఆదివారం జరగనుంది. ఐటిడిఏ మీటింగ్ హాల్‌లో ఈ సమావేశాన్ని నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఇప్పటికే పాలకమండలి సమావేశానికి సంబంధించి అధికారులు సమాలోచనలు జరిపి తగు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ పాలక మండలి సమావేశానికి డిప్యూటీసిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు హాజరవుతున్నారు. వీరితోపాటు ఖమ్మం జిల్లా ఎంపిలు, ఎమ్మెల్యే, కలెక్టర్‌లు, ఎస్పీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు.

**20 నెలల అనంతరం**

గత ఐటిడిఏ పాలకమండలి సమావేశం 2022 జూలై 8న బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగింది. ఆనాడు ఐటిడిఏ పిఒగా గౌతమ్‌పోట్రూ ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఈసారి భద్రాచలం ఐటిడిఏ పాలకమండలి సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. మూడు నెలలకోసారి సమావేశం జరగాల్సి ఉన్నప్పటికి, 20 నెలల అనంతరం ఐటిడిఏ పాలకమండలి సమావేశం జరగనున్న నేపథ్యంలో పలు అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నారు. 29 మండలాల పరిధిలో విస్తరించి ఉన్న భద్రాచలం ఐటిడిఏ పరిధిలో ఎక్కువ భాగం కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఈసారి గెలిచారు. ఆయా ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ పాలకమండలి సమావేశం దృష్టికి వారు తేనున్నారు.

**ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు**

ఐటిడిఏ పాలకమండలి సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ పర్యవేక్షించారు. వివిధ శాఖల యూనిట్ అధికారులతో రివ్యూ సమావేశం జరిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసారి ఐటిడిఏ సమావేశపు హాల్లోనే పాలకమండలి సమావేశం జరిపేందుకు నిర్ణయించినట్లు తెలిసింది.

## సభలోకి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ టెక్నిషియన్ ప్రవేశంపై హరీశ్‌రావు అభ్యంతరం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ టెక్నిషియన్ ను సభలో కూర్చోపెట్టడం సరికాదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హాశ్‌రావు అభ్యంతరం తెలిపారు. శాసనసభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసే సమంలో గతంలో కెసిఆర్ మాత్రమే ఒంటరిగా చేశారని టెక్నిషన్ సభలో కాకుండా బయట కూర్చొబెట్టారని ఆయన గుర్తుచేశారు. శాసనసభ సమావేశ మందిరంలోకి సభ్యులు మినహా ఎవరికి ప్రవేశంలేదని ఆయన అన్నారు. ప్రత్యేక పరిస్థితిలో అడ్వకేట్‌జనరల్ అభిప్రాయం సలహాలు తీసుకోవడానికి పిలుస్తారని వారికి కూడా ప్రత్యేకంగా ఒకసీటు వేస్తారని ఆయన తెలిపారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం ఇస్తూ స్పీకర్ అనుమతి సాంకేతికనిపుణుడిని తీసుకొచ్చామని అన్నారు. ఆయన సభలో ఉండటం హరీష్‌రావు, పల్ల రాజేశ్వరరెడ్డి, కడియంశ్రీహరి, సునీతాలక్ష్మారెడ్డి, ప్రశాంతరెడ్డి నిలుచొని అభ్యంతరం తెలిపారు.

## దేశానికి ఆదర్శంగా ఉండేలా కులగణన

### అందరి సలహాలు, సూచనలతో ముందుకెళ్తాం : మంత్రి పొన్నం

**మీడియా పాయింట్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కులగణనపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం జరిగిందని, ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కులగణనకు సహకరించిన పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. బలహీనవర్గాలు, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలనేది ప్రభుత్వ ఆలోచన అని దేశానికి ఆదర్శంగా ఎండేలా కులగణన తీర్మానం పొందిందని అన్నారు. తీర్మాణంపై గత బిఆర్ఎస్ బిసి మంత్రి గంగుల కమలాకర్ సభను తప్పుదోవ పెట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

**కాళేశ్వరం పేరిట గారడీ : మాజీ మంత్రి హరీశ్‌రావు**



అరు గ్యారంటీలు అమలు చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట కాంగ్రెస్ నేతలు గారడి చేస్తున్నారని మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈమేరకు శనివారం శాసనసభ నిరవదిక వాయిదా పడ్డ అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీమంత్రులు జగదీశ్వర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. నీటిపారుదలశాఖపై శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రం పూర్తిగా తప్పుల తడకని మండిపడ్డారు. అదివైట్ కాదు ..ఫాల్స్ పేపర్ అని వ్యాఖ్యానించారు. వాటిలోని తప్పులు ఎత్తిచూపితే ప్రభుత్వం నుంచి సమాధానం లేదన్నారు. శాసనసభలో మమ్ముల్ని ఇరికించబోయి కాంగ్రెస్ నేతలు బోల్తా పడ్డారు.

# మెరిసే కొరియన్ అందం



అందానికీ, ఎంటర్‌టైన్‌మెంట్‌కీ హద్దులుండవుకదూ! అలా మనం అనుసరించే వారిలో కొరియన్లూ ఒకరు. ఆ చిత్రాలకే కాదు.. వారి చర్మతత్వానికీ మన అమ్మాయిలు ఫిదా అవుతుంటారు. అంతటి నున్నటి, మెరిసే చర్మం కావాలా.. వారి స్కిన్ కేర్ రొటీన్‌ను మీరూ అనుసరించేయండి.

**డబుల్ క్లెన్సింగ్...** మేకప్‌తో సంబంధం లేకుండా డబుల్ క్లెన్సింగ్‌కి ప్రాధాన్యమివ్వాలి. ముందు మిసెల్లర్ వాటర్ లేదా ఆయిల్ క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. లేదంటారా.. కొబ్బరి, ఆలివ్, బాదం నూనెల్లో నచ్చినదాన్ని తీసుకొని ముఖానికి పట్టించండి. మృదువుగా వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. చర్మరంధ్రాల్లోని మురికి బయటికి రావడమే కాదు. మర్దనా జరిగి రక్తప్రసరణా మెరుగవుతుంది. తర్వాత నచ్చిన లిక్విడ్ సోప్‌తో ముఖానినన శుభ్రం చేస్తే సరి.

**టోనింగ్ తప్పని సరి..** ముఖం కడిగేటప్పుడు చర్మ రంధ్రాలు తెరుచుకుంటాయి. వాటిని తిరిగి మూయడంలో దీనిదే ప్రధాన పాత్ర. చర్మానికి తాజాదనంతోపాటు తేమనీ అందిస్తుంది. మీ అవసరాలకు తగ్గట్టు విటమిన్ సి, నియాసినమైడ్, గ్రీన్ టీ.. నచ్చిన రకాలను ఎంచుకోవచ్చు. గ్లాసీ లుక్ కావాలి అనుకుంటే సెరమైడ్స్ ఉన్నవి ఎంచుకోండి. 30 దాటితే కొల్లాజెన్‌ను పెంచేవి వాడితే మంచిది. □

# ఇక చాలు అనిపిస్తోంటే..

కొద్ది దూరం నడిచినా.. వ్యాయామాలు చేసినా ' ఈరోజుకి ఇక చాల్లే' అనిపిస్తోందా? ఉదయాన్నే మనికి ఇంటి పనులు ఎదురు చూస్తుంటాయి. అందుకే లేవగానే గబగబా చేసేస్తుంటాం. పైగా ఖాళీ కడుపు.. నీరసం మామూలే. అలా సగం సగం చేస్తేనేమో ఫలితం ఉండదు కాబట్టి.. వీటిని తాగి చేయండి.

★ గ్రీన్ టీ. దీనిలో తక్కువ మొత్తంలో కెఫీన్, ఎక్కువ పరిమాణంలో యాంటీఆక్సిడెంట్లూ ఉంటాయి. ఇవి ఉత్తేజానినన అందించడమే కాదు.. మెటబాలిజాన్నీ★. మెరుగుపరుస్తాయి.



★. రెండు క్యారెట్లు, సగం బీట్‌రూట్ ముక్క కలిపి జ్యూస్ చేసుకొని తాగండి. దీన్నుంచి ఎ,సి విటమిన్లు, ఫొలేట్, పొటాషియం పుష్కలంగా అందుతాయి. వీటిల్లోని నైట్రేట్లు కండరాలకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, కావాల్సిన శక్తినిస్తాయి. కెలోరీలు తక్కువ కాబట్టి, బరువు తగ్గడంలోనూ సాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యఛాయలను తగ్గించడమే కాదు. చర్మ ఆరోగ్యాన్నీ సంరక్షిస్తాయి.

★. ఉదయాన్నే తీసుకుంటే జలుబు అనుకుంటాం కానీ.. కొబ్బరినీళ్లా చేసే మేలెంతో వీటిల్లో ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తినిస్తాయి. మధ్యస్థ రకమైన వ్యాయామాలు చేసే ముందు ఈ నీటిని తీసుకుంటే చాలామంచిది.

★. నీళ్లలో నిమ్మరసం, కాస్త తేనె కలుపుకొని తాగి చూడండి. శరీరానికి తాజా అనుభూతితోపాటు ఉత్తేజమూ కలుగుతుంది. బరువు తగ్గడంలో సాయపడటమే కాదు. నిమ్మలోని విటమిన్-సి రోగనిరోధకతనూ పెంచుతుంది. □

# కూరలు కడగొచ్చు, తరగొచ్చు, భద్రం చేయొచ్చు.



కూరగాయలు కనుక తిరిగి సిద్ధంగా ఉంటే.. కూర వండటం చాలా సులువు. ఈ తరుగుడు కార్యక్రమమే కొంచెం కష్టమైన వ్యవహారం. ఈ మధ్య కాలంలో ఆధునాతన పరికరాలు వచ్చి. ఆ పనులనుసునాయాసం చేస్తున్నాయి. వాటిల్లో మల్టీ ఫంక్షన్ ఫోల్డింగ్ ఛాపింగ్ బోర్డ్ ఒకటి.. ఇది కనుక ఉంటే కూరగాయ ముక్కలు చెదిరి పక్కన పడతాయేమో అనే భయం లేకుండా చకచకా తరిగేయొచ్చు. కింద ఉన్న బాస్కెట్ కూరగాయలను శుభ్రం చేయడానికీ, తరిగిన ముక్కలు వేయడానికీ కూడా ఉపయోగపడుతుంది. పనవ్వగానే మడిచే వీలూ ఉన్నందున ఎక్కువ స్థలం ఆక్రమించదు. దళసరిగా ఉన్న ఈ సాధనం ఎక్కువ కాలం మన్నుతుంది. తరిగే పని లేదంటే పంచదార లాంటివి ఇందులో నిల్వ చేసుకోవచ్చు. ఈ మల్టీ ఫంక్షన్ ఫోల్డింగ్ ఛాపింగ్ బోర్డ్ కడగటమూ, ఆర బెట్టడమూ కూడా సులువే. □

# పాజిటివిటీనే సంతోషానికి మూలకారణం



మనమొకటి అనుకుంటే దైవమొకటి తలచినట్లు.. జీవితం ఎప్పుడూ మన ఆలోచనలకు విరుద్ధంగానే ఉంటుంది. అయినా సానుకూల దృక్పథంతో ముందుకు సాగినప్పుడే ప్రతి క్షణాన్నీ ఆస్వాదించగలం. క్యాన్సర్ బారిన పడ్డాక గానీ ఈ జీవిత సత్యాన్ని గ్రహించలేకపోయానంటోంది ప్రముఖ చెఫ్, మారథానర్ ప్రాచీ కులకర్ణి. దుబాయ్‌లో టాప్‌మోస్ట్ చెఫ్‌లలో ఒకరిగా పేరు తెచ్చుకొని, ఆనందంగా సాగిపోతోన్న ఆమె జీవితానికి రొమ్ముక్యాన్సర్ బ్రేకులు వేసింది. దీన్నుంచి బయటపడే క్రమంలో ఎన్నో అటుపోట్లను, ఎత్తుపల్లాల్ని ఎదుర్కొన్న ఆమె. ఈ ప్రతికూల ప్రయాణంలో ఎన్నో జీవిత పాఠాల్నీ నేర్చుకుంది. ఇలా పాజిటివ్ లైఫ్‌స్టైల్‌తో తాను వ్యాధిని జయించడమే కాదు. ప్రస్తుతం ఎంతోమంది క్యాన్సర్ బాధితుల్లో సానుకూల దృక్పథం నింపే ప్రయత్నం చేస్తోందామె. పాజిటివిటీనే జీవితంలో సంతోషానికి మూలకారణం అంటోన్న ఈ క్యాన్సర్ వారియర్ స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం..

ప్రాచీ సొంతూరు ముంబయి. ప్రస్తుతం దుబాయ్‌లో స్థిర పడింది. చిన్న వయసు నుంచి ఆమెకు వంట చేయడమంటే ఇష్టం. ఖాళీ సమయాల్లో కొత్త కొత్త వంటకాలు తయారుచేసి తన కుటుంబ సభ్యులకు రుచి చూపించేదామె. ఈ మక్కువే భవిష్యత్తులో తాను పాకశాస్త్ర కెరీర్‌ను ఎంచుకునేలా చేసిందంటోంది ప్రాచీ.

**చెఫ్‌గా పేరు ప్రఖ్యాతులు ...** ఒక్కొక్కరికీ ఒక్కో రంగంలో ఆసక్తి ఉంటుంది. దాన్ని బట్టి వాళ్లు ఆయా రంగాల్లో సృజనాత్మకంగా రాణించాలనుకుంటారు. అదే విధంగా నేనూ చెఫ్‌గా కెరీర్‌లో స్థిరపడాలనుకున్నా. మా కాలేజీలో మేం 200 మంది విద్యార్థులం ఉండేవాళ్లం. వాళ్లలో చాలామంది ఐటి, ఆతిథ్య రంగాల్ని ఎంచుకున్నారు. కానీ మా బ్యాచ్‌లో చెఫ్‌గా కెరీర్‌ని ఎంచుకున్న ఒకే ఒక అమ్మాయిని నేను! ఆ సమయంలో కొందరు ఈ కెరీర్‌లో ఎదుగుదల ఉండదని, ఇంత చదువుకొని వంట చేస్తావా అని.. ఇలా ఎవరికి నచ్చినట్లుగా వాళ్లు వాట్లాడారు. కానీ నేను మాత్రం నా మనసు మాటే విన్నా.. అంటోన్న ప్రాచీ.. అతిథ్య-హోటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో డిగ్రీ పూర్తి చేసింది. చదువు పూర్తయ్యాక యూఎఈ, థాయ్‌ల్యాండ్, భారత్, మాల్దీవులు, ఖతార్, వంటి దేశాల ప్రజలకు తన పాకశాస్త్ర రుచుల్ని పరిచయం చేసిందామె. ప్రస్తుతం దుబాయ్‌లోని ప్రముఖ చెఫ్‌లలో ఒకరిగా పేరుగాంచిన ప్రాచీ.. అక్కడి ఓ ఈ-కామర్స్ సంస్థలోకీ అకౌంట్ మేనేజర్‌గా సేవలందిస్తున్నారు.

**ఆ గాయమవడం మంచిదైంది ! ....** చెఫ్‌గా స్థిరపడిన ప్రాచీకి పరుగంటే ప్రాణం. ఈ క్రమంలోనే రన్నింగ్‌ను తన ప్రవృత్తిగా ఎంచుకున్న ఆమె. దేశవిదేశాల్లో జరిగిన 21కె పరుగు పోటీల్లో, మారథాన్‌లలో పాల్గొని పలు పతకాలూ కొల్లగొట్టింది. ఫిట్‌నెస్‌పై మక్కువ ఉన్నా ఎప్పుడూ జిమ్‌కి వెళ్లింది లేదు. కానీ రోజూ రన్నింగ్ మాత్రం చేసేదాన్ని. ఈ క్రమంలోనే 21కె పరుగు పోటీలు, మారథాన్‌లలో పాల్గొంటూ పలు పతకాలూ సొంతం చేసుకున్నా. అయితే 2019లో ఓ సారి కశ్మీర్లో ట్రెక్కింగ్కి. వెళ్లాలనిపించింది. అయితే అందుకు ఫిట్‌నెస్‌ను ఇంకాస్త పెంచుకోవాలని నిపుణులు చెప్పారు. దీంతో పరుగును కొనసాగిస్తూనే, మరోవైపు ఇతర వ్యాయామాల పైన దృష్టి పెట్టాను. అయితే ఓ సారి ఇలా పరిగెత్తుతున్నప్పుడే కింద పడిపోవడంతో మోకాలికి తీవ్ర గాయమైంది. దీనికి చికిత్స తీసుకునే క్రమంలోనే ఓసారి పూర్తి బాడీ చెకప్ చేయించుకోవాలని పించింది. ఈ పరీక్షల్లోనే నా రొమ్ములో గడ్డ ఉందన్న విషయం బయటపడింది. బయాప్సీలో అది క్యాన్సర్ కణితి అని తేలింది. అంటూ క్యాన్సర్ బయటపడిన తీరునువివరించింది ప్రాచీ.

**కీమోలో నరకం చూశా !.....** తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు. తన వృత్తి ప్రవృత్తుల్ని నెరవేర్చుకునే క్రమంలో హాయిగా సాగిపోతోన్న ప్రాచీ ప్రయాణానికి క్యాన్సర్ అడ్డుకట్ట వేసింది. క్యాన్సర్ చికిత్సలో భాగంగా కీమో థెరపీ తనకు నరకం చూపించిందంటోంది సూపర్‌చెఫ్.



క్యాన్సర్ గురించి కానీ, దానికి ఎలాంటి చికిత్సలు తీసుకోవాలన్న విషయాలపై నాకు కనీస అవగాహన కూడా లేదు. ఇంటర్నెట్‌లో వెతికితే బోలెడంత సమాచారం దొరికింది. అయినా నాకు కొన్ని విషయాల్లో స్పష్టత రాలేదు. క్యాన్సర్ వ్యాధి ఎంత ప్రాణాంతకమో కీమోథెరపీ మొదలయ్యాకే తెలిసింది. ఈ క్రమంలో ఎన్నో దుష్ప్రభావాల్ని ఎదుర్కొన్నా. ఒక్కోసారి మలబద్ధకం వేధించేది. మరికొన్నిసార్లు విరేచనాలయ్యేవి. ఆ సమయంలో ఎక్కడికీ వెళ్లకుండా ఫ్లాట్‌లోనే ఉండేదాని. ఫైల్స్, నోట్లో అల్సర్లు.. ఒక సమస్య తర్వాత మరొకటి చుట్టుముట్టాయి. వీటి కారణంగా మాట్లాడడం, తినడం, తాగడం.. వంటివీ కష్టమయ్యేవి. శరీరంవిపరీతంగా అలసిపోయింది. ఇలా 16 పర్యాయాలు కీమోథెరపీ చికిత్స పూర్తయ్యేసరి జీవచ్ఛవంటా మారిపోయా. అయితే ఈ క్యాన్సర్ నాకు జన్యుపరంగా సంక్రమించిన వ్యాధి అని తెలుసుకున్న వైద్యులు. దీనివల్ల క్యాన్సర్ తిరిగి వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ సమస్యలన్నీ లేకుండా ఉండాలంటే.. రెండు రొమ్ముల్ని తొలగించుకోవడం మంచిదన్నారు. అలా ఆపై నేను బైలేటరల్ మాస్టెక్టమీ చేయించుకున్నా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పు లేకుండా డాక్టర్ సలహా మేరకు గర్భాశయాన్నీ తొలగించుకున్నా అంటూ క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన తన అనుభవాల్ని గుదిగుచ్చింది ప్రాచీ.


**క్యాన్సర్‌పై అవగాహన...** అనుభవాలే పాఠాలు నేరు తాయంటారు. ప్రాచీ కూడా తన భయంకరమైన క్యాన్సర్ జర్నీ నుంచి ఎన్నో విలువైన పాఠాలు నేర్చుకున్నానంటోంది. ప్రస్తుతం క్యాన్సర్ నుంచి పూర్తిగా బయటపడ్డ ఆమె. తిరిగి కోలుకోవడానికి, పూర్వపు స్థితిని పొందడానికి ఆమెకు ఇష్టమైన పరుగును తన జీవనశైలిలో భాగం చేసుకకుంది. అంతేకాదు.. తనలాగే క్యాన్సర్‌తో పోరాడుతోన్న ఎంతోమంది బదింతుల్లో స్ఫూర్తి నింపడానికి కృషి చేస్తోంది క్యాన్సర్ వారియర్. నేను క్యాన్సర్ నుంచి పూర్తి బయటపడగలిగానంటే అందుకు నా భర్త, కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ సహకారం మద్దతు ఎంతో ఉంది. □

# పండ్ల పచ్చళ్ల రుచులు

దోర వెక్కాయకి కాసింత జీలకర్ర ఇనినన పచ్చి మిరపకాయలు చేర్చి రోట్లో దంచితే.. నోరూరకుండా ఉంటుందా? పైనాపిల్‌ని ముక్కలుగా కోసి ఎవరైనా తింటారు. అదే ఎండుమిర్చి వేసి పచ్చడి చేసి చూడండి. ఇన్ని రోజులూ ఇకఎందుకు తినలేదా అనిపిస్తుంది. ఇవే కాదు పండ్లతో చేసే పచ్చళ్లు ఇంకా బోలెడు ఉన్నాయి. అందులో ఇకొ కొన్ని ..

## వెలక్కాయ రోటి పచ్చడి

**కావాల్సినవి :** పచ్చి వెలక్కాయ-ఒకటి, జీలకర్ర-అరచెంచా, మినపప్పు-చెంచా, మెంతి గింజలు-నాలుగు, పచ్చిమిర్చి-రెండు, ఎండు మిరపకాయలు-నాలుగు, ఇంగువ-పావుచెంచా, ఉప్పు-తగినంత, బెల్లం-కొద్దిగా (నచ్చితే),



పసుపు-పావుచెంచా, నూనె-రెండు చెంచాలు, కరివేపాకు-రెబ్బ.

**తయారీ :** వెలక్కాయ గుజ్జు తీసుకుని పక్కన పెట్టుకోవాలి. స్టౌ వెలిగించి పాన్‌లో నూనెపోసి అందులో ఎండు మిర్చి, మెంతి గింజలు, ఇంగువ, జీలకర్ర, మిన పప్పు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. నూనె తప్పించి తక్కిన తిరగమోత గింజలని ఒక పాత్రలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ మిగిలిన నూనెలో వెలక్కాయ గుజ్జు వేసి మూతపెట్టి మగ్గపెట్టుకోవాలి. పచ్చిగా ఉంటే కొద్దిగా నీళ్లు, ఉప్పు వేస్తే త్వరగా మగ్గిపోతుంది. మిక్సీ లేదా రోట్లో ముందుగా తిరగమోత గింజలని దంచి ఆ తర్వాత వెలక్కాయ గుజ్జు వేసి రుబ్బుకోవాలి. నెయ్యి వేసుకుని తింటే అన్నంలోకి చాలా బాగుంటుంది.

## పచ్చి బొప్పాయితో..

**కావాల్సినవి :** పచ్చిబొప్పాయి-ఒకటి, నిమ్మరసం-అరకప్పు, కారం-అరకప్పు, ఉప్పు-పావు కప్పు, ఆవపిండి-పావుకప్పు, తాలింపుకోసం, ఆవాలు, జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు-ఐదారు, కరివేపాకు-రెబ్బ, నూనె-అరకప్పు, మెంతులు-చెంచా.



**తయారీ :** పచ్చి బొప్పాయిని చెకునకతీసి తడిలేకుండా తుడిచి చిన్నముక్కలుగా కోసి ఎండలో పదినిమిషాలపాటు పెట్టుకోవాలి. తర్వాత స్టౌ వెలిగించి కడాయిలో మెంతులు, జీలకర్ర వేసి దోరగా వేయించి మిక్సీలో మెత్తగా పొడి చేసుకోవాలి. ఒక పాత్రలో తరిగిన బొప్పాయి ముక్కలు, నిమ్మరసం, కారం, ఆవపిండి, ఉప్పు వేసి కలపాలి. ఇప్పుడు స్టౌ వెలిగించి కడాయి పెట్టి, మొత్తం నూనె వేసి అందులో ఆవాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, కరివేపాకు, పసుపు వేసి వేగనివ్వాలి. ఇందులోనే.. వెల్లుల్లి రెబ్బల్ని కచ్చాపచ్చాగా దంచి వాటినఇ కూడా ఇదే నూనెలో వేసి బాగా వేగనివ్వాలి. ఆ తర్వాత స్టౌ కట్టేసి పోపుని చల్లారనివ్వాలి. దీనినన మనం ముందుగా కలిపి పెట్టుకుననన మిశ్రమంలో వేసుకుని బాగా కలపాలి. ఇది వెంటనే కన్నా.. రెండు రోజులు ఊరితే బాగుంటుంది.

## జామకాయతో...

**కావాల్సినవి :** దోర జామకాయలు-మూడు, పచ్చిమిర్చి-ఆరు, చింతపండు గుజ్జు-చెంచాన్నర, ఎండు మిరపకాయలు-నాలులు, ఉప్పు-తగినంత, ధనియాలు-పావుచెంచా, ఆవాలు, జీలకర్ర, మినపప్పు, ఇంగువ-పావుచెంచా చొప్పున, ఉప్పు తగినంత, ధనియాలు-పావుచెంచా, ఆవాలు జీలకర్ర, మినపప్పు, ఇంగువ పావుచెంచా చొప్పున, నూనె-రెండు చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు - నాలుగు

**తయారీ :** ముందుగా జామకాయల్ని శుభ్రం చేసి సన్నని ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె పోసుకుని వేడెక్కాక అందులో నిలువుగా చీల్చిన పచినచమిర్చి వేసి వేయించుకోవాలి. ఇందులోనే జీలకర్ర మినపప్పు, ధనియాలు కూడా వేసి వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో రెండు చెంచాల నూనె వేసి అందులో జామ ముక్కలు వేసి మగ్గనివ్వాలి. ఇందులోనే చింతపండు గుజ్జు కూడా వేసి మగ్గనివ్వాలి. ఇప్పుడు రోట్లో ముందుగా వేయించి పెట్టుకున్న జీలకర్ర పచ్చిమర్చి, ధనియాలు, మినపప్పు మిశ్రమాన్ని రుబ్బుకోవాలి. అవి నలిగాక మగ్గిన జామకాయ ముక్కల్ని వేసి రుబ్బుకోవాలి. అప్పుడు స్టౌపైన కడాయి పెట్టి అందులో ఎండుమిర్చి,ఆవాలు, ఇంగువ, వెల్లుల్లిరెబ్బలు వేసి తాలింపు పెట్టుకుంటే సరిపోతుంది. అన్నంలోకి బాగుంటుంది.



## దానిమ్మ ఊరగాయ ....

**కావాల్సినవి :** దానిమ్మ గింజలు-కప్పు, వెల్లుల్లి రెబ్బలు-నాలుగు, జీలకర్ర-అరచెంచా, కారం-అరచెంచా, నూనె-రెండు చెంచాలు, ఆవాలు-అరచెంచా, కరివేపాకు-రెబ్బ, ఉప్పు-తగినంత.

**తయారీ :** ముందుగా కడాయిలో జీలకర్రని పొడిగా వేయించుకోవాలి. రోట్లో లేదా మిక్సీలో వెల్లుల్లి రెబ్బలు, జీలకర్రని పొడి చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక పానరతలో దానిమ్మ గింజలు, జలకర్ర-వెల్లుల్లిపొడి, ఉప్పు, కారం వేసి కలపాలి. స్టౌ వెలిగించి.. ఒక పాన్ నూనె పోసి వేడయ్యాక ఆవాలు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. తాలింపు చల్లారాక సిద్ధం చేసుకున్న దానిమ్మ గింజలపై వేసుకుంటే పచ్చడి సిద్ధం. దోసెల్లోకి బాగుంటుంది.



## పైనాపిల్‌తో...



**కావాల్సినవి :** ఫైనాపిల్-ఒకటి, ఉప్పు, కారం, మిరయాలపొడి-తగినంత, వేయించిన చిల్లీఫ్లేక్స్-చెంచా, కాల్చిన వెల్లుల్లి రెబ్బలు-ఐదు, ఆవనూనె-చెంచా, కొత్తిమీర తరుగు-రెండు చెంచాలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి-రెండు చెంచాలు, పంచదార-చెంచా (ఫైనాపిల్ మరీ పుల్లగా ఉంటే అవసరం అవుతుంది), చాట్‌మసాలా చెంచా (నచ్చితే), దానిమ్మ గింజలు - చెంచా.

**తయారీ :..** ఫైనాఫిల్ పచ్చగా ఉంటే ఒకటిరెండు రోజుల ఎండలో పెడితే పండిపోతుంది. దాని చెక్కుతీసి ముక్కలుగా కోసి పక్కన పెట్టుకోవాలి. వెల్లుల్లి రెబ్బలపై నుండే పొట్టు తీసేసి గ్యాస్‌పోయ్యిమీద కాని గ్రిల్‌మీద కాల్చుకోవాలి. దీనివల్ల పచనచడికి చక్కని స్మోకీ రుచి అబ్బుఉంది.ఇప్పుడొక పాత్రలో అనాస ముక్కలు, ఉప్పు, మిరియాలపొడి, కారంచ చిల్లీఫ్లేక్స్ సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర, చల్లార్చిన వెల్లుల్లి రెబ్బలు,చాట్‌మసాలా, దానిమ్మ గింజలు, చివరిగా ఆవనూనె వేసికలపాలి. వీటనినంటినీ చెంచాతోకానీ, చేత్తోకానీ మెదిపి ఓ పదినిమిషాల తర్వాత తింటే అద్భుంతంగా ఉంటుంది. □

## చెలి చిట్కా

గదుల్లో, దుమ్ము, ధూళీలేకుండా ఎప్పటివరకు శుభ్రపరుస్తూ వుండాలి. దుమ్ము అధికంగావుంటే అనేక వ్యాధులను కలిగించే రకరకాల క్రిములు ఇంట్లో చోటుచేసుకుంటాయి. డస్ట్ ఎలర్జీ కూడా బాధించవచ్చు. అందుకే నేలను డెట్టాల్ లేదా ఫినాయిల్ కలిపిన నీటితో శుభ్రపరచాలి. ఇంట్లో బూజు లేకుండా శుభ్రం చేయాలి. □

# కీడుకు ప్రతికీడు వద్దు..

అంతర్వాణి

'యెహోవా, నాతో వ్యాజ్యెమాడు వారితో వ్యాజ్యెమాడుము. నాతో పోరాడువారితో పోరాడుము. కేడెమును డాలును పట్టుకొని నా సహాయమునకై లేచి నిలువుము, ఈటె దూసి నన్ను తరుమువారిని అడ్డగింపుము, ఈటె దూసి నన్ను తరుమువారిని అడ్డగింపుము నేనే నీ రక్షణ అని నాతో సెలవిమ్ము' (కీర్తన 35:1,2,3). ప్రస్తుతం భారతదేశంలోని క్రైస్తవులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయి. మతోన్మాదులు చర్చిలపై దాడులు చేసి, ధ్వంసం చేస్తున్నారు. మైనార్టీలకు అనుకూలమైన చట్టాలను రద్దు చేసేందుకు, కొన్ని నూతన చట్టాలను తీసుకుని రానున్నారు. క్రైస్తవులను చాలా నీచంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారు. మతవ్యాప్తి చేస్తున్నారని, బలవంతమతమార్పిలకు పాల్పడుతున్నారని ఎన్నో అభియోగాలను మోపుతూ, హింసిస్తున్నారు. అయినా మన బలహీనత, బలం 'క్షమించడమే'. 'కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము' (రోమా 12:21), 'మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి' (మత్తయి 5:44). అయితే జరుగుతున్న దాడులపై నిరసన తెలపడంలో తప్పులేదు. మనకు న్యాయం కావాలని కోరడంలో కూడా తప్పులేదు. 'యెహోవా మనకు న్యాయాధిపతి యెహోవా మన శాసనకర్త యెహోవా మన రాజు ఆయన మనలను రక్షించును' (యెషయా 33:22). ఈలోక చట్టాలు, న్యాయస్థానాలు మనకు తగినవిధంగా న్యాయం చేస్తాయని విశ్వసించలేం. ఏ న్యాయమైనా దేవుడే మనకు చేయాలి. శాంతియుతంగా జరుగుతున్న హింసలపై నిరసన తెలపాలి, వాటిని ఖండించాలి. ఈ పోరాటంలో ఎలాంటి ఆవేశాలకు లోనై, కీడుకు ప్రతికీడు చేసేందుకు పూనుకోకూడదు. వీటన్నింటికి ఒకటే విరుగుడు 'కన్నీటి ప్రార్థన'. మన బలం, శక్తి, సమస్యకు పరిష్కారం ప్రార్థన..ప్రార్థనే. ప్రతి క్రైస్తవుడు తన తన పరిధిలో సంఘాలతో కలిసి ప్రార్థనపోరాటంలో భాగస్తులు కావాలి. ఉపవాస ప్రార్థన, వ్యక్తిగత, సంఘం, బంధుమిత్రులు ఇలా ఎప్పుడు వీలైతే అప్పుడు, ఎవరితో వీలైతే వారితో ప్రార్థన చేయడం మన బాధ్యత. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా, దాడులకు ప్రతిదాడులకు పూనుకోకుండా, న్యాయం చేసే దేవుడికే మొఱ్ఱపెట్టుకుందాం. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి? మనలోనే అనేకమైన లోపాలున్నాయి. ప్రార్థనాభారం తగ్గిపోయింది, ప్రేమ చల్లారిపోతున్నది, విశ్వాసం బలహీనమైపోతున్నది. టెక్నాలజీ మాయలోపడి, దేవుడికి ఇవ్వాల్సిన సమయాన్ని ఇవ్వలేనివారెందరో ఉన్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు, లేచి రండి, ప్రార్థనలో పోరాడుదం.



-పి.వాణిపుష్ప

# చెలరేగిన యశస్వి జైస్వాల్

## మూడో టెస్టులోనూ సెంచరీ



**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో టీమిండియా యంగ్ బ్యాటర్ యశస్విజైస్వాల్ తన దూకుడు కొనసాగిస్తున్నాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో డబుల్‌సెంచరీతో చెలరేగిన ఈలెఫ్ట్ హ్యాండ్ బాటర్ రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులోమరో సెంచరీచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో పది పరుగులకే ఔట్ అయినా రెండో ఇన్నింగ్స్‌లోమాత్రం మూడంకెల మార్కు సాధించాడు. ఈమ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులుచేసిన భారత్ ఇంగ్లండ్‌ను 319 పరుగులకు కట్టడిచేసింది. దీనితోభారత్‌కు 126 పరుగుల లీడ్ లభించింది. రెండో ఇన్నింగ్స్ షురూచేసిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 19 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈదశలో యశస్విజైస్వాల్, శుభ్‌మంగిల్‌లు జట్టుస్కోరును ముందుకు తీసుకెళ్లారు. తొలుత నిదానంగా ఆడినజైస్వాల్ తర్వాత టాప్‌గేర్‌లోకి మారాడు.

ఈ ఇన్నింగ్స్‌లో తాను ఎదుర్కొన్న తొలి 50 బంతుల్లో కేవలం 18 పరుగులు మాత్రమే చేసాడు. తర్వత గేరుమార్చి తనలోని టి20 బ్యాటర్‌ను తెచ్చాడు. ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో స్కోరుబోర్డు పరుగులు పెట్టించాడు. దీనితో భారత్ లీడ్ వేగంగాపెరిగింది. ఈ క్రమంలోనే సిక్స్‌కొట్టి యశస్వితన అర్ధశతకం పూర్తిచేసాడు. ఈసిరీస్‌లో 400 పరుగులుపూర్తిచేసిన తొలి బ్యాటర్‌గా కూడా జైస్వాల్ నిలిచాడు. ఈక్రమంలోనే 122 బంతుల్లో సెంచరీపూర్తిచేసాడు. ఈసిరీస్‌లో జైస్వాల్‌కు రెండోసెంచరీకాగా ఓవరాల్ టెస్టుల్లో మూడో సెంచరీ పూర్తిచేసాడు. జైస్వాల్‌తన బ్యాటింగ్‌తో భారత్ ఆధిక్యాన్ని 280 పరుగులు దాటించాడు. శుభ్‌మన్‌గిల్ సైతం బ్యాట్‌ఝుళిపిస్తున్నాడు. 99 బంతుల్లో 51 పరుగులుచేసిన గిల్ ఆటకొనసాగిస్తున్నాడు. సిక్స్‌తో అర్ధసెంచరీపూర్తిచేసుకున్నాడు. ఇదే సిక్స్‌తో భారత్‌కు 300 పరుగులకు పైగా ఆధిక్యంకూడా లభించింది. మూడో రోజు ఆట ముగిసేసరికి భారత్‌రెండో ఇన్నింగ్స్‌లో 196/2 స్కోరుతో కొనసాగుతోంది.

క్రీజులో శుభ్‌మన్‌గిల్ 65, కుల్దీప్ యాదవ్ మూడు పరుగులతో ఉన్నారు. 104 పరుగులుచేసిన యశస్విజైస్వాల్ గాయంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకుని టీమిండియా ఆధిక్యం 322 పరుగులకుచేరింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులకు ఆలౌట్ అయింది. పేసర్ మహ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లుతీసి ఇంగ్లండ్ పతనంశాసించాడు. రవిచంద్రన్ అశ్విన్ వ్యక్తిగత కారణాలతో ఆటనుంచి వైదొలిగిన క్రమంలో భారత జట్టులో నలుగురు ఆటగాళ్లే బౌలింగ్ భారంమోసారు. అశ్విన్‌స్థానంలో ఒక ఆటగాడు సబ్‌స్టిట్యూట్‌గా ఫీల్డింగ్‌చేస్తున్నాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులుచేసిన సంగతి తెలిసిందే.

## మూడోటెస్టులో హైదరాబాదీ

# పేసర్ విధ్వంసం



**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న మూడో టెస్టులో భారత బౌలర్లు సూపర్‌కమ్‌బ్యాక్ ఇచ్చారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 445 పరుగులుచేయగా రెండోరోజు ఆటముగిసే సమయానికి ఇంగ్లండ్ 207/2తో ధీటుగా నిలిచింది. మూడోరోజుకూడా తొలిసెషన్‌లో ఇంగ్లీష్ బ్యాటర్లుపోరాడారు. అయితే లంచ్‌తర్వాత టీమిండియా బౌలర్లు చెలరేగిపోయారు. 29 పరుగుల వ్యవధిలోనే ఐదు వికెట్లుతీసి 319 పరుగులకే ఇంగ్లండ్‌ను కుప్పకూల్చారు. ఇంగ్లండ్ మూడోరోజు ఆటప్రారంభించిన తీరుచూస్తే భారత్‌కు తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం లభిస్తుందా లేదా అనే అనుమానాలు తలెత్తాయి. ఒకదశలో 224/2తో నిలిచింది ఇంగ్లండ్. అయితే స్వల్పవ్యవధిలోనే జోరూట్ 18, జానీ బెయిర్‌స్టోలు ఔట్ అయ్యారు. బెన్‌డకెట్‌సైతం 153 పరుగులవద్ద లంచ్‌కుముందే ఔట్ అయ్యాడు. లంచ్ తర్వాత హైదరాబాదీ పేసర్ విశ్వరూపం చూపించాడు. బెన్‌ఫోక్స్13, రెహాన్ అహ్మద్ ఆరు, జేమ్స్ ఆండర్సన్ ఒకే ఒక్కపరుగుతో ఔట్ అయ్యారు. చివరి రెండు వికెట్లు క్లీన్ బౌల్డ్ అయ్యాయి.సిరాజ్ నాలుగు వికెట్లతో చెలరేగడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులకే ఆలౌట్ అయింది. తన చివరి ఎనిమిది వికెట్లు 112 పరుగులు వ్యవధిలోనే నష్టపోయింది. దీనితో టీమిండియాకు ఆధిక్యం లభించింది.



## మాజీకెప్టెన్‌కు ఇదేనా మనమిచ్చే గౌరవం?

### సునీల్ గవాస్కర్ అసహనం

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీకెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్(95) ఫిబ్రవరి 13న కన్నుమూసిన సంగతి తెలిసిందే. మరణించిన నాలుగురోజుల తర్వాత భారత జట్టు ఆతగాళ్ల సంతాపం తెలిపారు. రాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో మూడో టెస్టుమూడోరోజు ఆటసందర్భంగా ఆతనికి నివాళిగా భారత జట్టు ఆటగాళ్లు చేతికి నల్ల బాండ్లు ధరించి మైదానంలోకి అడుగుపెట్టారు. ఈక్రమంలో జట్టుసభ్యులు ఆలశ్యంగా స్పందించినందుకు భారతజట్టు మేనేజ్‌మెంట్‌పై టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్‌గవాస్కర్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఆయనొక భారత జట్టు మాజీ కెప్టెన్ అని జట్టుమేనేజ్‌మెంట్ మొదటిరోజు ఆటలోనే నివాళులర్పించి ఉంటే బాగుండేదని గవాస్కర్ అన్నాడు. గైక్వాడ్ ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆయన ఉన్నా లేకపోయినా గౌరవించాల్సిన బాధ్యత మనకు ఉంది. ఆయన మృతిపట్ల మొదటిరోజు ఆటలోనే సంతాపం వ్యక్తంచేయాలి. ఇపుడు తీసుకున్న నిర్ణయాన్ని ముందుగా ఎందుకు తీసుకోలేదో నాకు అర్థం కావడంలేదన్నాడు.



## ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్స్‌కు


# భారత్‌జట్టు

**షా ఆలం(మలేసియా):** ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లోభారత్ జట్టు చెలరేగింది. తొలిసారి ఫైనల్‌కు చేరుకుని రికార్డు సాధించింది. సెమీస్‌లో జపాన్‌పై 3-2 తేడాతో విజయం సాధించింది. ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో తొలుత జపాన్ ఆధిపత్యం ప్రదర్శించింది. భారత స్టార్ షట్లర్ పివి సింధును 13-21, 20-22 తేడాతో ఆయా ఒహోరి ఓడించింది. దీనితో జపాన్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో మ్యాచ్‌లోభారతయ ఉవజోడీ త్రిసా గాయత్రీ గోపిచంద్ అద్భుత పోరుతో నమీ మత్సుయమ చిహారుషిదపై 21-17, 16-21, 22-20 తేడాతో విజయం సాధించింది. దీనితో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. మరో మ్యాచ్‌లోఓ నొజొంమి ఒకుహర తన ఛాంపియన్‌గేమ్‌తో జపన్‌ను మళ్లీ ఆధిక్యంలోకి తీసుకెళ్లింది. అషిమితాపై 21-17, 21-14 తేడాతో ఒకుహర గెలిచింది. దీనితోజపాన్ 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. మిగిలిన రెండు రౌండ్లలో గెలిస్తేనే భారత్‌కు ఫైనల్‌దక్కుతుంది. ఆసమయంలో అశ్విని పొన్నప్పతో కలిసి పివి సింధు ప్రపంచంలోనే నంబర్11 స్థానంలో ఉన్న జోడీ మియుర అయకో సుకురమోటోపై 21-14, 21-11తో విజయం సాధించింది. దీనితో భారత్ జపాన్‌లు 2-2తో సమంగా నిలిచాయి.

చివరి మ్యాచ్‌లో భారత ఉవషట్లర్ అనమోల్ 52 నిమిషాలపాటు పోరాడి వరల్డ్ 29వ ర్యాంకర్ నత్సుకి నిదైరాపై గెలిచింది. ఫైనల్‌రౌండ్‌లో 21-14, 21-11తో నత్సుకిని అనమోల్ ఓడించింది. దీనితో 3-2 తేడాతోభారత్ ఆసియా టీమ్‌ఛాంపియన్‌షిప్స్ ఫైనల్‌కు చేరుకోగలిగింది.

## ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా

# షెమార్ జోసెఫ్




**దుబాయి:** వెస్టిండీస్ యువపేసర్ షమార్ జోసెఫ్ తొలిటెస్టు సిరీస్‌లోనే ప్రకంపనలు సృష్టించాడు. గబ్బా టెస్టులో ఆసీస్‌పై ఏడు వికెట్లుతీసి విండీస్‌కు గుర్తుండిపోయే విజయం అందించి ఒక్కసారిగా హీరో అయిన జోసెఫ్ తొలి సిరీస్‌తోనే ఐసిసి అవార్డు గెలిచాడు. జనవరి నెలలో ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు సాధించాడు. ఇంగ్లండ్ ఆటగాడు ఓలీపోప్, ఆసీస్‌పేసర్ జోష్ హేజిల్‌వుడ్‌లను వెనక్కినెట్టి మరీ విజేతగా నిలిచాడు. ఇక మహిళల విభాగంలో ఐర్లాండ్‌క్రికెటర్ అమీ హంటర్‌కు ఈ అవార్డు దక్కింది. మహిళల విభాగంలో అమీ హంటర్‌తోపాటు ఆస్ట్రేలియా ప్లేయర్లు బెత్‌మూనీ, అలీసా హేలీలు ఈ అవార్డుకోసం పోటీపడ్డారు. అయితే ఓటింగ్‌లో ఎక్కువ ఓట్లు సాధించిన హంటర్‌ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు సాధించింది. ఆసీస్ కంచుకోట అయిన గబ్బాలో షెమార్ నిప్పులు చెరిగాడు. పింక్‌బాల్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బొటనవేలికి గాయంతో రిటైర్డ్‌హర్ట్‌గా మైదాని వీడిన ఆతడు ఆసీస్ బ్యాటర్లను హడలెత్తించాడబు. ఏకంగా ఆరు వికెట్లుతీసి విండీస్ చారిత్రక విజయంలో భాగంఅయ్యాడు. అరంగేట్రం సిరీస్‌లోనే 7-68 గణాంకాలతో దిగ్గజాలను ఆశ్చర్యపరిచాడు. దాంతో 30 ఏళ్ల తర్వాత విండీస్‌జట్టు టెస్టు గెలిచింది.

# వాణిజ్యం

# వాణిజ్య కాల్స్‌కు టెలికం చెక్

## ముగ్గురితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఏదైనా ముఖ్యమైన పనిలో బిజీగా ఉన్నప్పుడు ఓ ఫోన్ మోగుతుంది. క్రెడిట్ కార్డ్ ఇస్తాం,లోన్ రెడీగా ఉంది. ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోండి అంటూ అవసరం లేకపోయినా అంటగట్టాలని చూస్తుంటారు. వద్దని వారించినా ఓ పట్టాన వదలని వారూ ఉన్నారు. అయితే ఈ తరహా ఇబ్బందులకు ఇక ఫుల్ స్టాప్ పడనుంది. వినియోగదారుల గోప్యతకు భంగం కలిగించేలా వస్తున్న ఇబ్బందికరమైన/ప్రమోషనల్ కాల్స్ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం మధ్య బిగించింది. ఇందుకుగాను మార్గదర్శకాలను రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఇందులో సెల్యూలర్ పరిశ్రమ ప్రతినిధులతో పాటు టెలికమ్యూనికేషన్, ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్స్, అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ, ఆర్‌బిఐ, ఐఆర్‌డిఎఐ, ట్రాయ్‌లు సభ్యులుగా ఉంటాయని పేర్కొంది. ట్రాయ్, సెల్యులార్ ఆపరేషన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సిఒఎఐలు టెలిమార్కెటింగ్ కంపెనీలతో కలిసి గైడ్‌లైన్స్ ముసాయిదాను రూపొందించాయి. ఇబ్బందికరమైన ప్రమోషనల్ వాణిజ్య కాల్స్‌కు సంబంధించి చర్చించేందుకు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ అధ్యక్షతన సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. స్పామ్ కాలర్లు ఇప్పుడు ఇంటర్నెట్ కాల్స్‌కు మారుతున్నారని సమావేశంలో అభిప్రాయపడ్డారు.



పోంజీ స్కీమ్‌లు, క్రిప్టో పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను ఆఫర్ చేస్తూ మోసాలకు పాల్పడేందుకు వాట్సాప్‌ను ఉపయోగిస్తున్నారని వెలుగుచూసింది. రిజిస్టర్డ్ టెలిమార్కెటర్ల నుంచి స్పామ్ మెసేజ్‌లు, ఇబ్బందికరమైనకాల్స్‌కు సంబంధించిన సమస్యను పరిష్కరించడానికి డాట్, ట్రాయ్ ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించాయి. త్వరలోనే ఈ సమస్యకు శుభం కార్డు పడుతుందని భావిస్తున్నారు.

## మార్చి నుంచి పేటీఎం సేవలు యధాతథం: సిఇఒ

**ముంబై, ఫిబ్రవరి 17:** ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటిఎంలో భాగమైన పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఫిబ్రవరి 29 విధించిన ఆంక్షల్ని మార్చి 15 వరకు పొడిగిస్తూ ఆర్‌బిఐ కీలక ప్రకటన చేసింది. అయితే ఈప్రకటన చేసిన తర్వాత పేటిఎం ఫౌండర్ విజయ్ శేఖర్ శర్మ స్పందించారు. మార్చి 15 తర్వాత పేటిఎం, సౌండ్‌బాక్స్, కార్డ్ మెషిన్ సేవల్లో ఎలాంటి మార్పులు ఉండవని, కార్యకలాపాలు కొనసాగుతాయని పేటిఎం ఫౌండర్ తెలిపారు. ఆర్‌బిఐ ఆంక్షలు ప్రభావితం చేయవని అని ప్రీపెయిడ్ సాధనాలు, వాలెట్‌లు, ఫాస్టాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్‌లు మొదలైన వాటిలో డిపాజిట్లు లేదా క్రెడిట్ లావాదేవీలు, టాప్‌అప్‌లు అనుమతించబడతాయని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. అంతకుముందు ఈ గడువు తేదీ ఫిబ్రవరి 29, 2024 ఉండగా, తాజాగా ఆ తేదీని మార్చి 15కి పొడిగించింది. 'పేటిఎం క్యూఆర్ కోడ్, సౌండ్‌బాక్స్, ఈడీసీ (కార్డన మెషీన్) మార్చి 15 తర్వాత కడూఅ ఎప్పటిలాగే పని చేస్తూనే ఉంటాయి. తాజా జారీ చేసిన ఎఫ్‌ఏక్యూ పాయింట్ 21లో ఆర్‌బిఐ ఇదే స్పష్టం చేసింది. ఎటువంటి పుకార్లకు లొంగిపోకండి. మిమ్మల్ని డిజిటల్ ఇండియా ఛాంపియన్‌గా నిలబెట్టేందుకు చేసే ప్రయత్నాలకు మీరు అనుమతించకండి' అంటూ ఎక్స్ పోస్ట్‌లో తెలిపారు. ఈ జనవరిలో ఆర్‌బిఐ పేటిఎంపై ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత పేటిఎం బాస్ ఎక్స్‌డాట్‌కామ్‌లో ట్వీట్ చేశారు. అవధులు లేని మీ సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఫిబ్రవరి 29 తర్వాత పేటిఎం యాప్ పనిచేస్తుందని యూజర్లకు హామీ ఇచ్చారు. ప్రతి సవాలుకు, ఒక పరిష్కారం ఉంది. ఫిన్ రంగం తరపున దేశానికి సేవ చేసేందుకు మేం కట్టుబడి ఉన్నామని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.




అన్నారు. మార్చి 15. 2024 వరకు ఏవైనా కస్టమర్ ఖాతాలు,

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఫిబ్రవరి 17:** గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర ఒక్కసారిగా పెరిగింది. గత 10-15 రోజులుగా పెరగని బంగారం ధర శనివారం ఒక్కసారిగా పెరిగింది. గత మూడు రోజుల్లో రూ.800 తగ్గిన బంగారం ధర తాజాగా పెరిగింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.220 పెరిగి రూ.62,290లుగా ఉంది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 200 పెరిగి రూ.57,100కు చేరింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,300 వద్దకు చేరింది. ఢిల్లీలో రూ.22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.57,260లుగా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాములు బంగారం ధర రూ.62,450గా పెరిగింది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంధర రూ.57,110 కాగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.62,300లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంధర రూ.57,610గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,850గా ఉంది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ప్రస్తు తం స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 2013 డాలర్లుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1000పెరిగి ప్రస్తుతం రూ.77 వేలకు చేరింది.



## 254 బిలియన్ డాలర్లకు టెక్ పరిశ్రమ రాబడులు !

**ముంబై, ఫిబ్రవరి 17:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశీయ టెక్నాలజీ పరిశ్రమ ఆదాయం 3.8 శాతం వృద్ధి చెంది 254 బిలియన్ డాలర్లకు చేరవచ్చని ఐటి సంస్థల సమాఖ్య నాస్కామ్ అంచనా వేసింది. టెక్ రంగం గత ఆర్థిక సంవత్సరంలో 244.6బిలియన్ డాలర్ల ఆదాయం నమోదు చేసింది. ఈ సారి హార్డ్‌వేర్‌ని మినహాయిస్తే ఆదాయం 3.3శాతం పెరిగి 199 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని వార్షిక నివేదికలో నాస్కామ్ తెలిపింది. గతేడాది టెక్నాలజీపై కంపెనీలు చేసే వ్యయాలు 50శాతం మేర, టెక్ కాంట్రాక్టులు 6శాతం మేర తగ్గిపోయినప్పటికీ, దేశీయపరిశ్రమ 3.8శాతం వృద్ధి నమోదు చేయొచ్చని పేర్కొంది. అలాగే నికరంగా 60వేల ఉద్యోగాల కల్పన జరిగిందని వివరించింది. 'ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం పరిశ్రమ వృద్ధి చెందనుంది. ఆశ్చర్యకరంగా ఎగుమతులు కొంత తగ్గినప్పటికీ, దేశీయమార్కెట్ గణనీయంగా పుంజుకుంది. దేశీయ మార్కెట్‌కి ఇది అత్యంత వేగవంతమైన వృద్ధి కావచ్చు' అని నాస్కామ్ ప్రెసిడెంట్ దేవయాని ఘోష్ తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వం, కంపెనీలు ఖర్చులు చేయడం వల్ల దేశీయంగా పరిశ్రమ ఆదాయ వృద్ధికి ఊతం లభిస్తోందని ఆమె వివరించారు. గల్ఫ్ కో-ఆపరేషన్ కౌన్సిల్ దేశాలకు భారత్ అత్యంత ప్రాధాన్య హబ్‌గా కొనసాగుతోందని తెలిపారు. ఎగుమతుల ద్వారా వచ్చే మొత్తం ఆదాయంలో ఇంజినీరింగ్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ విభాగం వాటా 48శాతంగా ఉందని ఘోష్ తెలిపారు. ఈ రంగం అంచనాలకు మించిన పనితీరు కనపర్చవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. కృత్రిమ మేధ రాకతో ఉద్యోగాలు పోతున్నాయంటూ వార్తలు వచ్చినప్పటికీ వాస్తవానికి ఉపాధి కల్పన పెరిగిందని ఘోష్ చెప్పారు. పరిశ్రమలో నికరంగా 60వేల ఉద్యోగాల కల్పన జరిగిందని, మొత్తం సిబ్బంది సంఖ్య 54.3 లక్షలకు చేరిందని ఆమె తెలిపారు. ఏఐ, డేటా, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో నియామకాలు ఉండనున్నాయనిచెప్పారు. దీంతో కంపెనీలు తమ సిబ్బందికి కొత్త నైపుణ్యాల్లో ఉద్యోగులు జనరేటివ్ ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ పొందుతున్నారని ఘోష్ చెప్పారు.

## వేర్‌హౌజ్‌లకు తగ్గుతున్న డిమాండ్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** దక్షిణాదిలోని ప్రముఖ పట్టణాలు హైదరాబాద్, బెంగళూరు గోదాముల లీజింగ్ గతేడాది స్వల్పంగా తగ్గినట్లు రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టిన్ తెలిపింది. వీటితో పాటు చెన్నై కలిపి చూస్తే 10.2 మిలియన్ చదరపు అడుగులు (ఎస్‌ఎఫ్‌టి) లీజింగ్ నమోదైనట్లు పేర్కొంది. 2022లో లీజింగ్‌పరిమాణం 10.7 మిలియన్ ఎస్‌ఎఫ్‌టిగా ఉంది. థర్డ్ పార్టీ లాజిస్టిక్స్ సంస్థలు, ఇంజినీరింగ్, తయారీ కంపెనీలు, ఇ-కామర్స్ సంస్థలు గతేడాది గోదాముల లీజింగ్ డిమాండ్‌లో కీలక వాటా ఆక్రమించాయి. 2022లో గోదాముల లీజింగ్‌లో ఈ మూడు దక్షిణాది పట్టణాల వాటా 34శాతంగా ఉంటే, గతేడాది 27శాతానికి తగ్గింది. దేశవ్యాప్తంగా ఏడు ప్రముఖ పట్టణాల్లో గోదాములు, లాజిస్టిక్స్ వసతుల లీజింగ్ 21శాతం పెరిగి 37.8 మిలియన్ ఎస్‌ఎఫ్‌టిగా ఉంది. 2022లో ఇది 31.2 మిలియన్ ఎస్‌ఎఫ్‌టిగానే ఉండడం గమనించొచ్చు. హైదరా బాద్‌లో గతేడాది గోదాముల లీజింగ్ 3.1 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. 2022లో ఇది 3.7 మిలియన్ ఎస్‌ఎఫ్‌టిగా ఉంది. బెంగళూరులో లీజింగ్ పరిమాణం 2022లో ఉన్న 4.1 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి నుంచి 2023లో 3.6 మిలియన్ ఎస్‌ఎఫ్‌టికి తగ్గింది. చెన్నైలో మాత్రం 2022లో ఉన్న 2.9 మిలియన్ చదరపు అడుగుల నుంచి 2023లో 3.7 మిలియన్ ఎస్‌ఎఫ్‌టికి పెరిగింది. ముంబైలో 10.2 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి లీజింగ్ నమోదైంది. 2022లో 6 మిలియన్ చదరపు అడుగులుగానే ఉంది. ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలో 2022లో ఉన్న 7.3 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి నుంచి 2023లో 8.8 మిలియన్లకు పెరిగింది. పుణెలో 5.2 మిలియన్ల నుంచి 7 మిలియన్ల చదరపు అడుగులకు గోదాముల లీజింగ్ వృద్ధి చెందింది. పుణెలోని చక్‌దాన్ ఎండిసి వాణిజ్య కేంద్రం ఈ వృద్ధికి దోహదపడినట్లు వెస్టిన్ నివేదిక తెలిపింది. ఇది తయారీ, లాజిస్టిక్స్ పార్కులకు ప్రముఖ కేంద్రంగా ఉంది. కోల్‌కతాలో గోదాముల లీజింగ్ 2022లో 2.1 మిలియన్ చదరపు అడుగులుగా ఉంటే, 2023లో 1.6 మిలియన్ ఎస్‌ఎఫ్‌టికి తగ్గింది.



## పెట్టుబడులు విత్‌డ్రా చేస్తున్న ఎఫ్‌ఐఐలు..

**ముంబై, ఫిబ్రవరి 17:** దేశీయ ఈక్విటీ బెంచ్ మార్కులు సెన్సెక్స్, నిఫ్టీ50 వారంలో ఒక శాతం పెరిగాయి. పెట్టుబడిదారులు తమ దృష్టిని ఫండమెంటల్స్, స్థూల ఆర్థిక సూచికలపైకి మళ్లించినప్పటికీ విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్‌ఐఐలు), భారతీయ మార్కెట్లలో నికర విక్రేతలుగా కొనసాగుతున్నారు. మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడి దారులు నికర కొనుగోలుదారులు, బలమైన దేశీయ ఇన్‌ఫ్లోలు విదేశీ ఇన్వెస్టర్ల ప్రవాహాలు కొనసాగాయి. స్టాక్ ఎక్ఛేంజ్ డేటా ప్రకారం ఈ వారం ఐదు సెషన్లలో మూడింటికి ఎఫ్‌ఐఐలు కొనుగోలుదారులుగా ఉన్నప్పటికీ, మొత్తం డిజిన్వెస్ట్‌మెంట్ రూ.6,240.55 కోట్లుగా ఉంది. అయితే డిఐఐలు మొత్తం ఐదు సెషన్‌లకు కొనుగోలుదారులుగా ఉన్నారు. మొత్తం పెట్టుబడి రూ.8,731.6 కోట్లుగా ఉంది. స్టాక్ ఎక్ఛేంజ్ డేటా ప్రకారం నెలవారీ ప్రాతిపది కన ఎఫ్‌ఐఐలు భారతీయ మార్కెట్లలో ఫిబ్రవరి 1నుంచి 16 వరకు రూ.14,171 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఎన్‌ఎస్‌ఇ డేటా ప్రకారం ఎఫ్‌ఐఐలు సంచితంగా భార తీయ ఈక్విటీలను రూ.13,802.04 కోట్లు కొనుగోలు చేశాయి. అయితేవారు రూ.12,165.87 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇదిలా ఉండగా, డిఐఐలు రూ.12,165.87 కోట్ల పెట్టుబడులు పెట్టారు. 10యేళ్ల యుఎస్ బాండ్ ఈల్డ్ 4.24 శాతం ఎక్కువగాఉన్నందున ఎఫ్‌ఐఐ విక్రయాల ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. డిఐఐలలోకి ప్రవాహాలు పటిష్టంగా కొనసాగుతున్నందున డిఐఐ కొనుగోలు ధోరణి కొనసాగే అవకాశంఉందని అంచనా వేస్తున్నారు. యుఎస్ ట్రెజరీ దిగుబడులు పెరిగాయి. దీంతో యుఎస్ డాలర్ పెరిగింది. గ్లోబల్ స్టాక్ ఇండెక్స్‌లు దాదాపు మిశ్రమంగా ఉన్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.